
అనుదినం... జనస్వరం
సమగ్ర తెలుగు దినపత్రిక
స్వాతంత్ర్య మరియు నవతెలంగాణ 9వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
నవతెలంగాణ
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
12 పేజీలు
ప్రత్యేక సంచిక గురువారం - 15 ఆగస్టు - 2024

వర్గ పోరాటాల వారధి 'నవతెలంగాణ'



పీడిత ప్రజలు సాగించే వర్గ పోరాటాలకు వారధిగా నవతెలంగాణ ఉంది. కార్మికులు, కర్షకు లు, రైతులు అట్టడుగు వర్గాలకు చెందిన ప్రజా సమస్యలపై జరుగుతున్న పోరాటాలు, ఉద్యమాల్ని బలపరుస్తూ వార్తలు, ఎడిటో రియల్స్, విశ్లేషణలు అందిస్తుంది. పాలకుల ప్రాపగండ కోసం, యాజమానుల లాభాల కోసం కాకుండా అన్ని వర్గాల ప్రజల పక్షాన న్యాయబద్ధంగా వార్తలు రాస్తుంది. కార్మిక వర్గం చేసే పోరాటాలు, ఆందోళనలను బలపరుస్తూ పాలకులపై వత్తిడి పెంచి విజయాలు సాధించే వరకు నిలబడుతోంది. అనేక నిర్బందాలను ఎదుర్కొని అనుదినం జన స్వరాన్ని వినిపిస్తూ ముందుకు సాగుతున్న నవతెలంగాణ ప్రజా ఆధరణ పొందుతూ మరింత అభివృద్ధి చెందాలి. 9 వ వార్షికోవత్సవాన్ని పురష్కరిం చుకుని మరింత అంకిత భావంతో ముందుకు సాగాలని శు భాకాంక్షలు.

-చుక్క రాములు, సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు

ప్రజా చైతన్య దీపిక



ప్రజల్ని చైతన్య పరిచే కరదీపికగా నవతెలం గాణ పత్రిక నడుస్తుంది. సమగ్రమైన, శాస్త్రీయమైన దృక్పథంతో నిత్యం రాసే ఎడిటోయిల్స్, ఇతర ఆర్టికల్స్ ఎంతో బాగుంటాయి. విద్యావేత్తలు, మేథావులు సైతం నవతెలంగాణ పత్రిక చదవుతారు. అందులో వచ్చే జాతీయ, అంతర్జాతీయ విషయాలు వాస్తవ పరిస్థితులకు అద్దం పట్టేలా ఉంటాయి. అలాగే జిల్లాకు సంబంధించిన వార్తలు, స్టోరీలు కూడా జనాల గురించే రాస్తుంది. సిద్దిపేట జిల్లాలో ప్రజా పోరాటాల్ని ప్రతిభించేలా నవతెలంగాణ వార్తలందిస్తుంది. వామపక్ష, లౌకిక, అభ్యుదయ ఆలోచనా విధానాల మేరకు ఆర్థిక, రాజకీయ, సామాజిక, సాంస్కృతిక అంశాలను విశ్లేషిస్తుంది. మరింత నాణ్యతతో నడవాలి. 9వ వార్షికోవత్సరం జరుపుకుంటున్న సందర్భంగా పత్రికలో నిబద్ధత, నిజాయితీతో పనిచేస్తున్న సిబ్బంది, విలేకర్లకు శుభాకాంక్షలు.

-ఆముదాల మల్లారెడ్డి, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి, సిద్దిపేట

సామాన్యుల గొంతుకగా 'నవతెలంగాణ' దినపత్రిక



నవతెలంగాణ-రాయపోల్

నిజాలను నిర్భయంగా, వాస్తవాలను వార్తలుగా అందించడంలో 'నవతెలంగాణ' దినపత్రిక ఎల్లప్పుడూ ముందు ంటుందని, అనుదినం ప్రజల పక్షాన నిలబడి ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా నిలుస్తూ న్యాయం వైపు పోరాటం చేస్తుందని ఎస్ఆర్ ఫౌండేషన్ అధ్యక్షురాలు, సామాజిక ప్రజా సేవకురాలు మహమ్మద్ సుల్తాన ఉమర్ అన్నారు. విలేకరులతో సుల్తాన ఉమర్ మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం, అధికారుల దృష్టికి తీసుకొని వెళ్లడంలో నవతెలంగాణ దినపత్రిక ఎల్లవేళల కృషి చేస్తుందన్నారు. నవతెలంగాణ దినపత్రిక రాబోయే రోజులలో మరెన్నో వార్షికోత్సవాలు బడుగు బలహీన వర్గాలు, ఉద్యోగులు, విద్యార్థులు, రైతులు అన్ని వర్గాల హక్కులను ప్రభుత్వం దృష్టికి తీసుకు వచ్చేందుకు నవతెలంగాణ అనునిత్యం కృషి చేస్తుందని పేర్కొన్నారు.

-ఎస్ఆర్ ఫౌండేషన్ అధ్యక్షురాలు మహమ్మద్ సుల్తాన ఉమర్

ప్రజల పక్షాన అక్షరాయుధం నవతెలంగాణ

- సమగ్ర వార్తా కథనాల వేదికగా...
- ఉమ్మడి మెదక్ జిల్లాలో ప్రజాధరణ పొందుతోంది
- అభివృద్ధి, సంక్షేమ పథకాల్లోని డొల్ల తనాన్ని ఎత్తిచూపిన వైనం
- కార్మికులు, భూ నిర్వాసితుల పోరాటాలకు బాసట

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి


సంక్షామ హాస్టళ్లు
పెరగని మెస్, కాస్మోటిక్ చార్జీలు .. అర్ధాకలి..అరకొర వసతులు


ఆ ఊరంతా భూ నిర్వాసితులే..


గృహజ్యోతి కోసం..
లక్షలాది మంది ఎదురుచూపు
1.05కోట్ల మందికి అర్హత ఉన్నా.. 34.51లక్షల మందికి మాత్రమే లబ్ధి
రేషన్‌కార్డు లేదని అర్హత పొందని వైనం
కొత్త రేషన్‌కార్డుల కోసం దరఖాస్తులు


ఫ్రీ జర్నీకి బస్సులేవి..?

'అనుదినం..జనస్వరం' అనేది నినాదం కాదు... నవతెలంగాణ దినచర్య. మీడియా రంగంలో నెలకొన్న పోటీలో తనదైన శైలితో న్యూస్, వ్యూస్ పేపర్‌గా తన బాధ్యతను నిర్వర్తిస్తోంది. కరోనా లాంటి క్లిష్ట పరిస్థితుల్ని సైతం జయించి పత్రిక నిర్వహణ బాధ్యతను నిబద్ధత కల్గిన సిబ్బంది బుజాన మోశారు. రాసే ప్రతి అక్షరంలో ప్రజా దృష్టి తప్ప మరో కోణముండదు. ఉమ్మడి మెదక్ జిల్లా రీజియన్ సంగారెడ్డి కేంద్రం నుంచి వెలువడుతున్న నవతెలంగాణ సిద్దిపేట, మెదక్, సంగారెడ్డి జిల్లాల్లో ప్రజల పత్రికగా ఆధరణ పొందుతోంది. రోజువారి వార్తలు, సంఘటనలు, సమావేశాలతో పాటు పరిశోధనాత్మక, మానవీయ కోణ కథనాలు, అవినీతి, అక్రమాల లోగుట్టును వెలికితీసే స్టోరీలు, ప్రజా ఉద్యమాలు, పోరాటాలను బలపర్చే వార్తలనందిస్తుంది. కార్మికులు, కర్షకులు, రైతుకూలీలు, మహిళలు, విద్యార్థి, యువజనులు, అట్టడుగు పేదలైన దళితులు, గిరిజనులు, మైనార్టీల సమస్యలపై సమగ్రమైన కథనాలను ప్రచురిస్తోంది. ఉమ్మడి మెదక్ జిల్లా భౌగోళిక, ఆర్థిక, రాజకీయ, సామాజిక, సాంస్కృతిక స్వభావాలకు అద్దంపట్టే వార్తల్ని అనునిత్యం అందిస్తోంది. సంగారెడ్డి, జహీరాబాద్, పటాన్‌చెరు, ఆందోల్-జోగిపేట, నారాయణఖేడ్, మెదక్, నర్సాపూర్, తూప్రాన్, రామాయంపేట, సిద్దిపేట, గ్నజ్వేల్, హుస్నాబాద్, దుబ్బాక, చేర్యాల వంటి పట్టణాల్లోనే కాదు మండలాలు, పల్లెల్లో సైతం నిత్యం జనం కోసం వార్తల్ని సేకరిస్తూ జనం గొంతుకై నిలుస్తోంది. జనరల్ పేజీలతో పాటు ఉమ్మడి మెదక్ జిల్లాకు ఐదు ప్రధాన పేజీలతో నవతెలంగాణ పాఠకులకు అందిస్తున్నాం. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా శరవేగంగా సాగుతున్న పారిశ్రామిక ప్రగతితో పాటు సంపదను సృష్టిస్తున్న శ్రమ జీవులైన కార్మికుల కష్టనష్టాలపై స్పందిస్తుంది. కనీస వేతనాలు, పీఎఫ్, ఈఎస్ఐ వంటి సదుపాయల్లేక తిప్పలు పడుతున్న కార్మిక వర్గం పక్షాన అనేక కథనాలు రాస్తోంది. నిత్యం జరిగే అగ్ని ప్రమాదాలకు అహుతవుతున్న వేతన జీవుల వెతల్ని వెలికి తీస్తోంది. కంపెనీలు వెదజల్లే కాలుష్య భూతానికి తల్లడిల్లుతున్న స్థానిక ప్రజలు, పాడవుతున్న పంటలపైనా స్టోరీలు రాస్తూ ప్రత్యామ్నాయ ఏర్పాట్లు జరిగేలా అధికార యంత్రాంపై వత్తిడి పెంచింది. హత్నూర మండలంలోని చందాపూర్ ఎస్‌బీ కంపెనీలో రియాక్టర్ పేలి పదుల సంఖ్యలో కార్మికులు మృత్యువాత పడిన సంఘనపై 'భీతావహం' 'ప్రాణాలు తీస్తున్న లాభాపేక్ష' శీర్షికన ఇచ్చిన కథనాలు ప్రభుత్వంలోనే చలనం తెచ్చాయి. అన్నం పెట్టే అన్నధాతల కన్నీటి వ్యథల్ని కథనాలుగా రాస్తోంది. త్రిబుల్ ఆర్, నిమ్జ్, ఫార్మా కంపెనీల పేర భూముల్ని కాక్కునే చర్యలపై అనేక స్టోరీల్ని ప్రచురించింది.'ఆ ఊరంతా భూ నిర్వాసితులే' స్టోరీ నిర్వాసితుల పోరాటానికొ బాసటగా నిలిచింది. విత్తనాలు, ఎరువులు, పంట రుణాలు, గిట్టుబాటు ధరలు, పంటల కొనుగోళ్ల వంటి సమస్యలపై నిత్యం వార్తల్ని రాసింది. 'సన్నలకేనా బోసస్' 'కళ్లాల్లో అరిగోష' 'సీసీఐ జాడేది' చక్కర, మక్కలు, పండ్లు, కూరగాయల సాగు సమస్యలపైన అనేక స్టోరీల్ని రాసి రైతు పక్షం వహించింది నవతెలంగాణ. సాగునీటి ప్రాజెక్టులైన సింగ్నూరు, నల్లవాగు, బసవేశ్వర, సంగమేశ్వర లిఫ్టులు, గౌరవెల్లి, మల్లన్నసాగర్, రంగనాయక సాగర్ చిన్ననీటి ప్రాజెక్టుల పూర్తి కోసం వరుస కథనాలు రాసింది. అవినీతి పేర జరిగే అక్రమాల తంతును క్షేత్ర స్థాయిలో పరిశీలించి అనేక పరిశోధనాత్మక స్టోరీలు ఇచ్చింది. భూములు, చెర్వుల కబ్జాలు, మట్టి, ఇసుక, కలప అక్రమ రవాణా లోగుట్టును విప్పింది. గ్రామీణ పేదల కష్టాలు, ఉపాధి హామీ చట్టం అమల్లో లోపాల్ని వార్తాకథనాలు ఎంచుకుని వ్యవసాయ కార్మికుల పక్షం వహించింది. సామాజిక శ్రవంతి ఎదుర్కొనే వివక్ష, గ్రామ బహిష్కరణలు, మూడనమ్మకాల పేర హత్యలు, కులాంతర వివాహాలు చేసుకుంటే జరుగుతున్న కులాంకార హత్యలపై లోతైన మూలాలను పసిగట్టి విశ్లేషనాత్మక స్టోరీలు రాసింది. కోహీర్ మండలంలో దళితుడైన నర్సింహులు కొట్టి చంపడం వంటి సంఘటనలపై నవతెలంగాణ వరుస కథనాలు రాసింది. 'గీత వృత్తిపై రియల్టర్ల పగ', 'బండ చాకిరీ' 'సెలూన్లపై రిలయన్స్ పంజా' వంటి స్టోరీలు వృత్తిదారుల గొంతుకై నిలిచాయి. ఆరు గ్యారంటీలు అమలు చేస్తే ఉమ్మడి మెదక్ జిల్లా ప్రజలకు ఎంతో మేలు చేకూరుతుందని ఆశతో ఎదురు చూశారు. జనంలో జరుగుతున్న చర్చను క్షేత్ర స్థాయిలో పరిశీలించి అనేక కథనాలు రాసింది. 'గృహా జ్యోతి కోసం' రైతు బీమాపై డైలమా' 'డబుల్ బెడ్‌రూముల పడావేనా', 'కార్పొరేషన్ రుణాలకు విరామం' 'ప్రీ జర్నీకి బస్సులేవి', 'ఉచిత చేప పిల్లల్లేవి', 'ఫించన్ మహాప్రభు' 'సంక్షామ హాస్టళ్లు' పస్తుల్లో పంచాయతీ కార్మికులు, వేతనాల్లేక మున్సిపల్ వర్కర్ల వెతలు, ఆశాలు, అంగన్వాడీలకు కనీస వేతనాలు కోసం సాగే పోరాటాలను బలపరుస్తూ తన వర్గ దృక్పథాన్ని కొనసాగించింది. సంఘటనలు, క్రైమ్, సభలు, సమా వేశాలకు సంబంధించిన వార్తలు, స్టోరీలే కాకుండా సాంస్కృతి, సాహిత్య, క్రీడారంగాలకు సంబంధించిన వార్తలు, స్టోరీలను అందిస్తుంది. ఐదు దశాబ్దాల పాటు ప్రజల పక్షాన గొంతుకైన ప్రముఖ జర్నలిస్టు ప్రబీర్ పుర్కాయస్థను మోడీ ప్రభుత్వం నిర్భం దంలో పెట్టి ఉపా చట్టం కింద జైల్లో పెట్టిన సందర్భంగా ఆయన రాసిన 'అలుపెరగని పోరాటం' అనే పుస్తకాన్ని 'నవతెలంగాణ సాహితీ సంస్థ' ఆధ్వర్యంలో సంగారెడ్డి ఆవిష్కరిస్తూ కవులు, కళాకారులు, మేథావులతో సభ నిర్వహించింది. అలాగే సంఘీబావ కార్యక్రమాల్లోనూ నవతెలంగాణ సిబ్బంది, విలేకర్లు పాల్గొం టున్నారు. ఎంతో ఆధరణ చూపుతూ పత్రిక నడిచేందుకు వార్తల పరంగా ప్రకటనల పరంగా ఇతోదికంగా సహకరిస్తున్న సహృద యులందరి విశ్వాసానికి అనుగుణంగా నవతెలంగాణ నడక సాగుతున్న తరుణంలో ఆగస్టు 1 నుంచి 31 వరకు 9వ వార్సి కోత్సవ వేడుకలు జరుపుకుంటోంది. మీ అందరి ప్రోత్సహం, సూ చనలు, సలహాలు, ఆర్థిక సహాయ సహకారాలతో మరింత ముందుకు సాగేందుకు శక్తివంచన లేకుండా పయనిస్తామని ఆశిస్తున్నాం.

ఒలింపిక్‌లో 'భారత్' చోటెక్కడ..?



ప్రపంచ వ్యాప్తంగా క్రీడాభిమానులను ఉర్రూతలూగించిన పారీస్ ఒలింపిక్స్ ఈ అదివారం ముగిశాయి. ఈ ఒలింపిక్స్ వేదికలో 206 దేశాల నుంచి పది వేల మంది క్రీడాకారులు 22 ఆటల్లో 329 ఈవెంట్లలో పాల్గొన్నారు. పారీస్ ఒలింపిక్స్‌లో అమెరికా, చైనా, జపాన్,, ఆస్ట్రేలియా, ప్రాన్స్, గ్రేట్ బ్రిటన్ వంటి దేశాలు స్వర్ణం, రజిత, కాంస్య పతకాలు సాధించి ముందు వరసలో నిలిచాయి. ప్రపంచ జనాభాలో చైనా తర్వాత రెండో దేశంగా ఉన్న ఇండియా మాత్రం కేవలం ఆరు పతకాలకే పరిమితమైంది. అందులో స్వర్ణ కిరీటం అందని ద్రాక్ష అయ్యింది. పతకాలు సాధించిన దేశాల జాబితాలో భారత్ 71వ స్థానానికే పరిమితమైంది. దేశ బడ్జెట్‌లో క్రీడా రంగానికి తక్కువ నిధులు కేటాయించడం, క్రీడా రంగంలో రాజకీయ జోక్యం పెరగ్గడం, విద్యార్థి, విద్యార్థినీలను ర్యాంకులు, జాబ్ కేరీయర్ పేరిట మళ్లించడం వల్ల ఇండియా ప్రతిభావంతులైన క్రీడాకారుల్ని వెలికితీయలేకపోతుంది. దేశ బడ్జెట్‌లో మోడీ ప్రభుత్వం క్రీడా రంగానికి రూ.2754 కోట్లు మాత్రమే కేటాయింపులు చేసింది. ఇందులో గుజరాత్‌కు రూ.608, ఉత్తరప్రదేశ్‌కు రూ.503, ఆరుణాచల్ ప్రదేశ్‌కు రూ.184, కర్ణాటకకు రూ.129, రాజస్థాన్‌కు రూ.112 కోట్ల చొప్పున కేటాయింపులు చేసింది. ఈ ఒలింపిక్స్‌లో ఎక్కువ మంది క్రీడాకారులు ఫర్యాన, పంజాబ్ నుంచి వివిద అథ్లెటిక్స్‌లో పాల్గొని పతకాలు తీసుకువచ్చారు. హర్యానకు రూ.89 కోట్లు, పంజాబ్‌కు 94 కోట్లు మాత్రమే కేటాయింపులు చేసి వివక్ష చూపింది. గుజరాత్ రాష్ట్రానికి మాత్రం రూ.608 కోట్లు కేటాయించి ప్రాంతీయ అభిమానాన్ని మోడీ చాటుకున్నారు. గ్రామీణ స్థాయిలో క్రీడా ప్రాంగ్ణణాలు, స్టేడియాల్లేక అనేక మంది యువ ఆటగాళ్లు ఆసక్తి చూపడంలేదు. మరోక వైపు గ్రామీణ ప్రాంతాల్లో శిక్షణా కేంద్రాలు ఏర్పాటు చేసి భావిభారత క్రీడాకారుల్ని తయారు చేయడానికి సరైన మార్గదర్శకాలు లేకపోవడం అనేక గ్రామీణ ప్రాంతాలలో క్రీడాకా రుడలు ఆర్థిక సహాయ సహకారా లు అందట్లేదు. భవిష్యత్‌లో మరింత నిధులు కేటాయింపు చేసి సరైన శిక్షణ అందివ్వడం ద్వారా దేశంలో ఎంతో మంది క్రీడాకారులను తయారు చేసే శిక్షణా దేశంగా భారత్ అవతరించాలి. క్రీడా రంగంలో రాజకీయ ప్రజా ప్రతినిధుల జోక్యం దేశంలో మరింత పెరుగ్నుతోంది. ఒక క్రీడాకారుడు రాజకీయ అండ ఉంటేనే అన్ని విధాలా సహకా రం అందుతుంది. అలాగే అవకాశాలు కూడా కల్పిస్తున్నాయని దేశంలో సగ్నటు మనిషికి వస్తున్న అనుమానం. అనేక క్రీడా కార్పొరేషన్, సంస్థలకు రాజకీయ పదవులుగా అనుభవి స్తున్నారు. దేశంలో రెజ్లింగ్ అధ్యక్షుడు, బీసీసీఐ అధ్యక్షు లు ఇలా అనేక పదవులు రాజకీయ నిరుద్యోగలకు ఇవ్వడం వల్ల వీరు కేవలం వ్యాపార, మార్కెటింగ్ దృక్పథం వరకే పరిమి తమవుతున్నారు. వీరికి ఏలాంటి క్రీడా చరిత్ర ఉండడ ంలేదు. దేశంలో కేవలం క్రికెట్‌పైన ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వడం చూస్తున్నాం. ప్రపంచంలోని చైనా దేశంలో మాత్రమే విద్యార్థి దశ నుంచే క్రీడల పట్ల ఆసక్తి నెలగొల్పే వాతావరణం అక్కడి ప్రభుత్వం కల్పిస్తుంది. జిమ్నాస్టిక్స్, అథ్లెటిక్స్, బాక్సింగ్, ఇండోర్, అవుట్‌డోర్ క్రీడలపైన శిక్షణ ఇవ్వడం జరుగ్నుతుంది. భారత దేశంలో మాత్రం అలాంటి శిక్షణ కార్యక్రమాలు కరువైంది. విద్యార్థినీ, విద్యార్థులకు ర్యాంకులు, మార్కులు, చదువులు అనే రూపంలో వత్తిడి తెచ్చి మానసికంగా శారీరకంగా దృడంగా తయారు చేయలేకకపోతున్నాం. దేశంలో ప్రభుత్వాలు మానవ వనరులపై దృష్టి పెట్టి ప్రత్యేకంగా క్రీడాకారులను తయారు చేసేలా రూపొందించాలని భావిద్దాం.

-రేవంత్‌కుమార్

న్యూస్.. వ్యూస్ రెండూ జనం కోసమే

- జి.జయరాజు, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి, సంగారెడ్డి



నవతెలంగాణ పత్రిక న్యూస్‌తో పాటు వ్యూస్ పత్రికగా ఉంది. రోజువారి వార్తలు, సభ లు, సమావేశాలకే పరిమితం కాకుండా ప్రజలెదుర్కొంటున్న సమస్యల్ని ఎలుగెత్తి చాటు తుంది. పత్రిక ఎక్కువ పేజీలు, రంగుల ఆర్భాటం లేకపోయినా కంటెంట్‌ను అందిస్తుంది. ముఖ్యంగా కష్టజీవులు, పీడిత ప్రజలు గొంతుకగా వార్తల్ని అంది స్తుంది. కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు, మహిళలు, సామాజిక వర్గా లు, వృత్తిదా రుల ఇలా అన్ని వర్గాలకు సంబంధించిన సమస్య లపై వార్తలు, కథనాలు రాస్తుంది. సంగారెడ్డి జిల్లాలో త్రిబుల్‌ఆర్, నిమ్జ్ వంటి ప్రాజెక్టుల పేర జరుగుతున్న భూ సేకరణపై ఎప్ప టిక ప్పుడు స్టోరీలు, వార్తలురాస్తోంది. 9వ వార్షికోత్సవం సందర్భంగా పత్రికలో పనిచేస్తున్న సిబ్బంది, విలేకర్లకు శుభాకాంక్షలు. ఇలాగే నాణ్యమైన వార్తలను అందిస్తూ ప్రజాధరణ పొందాలని కోరుకుంటున్న.

ప్రజా పోరాటాల వేదిక..

-ఎ.మల్లేశం, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి, మెదక్



ప్రజా పోరాటాల వేదికగా నవతెలంగాణ నిలుస్తుంది. నిత్యం జరిగే పోరాటాలకు మద్దతి స్తుంది. ముఖ్యంగా మల్లన్నసాగ్నర్ లాంటి పోరాటానికి నాంధి పలికింది. నిర్వాసితులు సాగించిన పోరాటాన్ని ఎలుగెత్తి చాటింది. ఆ పోరాటంలో పాలకులు పెట్టి నిర్బంధాల కు కూడా గ్నురైంది. ఉద్యమం సాగినంత కాలం చివరి వరకూ అండగా వార్తలు, కథనాలను రాసింది. అలాగే కార్మికులు, కూలీలు, ఇతర వర్గాలకు సంబంధించిన విషయాల్లోనూ అండగా నిలుస్తుంది. పీడిత ప్రజల పక్షాన ప్రభుత్వాలు అనుసరించే ప్రజా వ్యతిరేక విధానాలపై అక్షర యుద్ధం చేస్తుంది. సుదీర్ఘ కాలంగా ప్రజల పత్రికగా కొనసాగ్నుతున్న ప్రజాశక్తి వారసత్వాన్ని కొనసాగిస్తున్న నవతెలం గాణ ప్రత్యేక రాష్ట్రంలో తనదైన ప్రత్యేకను చాటుకుంటుంది. ప్రజలు, పీడితుల వైపు నిలుస్తూ 9వ వార్షికోత్సవం నిర్వహించుటున్న సందర్భంగా సిబ్బంది, విలేకర్లకు శుభాకాంక్షలు.



ప్రజల పక్షం 'నవతెలంగాణ'

- సామాజిక సేవ చేసే నాయకులకు అండగా
- కాంగ్రెస్ నాయకులు గాధగొని చక్రధర్ గౌడ్



నవతెలంగాణ-సిద్దిపేట

బడుగు, బలహీన వర్గాల సమస్యల పరిష్కారానికి దిక్సూచిగా పనిచేస్తున్న దిన పత్రిక 'నవ తెలంగాణ'. ప్రతి అక్షరం ప్రజల పక్షం అనే విధంగా, ప్రజల పక్షానే నిలుస్తుంది. రైతన్నల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి, వాటి పరిష్కారానికి కృషి చేస్తుంది. ప్రభుత్వం నుంచి రైతులకు అందిస్తున్న సంక్షేమ పథకాలపై కథనాలు, వార్తల రూపంలో ప్రచురించి రైతన్నలను చైతన్యం చేస్తున్నది. సామాజిక సేవ కోసం, బాధిత రైతు కుటుంబాల కోసం నాలాంటి సామాజిక సేవ కార్యకర్తలకు అండగా నిలుస్తున్న పత్రిక. ఫార్మర్స్ ఫస్ట్ ఫౌండేషన్ ద్వారా చేస్తున్న సేవా కార్యక్రమాలను ఎప్పటికప్పుడు వార్తల రూపంలో ప్రచురించి, రైతన్నలకు నన్ను దగ్గర చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చిన రైతుకు రూ.2 లక్షల రుణమాఫీ పథకాన్ని కథనాల రూపంలో ప్రజలకు వివరించింది. గత తొమ్మిదేళ్లుగా ప్రజల పక్షాన సమస్యలను వెలుగులోకి తెచ్చి, వాటి పరిష్కార మార్గాలను చూపించింది. భవిష్యత్తులో కూడా సమాజ చైతన్యం కోసం, రైతన్నల సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని కోరుకుంటున్నాను. నవతెలంగాణ 9వ వార్షికోత్సవ సందర్భంగా పత్రిక విలేకరుల బృందానికి, సిబ్బందికి శుభాకాంక్షలు.





నవతెలంగాణ పత్రిక 9వ వార్షికోత్సవ శుభాకాంక్షలు



- హుస్నాబాద్ సీఐ శ్రీనివాస్

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ సర్కిల్ పరిధిలో శాంతి భద్రతలే ముఖ్యంగా పనిచే స్తున్నాం. అసాంఘిక కార్యక్రమాలకు ఎవరైనా పాల్ప డితే కఠిన చర్యలు తప్పవు. పోలీస్ స్టేషన్‌కు న్యాయం కోసం వచ్చేవా రికి తప్పకుండా అండగా ఉండి న్యాయం జరిగేలా చూస్తాం. నూతన చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాం. మహిళల శాంతి భద్రత కోసం ప్రత్యేక టీంలు ఏర్పాటు చేశాం. మత్తు పదార్థాల అక్రమ రవాణా నివారణకు ప్రత్యేక చర్యలు. ప్రజల రక్షణకు సీసీ కెమెరాలు, ప్రభుత్వం నిషేధించిన గుడుంబా, నాటు సారాయి తయారీపై ప్రత్యేక చర్యలు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని అవగాహన కార్యక్రమాలు చేపడు తున్నాం. ప్రజలకు అండగా నిలిచి సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తున్న నవతెలంగాణ పత్రికకు 9వ వార్షికోత్సవ శుభాకాంక్షలు.

నవతెలంగాణ పత్రిక 9వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

-హుస్నాబాద్ ఎస్ఐ తోట మహేష్

పత్రికలు ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా పనిచేస్తున్నాయి . నిజాలను నిర్భయంగా వార్తలు రాసి ప్రజల పక్షాన నిలిచి ప్రభుత్వానికి తెలియ జేయాలి. సామాజిక దృక్పథంతో నవతెల ంగాణ పనిచేస్తుంది .నిజమైన వార్తలు రాస్తూ ప్రభుత్వానికి సహకరించి ప్రజల పక్షాన నిలవాలి. పత్రిక తొమ్మిదవ సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భ ంగా నవతెలంగాణ కు వార్షికోత్సవ శుభాకాంక్షలు.





ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా 'నవతెలంగాణ'

● పూజల హరికృష్ణ, కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట నియోజకవర్గ ఇంచార్జి
నవతెలంగాణ-సిద్దిపేట



ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారిధిగా ఉండి నవ సమాజ నిర్మాణం కోసం 'నవతెల ంగాణ' దినపత్రిక ఎంతో కృషి చేస్తుంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలను కథనాల రూపంలో రాసి ప్రజలకు వాటిపైన అవగాహన కల్పించారు. ప్రభుత్వం రూపొందించిన పథకాలలో ఏవైనా సమస్యలు ఉంటే వార్తల రూపంలో ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చి వాటిని సవరించడానికి సహకరి చిన పత్రిక. నాలాంటి యువ రాజకీయ నాయకులకు, పార్టీలో ఎదుగుదలకు తాము చేస్తున్న ఉద్యమాలను, చేస్తున్న కార్యక్రమా లను, పార్టీ పిలుపు ఇచ్చిన కార్యక్రమాలను ఏ విధంగా విజయవంతం చేశామో వార్తల రూపంలో ప్రచురించింది. ఈ వార్తల మూల ంగా పార్టీలో తమకు మంచి గుర్తింపు లభించి ంది. ప్రభుత్వం రైతులకు రెండు లక్షల రుణమాఫీ పథకాన్ని రైతులకు తెలియజేసి చైతన్యవంతం చేసింది. 9వ వార్షికోత్సవం సందర్భంగా 'నవతెలంగాణ' విలేకరులకు, సిబ్బందికి శుభాకాంక్షలు.

కార్మికుల గొంతుక 'నవతెలంగాణ'

● శ్రీనివాస్, ఏసీఎల్
నవతెలంగాణ-సిద్దిపేట



కార్మికుల సమస్యలను, వారి అవసరాల కోసం గొంతు కగా 'నవ తెలంగాణ దినపత్రిక' వార్తలు ప్రచురి స్తుంది. కార్మికులకు ఉన్న హక్కులు, చట్టాలను తెలియజేస్తూ వారిని చైతన్యం చేస్తుంది. కార్మికులు చేసిన పోరాటాలకు బాసటగా నిలిచి, సక్రమమైన మార్గంలో ఉద్యమాలు జరగడానికి అండగా నిలిచిన పత్రిక. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులకు అందిస్తున్న సంక్షేమ పథకాలను కథనాల రూపంలో వివరించి, కార్మికులకు వాటి వల్ల జరిగే ఉపయోగాలను వివరించి వారికి అండగా నిలుస్తున్న పత్రిక. కార్మికులకు ఏ సమస్య వచ్చినా ముందుగా ఆ సమస్యను 'నవతెలంగాణ' రిపోర్టర్లకు వివరించి, వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేసుకు టున్నారు. 9 ఏళ్ల కాలంలో ఎంతో మంది ప్రజల, కార్మికుల హృదయాలలో నిలిచిపోయిన పత్రిక నవతెలంగాణ. 9వ వార్షికోత్సవం సందర్భంగా 'నవతెలంగాణ' విలేకరులకు, సిబ్బందికి శుభాకాంక్షలు.

ఆదర్శ సిద్దిపేటకు తోడ్పాటు

● మంజుల రాజనర్సు, మున్సిపల్ చైర్ పర్సన్
నవతెలంగాణ-సిద్దిపేట



మాజీ మంత్రి హరీశ్ రావు సహకా రంతో సిద్దిపేట మున్సి పాలిటీకి అనేక జాతీ య, రాష్ట్ర స్థాయి అవార్డులు వచ్చాయి. మున్సిపాలిటీలో జరుగుతున్న అభివృద్ధి పనులను ఎప్పటిక ప్పుడు 'నవతెలంగాణ' పత్రికలో ప్రచురిం చడంతో జాతీయ, రాష్ట్రస్థాయి అవార్డుల కోసం ఈ వార్తలు ఎంతో ఉపయోగ పడుతు న్నాయి. సమస్య లను అధికారుల దృష్టికి తీసుకువస్తూ, వాటి పరిష్కారంలో మార్గాన్ని చూపుతు న్నాయి. ప్రజల మాటలను అక్షర రూపంలో మా దృష్టికి తీసుకువస్తూ వారి మనోభావాలను తెలుపు తున్నారు. పత్రికలో వచ్చే కథనాల వల్ల 43 వార్డులలో ఎక్కడ సమస్యలు ఉన్నాయో మా దృష్టికి వస్తున్నాయి. తొమ్మిదవ వార్షికోత్సవం సందర్భంగా 'నవతెలంగాణ' విలేకరుల బృందానికి, సిబ్బం దికి శుభాకాంక్షలు.

చెప్పింది చేసేదాకా వదలని 'నవతెలంగాణ'



● గజ్వేల్ అభివృద్ధిపై నవతెలంగాణ 'ముద్ర'

నవతెలంగాణ-గజ్వేల్

అధికారులు చెప్పింది వాటిని చేసేదాకా వదలకుండా చెప్పిన వాటిపై అనేక కథనాలు అందించి, వాటిని అమలు చేయించి రూపం తెచ్చే వరకు ప్రత్యేక పాత్ర పోషించింది నవతెలంగాణ దినపత్రిక. ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతి నిధులు, ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు గజ్వేల్ నియోజకవర్గంలో పర్యటించి పలానా అభివృద్ధి పనులను, పలానా సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చి వెళ్లిపోయిన పలు సందర్భాల్లో వాటిని గుర్తు చేస్తూ ప్రత్యేక కథనాలు అందించిన ఘనత నవతెలంగాణ కే దక్కుతుంది.

ప్రభుత్వ ఆస్తులపై, ప్రజలకు కావలసిన మౌలిక వసతులపై, వైద్యంపై సమస్యల కోసం

నియోజకవర్గంలో 2014 ముందు కొన్ని భవనాలు ఉన్నప్పటికీ అవన్నీ తుప్పు పట్టి ఉండడంతో అధికార ప్రజాప్రతినిధులు ఉండే విధంగా లేకపోయేది. 2014లో గజ్వేల్ నియోజకవర్గం నుంచి సీఎం కేసీఆర్ గెలుపొందడంతో ఒక్కొక్కటిగా వెలుగులోకి తెచ్చి సమీకృత ప్రభుత్వ భవనం, మహిళలకు, పురుషులకు ప్రత్యేకంగా విద్యా విభాగంలో హాస్టల్స్, స్కూల్స్ ఏర్పాటు విషయంలో కూడా అనేక కథనాలు అందించింది నవతెలంగాణ. అంతేకాకుండా గజ్వేల్‌కు వైద్య సౌకర్యం లేదని ఇక్కడ నుంచి హైదరాబాద్ పోతనే వైద్యం చేయించుకోవాలని ఇలా అనేక అంశాలపై ఇచ్చిన కథనాలపై గత ప్రభుత్వాలు స్పందించి గజ్వేల్లో 100 పడకల ఆసుపత్రి, అదేవిధంగా మాతా శిశు ఆసుపత్రిని నిర్మించి సేవలందిస్తుంది నవతెలంగాణ దినపత్రిక. అంతే కాకుండా శ్రీగిరిపల్లిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఏర్పాటు చేసింది. వేసవికాలం వచ్చిందంటే పంటలు, ఇతర ఇళ్లల్లో మంటలు వచ్చి ఆస్తి నష్టం జరుగుతున్న నేపథ్యంలో డబుల్ ఫైర్ స్టేషన్ కావాలని నవతెలంగాణ దాదాపు అనేక కథనాలను అందించి చివరకు ఫైర్ స్టేషన్ ఏర్పాటుకు కొంతవరకు కథనాలు పనిచేశాయని ప్రజలు చెప్పుకునేలా చేసింది.



రోడ్డు పనులు, డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు, చిరు వ్యాపారుల సమస్యలపై పరిష్కారం కోసం

అదేవిధంగా మట్టి రోడ్లు తప్ప బీటీ రోడ్లు కన్పించని గజ్వేల్ ప్రాంతం మొత్తానికి గత ప్రభుత్వం గ్రామ గ్రామాన 85 శాతం బీటీ, సీసీ రోడ్లను ఏర్పాటు చేసి తీరిందని చెప్పాలి. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చుట్టు ప్రభుత్వం రింగ్ రోడ్డు 95 శాతం పనులు పూర్తి చేసినప్పటికీ ఇంకా పది శాతం పనులు పూర్తి చేస్తే బాగుంటుందని ఇప్పటికే కథనాలు అందిస్తుంది. అదేవిధంగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి పేదలకు ఇచ్చేవరకు గతంలోనే స్థలం కేటాయించినప్పటికీ ఇల్లు నిర్మించలేని విమర్శలు ప్రభుత్వానికి తలిగేలా నవతెలంగాణ కథనాలు అందించింది. 2016లో గజ్వేల్ ప్రాంతంలో 4,345 ఇండ్లను నిర్మించినప్పటికీ కొన్ని ప్రాంతంలోనే పంపిణీ జరిగింది. మిగతా ప్రాంతంలో పంపిణీ నోచుకోక విసిగిపోయిన ప్రజలు అందులోకి చేరిపో యారు. దశాబ్దాల కాలంగా చిరు వ్యాపారులు రోడ్డుపైనే కూరగా యలు క్రయవిక్రయాలు చేస్తూ రోడ్డుపైన జీవనం గడుపుతున్న చిరు వ్యాపారులపై అనేక కథనాలు అంది ంచిన నేపథ్యంలో గత ప్రభుత్వం వెజ్ నాన్ వెజ్ మార్కెట్ ను నిర్మించిందని చెప్పాలి. అందులోనే దాదావు 350 మంది వివిధ రకాల వ్యాపారాలను చేసుకుంటూ జీవనం గడుపుతు న్నారు.

మినీ మినీ సబ్ స్టేషన్లు ఏర్పాటు కోసం

విద్యుత్ అంతరాయం రాకుండా సబ్ స్టేషన్‌లో మినీ సబ్ స్టేషన్లు ఏర్పాటు చేయాలని కథనాలు అందించింది. ఆ తర్వాత అమలుకు అనేక సబ్ స్టేషన్‌ల్లో నోచుకున్నాయి. ఇలా చెప్పుకు ంటూ పోతే అనేక సమస్యలను నవతెలంగాణ కలం ద్వారా ప్రభుత్వానికి అందించటంపై పరిష్కరించేందుకు తన వంతు పాత్ర పోషించింది. ప్రజల్లో నవతెలంగాణ దినపత్రిక నిరంతరం గుర్తుండేలా రాజకీయ సామాజిక అంశాలను ఎప్పటికప్పుడు అందిస్తూ గజ్వేల్ ప్రాంతంలో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది.


పటేల్ సైన్యాలు ఎవరికోసం వచ్చాయి...?

● బుర్రి ప్రసాద్, సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు,
9490098901

సెప్టెంబర్ 17ను విమోచన దినంగా ప్రభుత్వం నిర్వహించాలని ఇటీవల కాలంలో కేంద్ర హోంశాఖ ఒక సర్క్యులర్‌ను విడుదల చేసింది. అదే సమయంలో సంఘ్ పరివార్ ప్రమేయంతో తీసిన 'రజాకార్' సినిమా విడుదలైంది. ఈ రెండు అంశాలను పరిశీలిస్తే గనుక తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను వక్రీకరించడం, హిందూ, ముస్లింల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టేందుకే అని స్పష్టమవుతున్నది. హైదరాబాద్ నైజాం సంస్థానంలో ముస్లిం రాజుపై మెజారిటీగా ఉన్న హిందువులు పోరాడి విజయం సాధించారని బీజేపీ వాదనలు చేస్తోంది. ఆనాడు హోంశాఖ మంత్రిగా ఉన్న సర్దార్ వల్లభాయి పటేల్ సైన్యాల పోలీసు చర్యతోనే హైదరాబాద్ విముక్తి సాధించిందని, లేకపోతే అఖండ భారత్ నిర్మాణానికి గుండెకాయ లాంటి హైదరాబాద్‌ను నైజాం నవాబ్ పాకిస్తాన్‌లో కలిపేవాడనే వదంతుల్ని ప్రచారం చేస్తున్నది. ఇది భూమికోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం, ఆంధ్ర మహాసభ నాయకత్వం, కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తల ఆధ్వర్యంలో జరిగిన వీర తెలంగాణ సాయుధ రైతాంగ విప్లవ పోరాట చరిత్రను వక్రీకరించడం తప్ప మరొకటికాదు. ఈ పోరాటంలో ఆవగింజంత పాత్రలేని బీజేపీకి నైజాం రాజు లొంగిపోయిన రోజును విమోచన దినంగా జరపా లనడం సహేతుకం కానేకాదు. 1942-1951 వరకు ఫ్యూడల్ భూస్వాములు, రజాకార్లు చేసిన నిర్బంధ పన్నుల వసూళ్ల దోపిడీ, రైతులను సాగు భూముల నుంచి బేదఖల్ చర్యలకు, నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా హైదరాబాద్ సంస్థానంలో ప్రజలు సాగించిన వీరోచిత పోరాటమది. ఈ పోరాటం ప్రజలకు మాట్లాడే హక్కు, సభలు నిర్వహించుకునే హక్కు, పత్రికా స్వేచ్ఛ వంటి ప్రజాతంత్ర పౌర హక్కులు కావాలనే డిమాండ్లను సమాజం ముందుకి తెచ్చింది. కౌలు రైతులకు భూమిపై హక్కులు కల్పించాలని, దున్నే వానికి భూమి కావాలని నినదించేలా చేసింది. 'బాంఛన్ దొర నీ కాల్మొక్తా' అన్న బక్కోనితో బంధుకు పట్టించింది.

పసలేని పటేల్ మిలిటరీ సైన్యాలతో తెలంగాణ విముక్తి ప్రచారం

ఆపరేషన్ పోలో పేరుతో పటేల్ మిలిటరీ, పోలీసు చర్య గవర్నర్ జనరల్ జేఎన్ చౌదరి నాయకత్వంలో మూడు వైపుల నుంచి 24వేల మంది భారత యూనియన్ సైన్యం హైదరాబాద్ సంస్థానంలోకి ప్రవేశించింది. వీరిలో శిక్షణ పొందిన వారు కేవలం 6వేల మంది మాత్రమే. 1948 సెప్టెంబర్ 13న పోలీస్ చర్య చేపట్టింది. కేవలం ఐదు రోజులకే 1948 సెప్టెంబర్ 17న నైజాం నవాబు లొంగిపోతున్నట్లు ప్రకటించారు. అయినప్పటికీ సైన్యాలు వెనక్కి తిరిగిపోకుండా 1951 అక్టోబర్ 1 వరకు హైదరాబాద్ సంస్థానంలో ఉన్నాయి. ఎవరికి రక్షణ కోసం పటేల్ సైన్యం ఉన్నట్టు..? లొంగిపోయిన ప్రజాకంటకుడైన నైజాం నవాబు, రజాకార్ సైన్యం అధ్యక్షుడు కాసీం రజ్వీలను అరెస్టు చేసి ఎందుకు శిక్షించలేదో..? బీజేపీ నేతలే సమాధానం చెప్పాలి..? పైగా నెహ్రూ ప్రభుత్వం నైజాం నవాబుతో లాలూచి పడింది. హైదరాబాద్ సంస్థానానికి రాజ్‌ప్రముఖ్‌గా నియమిస్తున్నట్లు ప్రకటించింది. రాచ మర్యాదలతో ప్రత్యేక విమానంలో రాజుతో పాటు కుటుంబీకులను, కాసీం రజ్వీని పాకిస్తాన్‌కు పంపింది.



ప్రజల ఆగ్రహానికి బలి కావాల్సిన వీరికి పటేల్ సైన్యం విమోచన కలిగించింది తప్ప హైదరాబాద్ సంస్థానానికి కాదు. ప్రజా పోరాటానికి భయపడి గ్రామాలను వదిలి పట్టణాల్లో దాక్కున్న భూస్వాము లను గ్రామాలకు తీసుకొచ్చి తిరిగి భూస్వామ్య వ్యవస్థను పునరుద్ధరణ చేయడానికి పటేల్ సైన్యాలు కృషి చేశాయే తప్ప ప్రజలు బాధలకు కారణమైన వారిని శిక్షించలేదు.

ముస్లింలపై హిందువుల తిరుగుబాటు వాదన వాస్తవమా...?

గ్రామీణ ప్రాంతాలలో విపరీతమైన భూకేంద్రీకరణ, వెట్టి చాకిరి, కౌలు దోపిడీ విధానం పెరిగింది. వ్యవసాయ భూమి మొత్తం ఐదు కోట్ల 30 లక్షల ఎకరాలు. దీనిలో మూడు కోట్లు దివాని పేరుతో ప్రభుత్వ భూమి శిస్తు కింద, కోటి 50 లక్షల ఎకరాలు భూమి జాగీర్దార్ విధానం కింద, 10 శాతం సర్ఫిఖాస్ విధానం కింద నైజాం సొంత భూమిగా ఉండేది. పైగాలు పేరుతో ముస్లిం భూస్వాముల ఎస్టేట్స్ ఉండేవి. పన్నులు వసూళ్లు చేసే పటేల్, పట్వారీ, మాలి పటేల్‌లకు వతన్లు పేరుతో 5 నుంచి 10 గ్రామాలు ఉండేవి. దేశ్‌ముఖ్‌లు వీటిపై పెత్తనం చెలాయించే వారు. వీరిలో ఎక్కువమంది హిందువులే ఉన్నారు. ఆనాటి రికార్డుల ప్రకారం హైదరాబాద్ సంస్థానంలో 975 మంది జాగీర్దార్లు ఉంటే వీరిలో 872 మంది హిందువులు, 102 మంది ముస్లింలున్నారు. వీరి చేతిలో 21 వేల గ్రామాలుండేవి. సాగులో ఉన్న అతి సారవంతమైన భూములను రకరకాల తప్పుడు పద్ధతుల్లో సామాన్య రైతాంగం నుంచి భూస్వాములు కబలించారు. సర్వే సెటిల్మెంట్ సందర్భంలోనే రైతులకు తెలియకుండా తమ పేర్లపై రాయించుకునేవారు. తమ వశంకాని వాటిని కరువు, కాటకా లతో పంటలు పండక, పన్నులు కట్టలేకపోయిన రైతులను బెదిరించి స్వాహా చేశారు. దీంతో తమ సొంత భూమిలోనే కౌలుదారులుగా సాగుచేసుకునే స్థితికి రైతులు నెట్టబడ్డారు. ఈ విధంగా జన్నపురెడ్డి ప్రతాపరెడ్డి సూర్యాపేట భూస్వామి1.5లక్షల ఎకరాల భూమి, కల్లూరు దేశ్‌ముఖ్ లక్ష ఎకరాలు భూమి, అదిలాబాద్ జిల్లా లక్షెటిపేట్ నర్సాపూర్ సంస్థాన భూస్వామి 50 వేల నుంచి లక్ష ఎకరాల భూమి, విసునూరు దేశ్ ముఖ్ 40 వేల ఎకరాల భూమి, బాబాసాహెబ్ పేట దేశ్‌ముఖ్‌కు పదివేల ఎకరాల భూమి, పొలంపల్లికి చెందిన అల్వాల కుటుంబం సుందమేరీ మాధవరావు పదివేల ఎకరాల భూములను ఆక్రమించి పేరు మోసిన భూస్వాములయ్యారు. దీంతోపాటు వీరు అనేక గ్రామాలపై పెత్తనం కలిగి ఉండేవారు. పొలాల్లో, ఇండ్లల్లో వృత్తిదారులు, వ్యవసాయ కార్మికులు, సన్న, చిన్నకారు రైతులు ఉచితంగా నిర్బంధ వెట్టిచాకిరీ చేసే స్థితికి నెట్టబడ్డారు. ఈ విధానం రద్దు కోసం ఆంధ్ర మహాసభ సంఘం ఇచ్చిన పిలుపునందుకొని వీరనారి చాకలి ఐలమ్మ పోరాటానికి నడుం బిగించింది. 1920లో విసునూరు దేశ్‌ముఖ్ గుండాల చేతిలో షేక్ బందగి, జఫర్గఢ్ జాగీర్దార్ ఖాదర్ అలీ, మహమ్మద్ ఖాసిం, దొడ్డి కొమరయ్య హత్య గావించబడ్డారు. నిజాం అరాచకాలపై కలాన్ని ఎక్కుపెట్టిన షోయబుల్లాఖాన్‌ను హైదరాబాద్ నడిబొడ్డున హతమార్చారు. ఇలా అనేకమంది పేద ముస్లిం రైతాంగం వీరోచితంగా పోరాడి ప్రాణాలర్పించారు. ఇలాంటి పోరాటాన్ని ముస్లింలపై హిందు వులు చేసిన పోరాటంగా చిత్రించడం బీజేపీ దిగజారుడుతనానికి నిదర్శనం.

మారణహోమం సృష్టించిన పటేల్ సైన్యం

భూస్వాములతో పటేల్, రజాకార్ సైన్యాలు మూకుమ్మడిగా ఆంధ్ర మహాసభ, కమ్యూనిస్టు కార్యకర్తల ఇండ్లపై దాడి చేసి 4వేల మందిని పొట్టన పెట్టుకున్నారు. వారికి ఆశ్రయం కల్పించి భోజనాలు పెట్టిన సానుభూతి పరులను నిర్బంధించారు. మహిళలపై సామూహిక అత్యాచా రాలకు తెగబడి, హత్యలకు పాల్పడ్డారు. మిలిటరీ క్యాంపుల్లో పెట్టిన చిత్రహింసలకు 6వేల మంది పైగా మరణించారనేది అంచనా. వారి కుటుంబాల్లో రక్షణ కల్పించారు. హిందూ, ముస్లింల మధ్య సృష్టించిన మత ఘర్షణలను కమ్యూనిస్టు ఉద్యమం తిప్పికొట్టింది. కానీ కమ్యూనిస్టు ఉద్యమం బలహీనంగా ఉన్న ఇతర ప్రాంతాలలో ముస్లిం వ్యతిరేక విద్వేషం, వారిపై దాడులు విస్తారంగా జరిగాయి. విలీన ప్రక్రియ పేరుతో పటేల్ మిలటరీ పోలీసు, ప్రయివేట్ రజాకారు సైన్యం కలిసి జరిపిన మారణ హోమంపై నెహ్రూ ప్రభుత్వం ప్రపంచవ్యాప్తంగా విమర్శలనే దుర్కొంది. దిక్కుతోచనిస్థితిలో సుందర్‌లాల్ నేతృత్వంలో విచారణ కమిషన్ వేసింది. 1948 నవంబర్ నుంచి డిసెంబర్ వరకు హింసాత్మక ఘటనలు జరిగిన తొమ్మిది జిల్లాల్లో పర్యటించి నివేదిక అందించింది. ఔరంగాబాద్, నల్లగొండ, మెదక్ జిల్లాల్లో 3,500 నుంచి 4వేల మందిని హతమార్చారు. హైదరాబాద్ సంస్థానంలో 30 వేల మంది ముస్లింలు చంపబ డ్డారు. అనేక మసీదులు కూల్చి వేయబడ్డాయి. బలవంతపు మతమార్పిడులు జరిగాయి. దీనికి ప్రధాన కారణం హైదరాబాద్ సంస్థానం బయట నుంచి సాయుధ శిక్షణ పొందిన హిందూ మతోన్మాద సంస్థకు చెందిన వారేనని నివేదికలో పేర్కొన్నారు. యూనియన్ సైన్యం, స్థానిక పోలీస్ యంత్రా ంగంలో ఉన్న మతమౌఢ్యుల సహకారంతో ఈ దుర్మార్గాలు జరగడానికి మరొక కారణంగా తెలిపింది.

కమ్యూనిస్టులను అణిచేసే కుట్ర

పటేల్ సైన్యం రెండు వ్యూహాలతో హైదరాబాద్‌లోకి ప్రవేశించింది. ఒకటి నైజాం నవాబును విలీనం కోసం ఒప్పించడం, రెండు కమ్యూనిస్టు ఉద్యమాన్ని నిర్మూలించడం. ఇది స్వయంగా ఆనాటి గవర్నర్ జనరల్ రాజాజీ చేసిన ప్రకటన. అప్పటికే రెండు జిల్లాలకు పైగా కమ్యూనిస్టుల ఆధీనంలోకి వెళ్లాయి. వారి పట్టు సంస్థానం మొత్తం వ్యాపించే ప్రమాదముందని కేంద్ర హోంశాఖ మంత్రిగా ఉన్న సర్దార్ వల్లభాయి పటేల్ పదేపదే చేసిన ప్రకటనలు చూస్తే పాలకవర్గాలకు కమ్యూనిస్టు ఉద్యమంపై పెరిగిన విద్వేషానికి నిదర్శనంగా చెప్పొచ్చు. ఆ పోరాటాన్ని అణచడం కోసం 50 వేల మంది సాయుధ బలగాలను రంగంలోకి దింపినా ప్రజలు కమ్యూనిస్టుల నాయకత్వంలో ముందుకు సాగారే తప్ప వెనక్కి తగ్గలేదు. ఆ పోరాట సంకల్ప ఫలితంగానే మూడు వేల గ్రామాల్లో గ్రామ రాజ్యాలను నెలకొల్పారు. భూస్వాములు, దొరలను వారి కోటలైన గడీల నుంచి తరిమికొట్టారు. వ్యవసాయ కార్మికులకు కూలి రేట్లు పెంచి కనీస వేతనాలు అమలు పరిచారు. ఆటవిక తెగల ప్రజలను పీడించే ఫారెస్ట్ అధికారుల బృందాలను అడవుల నుంచి తరిమారు. రెండు వేల మంది గెరిల్లా సాయుధ దళ సభ్యుల అండతో లక్షలాదిమంది ప్రజలు మొదటిసారి రెండు పూటలా భోజనం చేయగలిగారు. ఇదీ వీర తెలంగాణ సాయుధ పోరాట చరిత్ర. దీన్ని బీజేపీ-ఆర్ఎస్ఎస్ పరివారం వక్రీకరించేందుకు చేస్తున్న ప్రయత్నం దుర్మార్గం. దీన్ని తెలంగాణ సమాజం ఈసడించుకుంటోంది.

మా తుర్యే సలాం..

-నేడు స్వాతంత్ర్య దినోత్సవం
-బానిసత్వ సంకెళ్ల తెంచి స్వేచ్ఛాయుతంలోకి..

నవతెలంగాణ-బెజ్జంకి

వందే మాతరం..వందే మాతరం..బ్రిటీష్ స్రామాజ్య గుండెల్లో దడ పుట్టించింది. ఎందరో స్వాతంత్ర్య సమరయోధుల పోరాట పలితమే భారత దేశానికి స్వాతంత్ర్య సిద్ధించిన శుభదినం.దేశ ప్రజల స్వాతంత్ర్య కల సాకారమైన రోజు స్వాతంత్ర్య దినోత్సవం.

బ్రిటీష్ సామ్రాజ్యంలో వందల ఏళ్ల బానిసత్వ సంకెళ్ల నుండి విముక్తి పొంది స్వేచ్ఛా యుత ప్రపంచంలోకి అడుగిడిన రోజు భారత దేశ స్వాతంత్ర్య దినోత్సవం. మహాత్మా గాంధీ,జవహర్‌లాల్ నెహ్రూ, సుభాష్ చంద్రబోస్, లాల్ బహదూర్ శాస్త్రి, లాలా లజపతిరాయ్,రాణి లక్ష్మీబాయి, బాలగంగాధర్ తిలక్, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వంటి మహనీయుల నిస్వార్థ కృషికి నిదర్శనం స్వాతంత్ర్య దినోత్సవం. బ్రిటీష్ పాలన నుండి స్వాతంత్ర్యం పొందడానికి స్వాతంత్ర్య సమరయోధులు ఎన్నో త్యాగాలు చేశారు.దేశాన్ని ప్రేమిం చారు.. ప్రజలపై శ్రద్ధ వహించారు.ప్రజలు తమ స్వంత భూమిలో బానిసలుగా పనిచేస్తూ అణచివేత, హింసకు గురవ్వడాన్ని చూసి తట్టుకోలేకపోయారు.స్వాతంత్ర్య సమరయోధులు తమ ధైర్యాన్ని కూడగట్టుకుని విశ్వసించి స్వాతంత్ర్యానికి పోరాటం చేశారు.ఎందరో స్వాతంత్ర్య సమరయోధుల పోరాట పలితమే..నేడు భారత దేశ ప్రజలు సాగిస్తున్న స్వేచ్ఛాయుత జీవనం.

వలసవాదానికి ముగింపు పలికి..

స్వాతంత్ర్య దినోత్సవం ప్రతి భారతీయునికి కొత్త శకానికి నాంది పలికింది.బానిసత్వం నుండి భారతదేశ ప్రజలు విముక్తి పొందిన శుభదినం. దేశవ్యాప్తంగా ప్రజలు కుల,మతాలకతీతంగా స్వాతంత్ర్య దినోత్సవాన్ని అత్యంత వైభవంగా జరుపుకునే రోజు.ఆగష్టు15,1947 బ్రిటీష్ వలసవాదానికి ముగింపు పలికి ప్రజాస్వామ్య పరిపాలన ఆవిర్భావానికి గుర్తుగా నిలిచింది. స్వాతంత్ర్య ప్రయాణంలో కీలక భాగమైన భారత స్వాతంత్ర్య బిల్లును బ్రిటిష్ పార్లమెంట్ అంతిమంగా ఆమోదించింది. జవహర్‌లాల్ నెహ్రూ భారతదేశానికి స్వాతంత్ర్యం ప్రకటించి..భారతదేశ మొదటి ప్రధానమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు.

అహింసా పోరాటాలతో స్వాతంత్ర్యం..

స్వాతంత్ర్య సమరయోధుల నిశ్చయాత్మకమైన అహింసా పోరాటాలతో భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చింది.స్వాతంత్ర్య దినోత్సవాన్ని భారతదేశం అంతటా పౌరులు జరుపుకుంటూ స్వాతంత్ర్యం కోసం పోరాటం చేసిన స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకునే గొప్పనైనా రోజు.భారతదేశ ప్రజలందరూ బానిసత్వ చెర నుండి విముక్తి చెంది స్వేచ్ఛగా జీవనం సాగిస్తున్నందుకు గుర్తుగా స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకుంటూ మా తుర్యే సలామంటూ భరతమాతకు కృతజ్ఞతలు తెలుపడం ప్రత్యేకత.

నవతెలంగాణ

ప్రజలకు నిజాలను అందించాలి

సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు



నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

పోర్త్ ఎస్టేట్‌గా ఉన్న మీడియా రంగం నిర్మాణాత్మక పాత్ర పోషించాలి. మంచి, చెడుల్ని వాస్తవాల ఆధారంగా విశ్లేషించాలి. అప్పుడే జనం గొంతుక కాగలదు. నవతెలంగాణ పబ్లిక్ పత్రిక. వర్కింగ్ క్లాస్ పీపుల్స్ కోసం వార్తలు రాస్తుంది. ఎడిటోరియల్స్, విశ్లేషణలు కాన్సెప్ట్ అందిస్తాయి. జాతీయ, అంతర్జాతీయ పరిణామాలపై సమగ్ర విశ్లేషణ చేస్తుంది. రోజువారి వార్తలు, విశేషాలను అందిస్తూ 9వ వార్షికోత్సవం జరుపుకుంటున్న సందర్భంగా శుభాకాంక్షలు. నవతెలంగాణ విలేకర్లు, సిబ్బంది నిజాయితీగా ఉంటారు. ఆధారాల్లేకుండా వార్తలు రాయరు అనే అభిప్రాయముంది. మరింత అభివృద్ధి చెందుతూ పాఠకాధారణ పొందాలి. మీడియాకు ప్రభుత్వ యంత్రాంగం తరపున ఎప్పుడూ సహకారం ఉంటుంది. అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువయ్యే క్రమంలో మీడియా పాత్ర కీలకమైంది. సత్యాలతో కూడిన మంచి రాస్తే జనాలకు అదే చేరుతుంది. అబద్దాలతో చెడు రాస్తే జనం అదే నిజమని నమ్మే ప్రమాదముంది. పోటీ ప్రపంచంలో పత్రికలు సైతం మరింత సాంకేతికతను సంతరించుకోవాలి. ఆ దిశగా నవతెలంగాణ ముందుకు సాగాలని ఆశిస్తున్న.

తిరంగా జెండా

ఎగరేద్దాం
మువ్వెన్నెలా జెండా
ముళ్లోకాలూజి
కీర్తించేలా

ఆ కీర్తి కింద
అన్నార్తుల ఆకలి కేకలు
నిరుద్యోగ రాచపుండు
అందని విద్యా, వైద్యం
ఒక్కటేమిటీ
సర్వ దారిద్రాలను దాచేద్దాం

ఆర్తనాదాలు,
అస్పృశ్యతలు,
కన్నీళ్లు,
కడగండ్లు
అన్నీ
త్రివర్ణ పతాక
రెపరెపల మాటున
దిగమింగుదాం

నిరసనలు,
పోరాటాలు,
ప్రజాస్వామ్య ఆకాంక్షలు
ప్రగతిశీల భావనలు
అన్నింటినీ
చెరబట్టినాజి
మేరా భారత్ మహాన్ అంటూ
నినదిద్దాం

ఛాందస వాదం
మనువాదం
మహెూన్నతమనిజి
బాధలన్నీ
కర్మ ఫలితమని
నమ్మించినా
పుణ్యభూమి
నా దేశమని చాటుదాం

దేశభక్తిని
ఓటుగా మలిచి
మతం మత్తులో ముంచి
మళ్లీ మళ్లీ
గద్దెనెక్కుతుంటే
ఏలికలు
దైవదూతలని చాటుదాం

78 ఏళ్ల స్వాతంత్ర్యం
పరాధీనం చేసి
కార్పోరేట్ల కాళ్ల వద్ద
తాకట్టు పెట్టిన
ఈ వీరులే
దేశ రక్షకులని ఎలుగెత్తుదాం

ఏమైనా కానీ,
మేం ఈ దేశ బిడ్డలం
భగత్‌సింగ్ వారసులం
కడుపులో పేగులు
మెలిపెడుతున్నా..
శరీరంలో
సత్తువ సన్నగిల్లినా..
చివరి శ్వాస వరకూ
సగర్వంగా
త్రివర్ణ పతాకానికి
సెల్యూట్ చేస్తాం

గర్వంగా
తిరంగా జెండా
ప్రతి ఇంటిపై
ప్రతి గుండెపై



బిఎం.విష్ణు ప్రసాద్
సీనియర్ జర్నలిస్టు

ప్రమాణాల దిన పత్రిక

సరికొత్త వార్తల సమాహారం
ప్రతి రోజు అందించు సమాచారం
కొత్త విషయాలు కోరి యేరి తెచ్చి
మన ముందుంచు అనునిత్యం

మనసు నానంద పరచెడు
మంచి మంచి వార్తలు సేకరించి
పాఠకుల మదిని రంజింప జేసి
లోక విజ్ఞానము తెలుపు నిజం

రాజకీయి సామాజిక విశ్లేషణలు
రమ్యముగా చిత్రించి ప్రచురించి
దిట్టయైన లౌకిక జ్ఞాన మందించి
అభివృద్ధి జేయు దినము దినము

సాహితీ విపుల సమ్మిళితమై
సకల జనులకు ఆహ్లాదమై
జ్ఞాన విజ్ఞాన భాండాగారమై
వెలుగొందుచున్న ఏకైక పత్రిక

నవమ వార్షికోత్సవ సందర్భంగా
అంబరాన్నంటే సంబరాలు
జరుపుకొంటున్న నవ పత్రిక
అదే నవతెలంగాణ దిన పత్రిక



కీర్తి పురస్కార గ్రహీత,
శతక శ్రీ
అమ్మన చంద్రారెడ్డి
సిద్ధిపేట-502103
సెల్ :9948936083

నవ వసంతం

నవ వసంతమై నవనవన్ మేషమై
నవతరానికి మార్గమై
నడయాడిన వేళ
నవతెలంగాణ ఈ నేల
రాజకీయ అధికార
అవినీతి వేషధార
సామాజిక సంస్కార
కవులు కళాకార
ఆ నింగి ఈ నేల
అన్నింటినీ చూపెనిల
సైన్సును శాస్త్రాన్ని
సంఘటిత సమాజాన్ని
కాంక్షించిన కలం రూపం
నవతెలంగాణ దీపం
నవ అన్నది జీవన పథం
నవతెలంగాణగా కదిలే రథం...



మంగళగిరి రామచంద్రమూర్తి
ప్రభుత్వ ఉపాధ్యాయుడు,
కవి,రచయిత
చేర్యాల
9866202991
నవతెలంగాణ-చేర్యాల

అధికారం, సంపద కేంద్రీకృతం కారాదు?..

మన దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి ఎనిమిది దశాబ్దాలకు చేరువవుతున్నాం. ప్రజాస్వామ్య పాలనలో నేడు అభివృద్ధి జరిగిందనే మాట ఏ మేరకు నిజమో.. ఆశించిన స్థాయిలో అభివృద్ధి జరగలేదనేది కూడా అంతే వాస్తవం. మన తరువాత స్వాతంత్ర్యం తెచ్చుకున్న చిన్న దేశాలు అభివృద్ధిలో మనకంటే వేగంగా దూసుకు పోతున్నాయి. మన దేశ ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రధాన అంగాలైన 1.చట్టసభలు, 2.కార్య నిర్వాహక వర్గం, 3.న్యాయశాఖ, 4.మీడియా స్వేచ్ఛ. ఇవి నిరంతరం ప్రజా శ్రేయస్సునే కాంక్షించాల్సి ఉంది. అంతే కాదు రాజ్యాంగ బద్ధమైన పాలన అందించాల్సి ఉంది. ఆ మేరకు జరుగుతుందా అంటే? లేదు. మన దేశంలో అధికారం చేపట్టిన ప్రభుత్వాలు చేసే వ్యయంపై విశ్వసనీయత చాలా తక్కువగా ఉంటుంది. పౌరుల అభివృద్ధి(సేవ)లో భాగంగా అమలు చేసే పథకాలు క్షేత్రస్థాయిలో నిజమైన లబ్ధిదారులకు చేరని కారణంగా జాతి సంపద పక్కదారి పట్టడంతో ఇటు లబ్ధిదారులకు, అటు జాతి సంపదకు తీవ్ర నష్టం వాటిల్లుతుంది. దేశ సంపద కొద్ది మంది సంపన్నుల వద్ద కేంద్రీకృతమౌతుంది. మన దేశ ఆర్థిక కార్యకలాపాలలో, పరిపాలనలో పారదర్శకత, మానవీయత లేమి, హామీల అమలులో వైఫల్యాలు, విద్య, వైద్య రంగాలను నిర్లక్ష్యం చేయడం, అవినీతి, బంధుప్రీతి పెరిగిపోతోంది.

భారతదేశం ఒకవైపు వేగంగా అభివద్ధి చెందుతుందని చెప్తున్నా, ఇంకోవైపు నిరుద్యోగం, అవినీతి, ఆర్థిక అసమానతల సమస్య తీవ్రంగా వెంటాడుతోంది. ఆర్థికంగా అభివృద్ధి చెందిన జనాభా మెరుగైన జీవనం గడుపుతున్నారు.. మరో 50 శాతం ప్రత్యేకించి గ్రామీణ ప్రాంతాల్లో, పట్టణాల్లోని స్లమ్ ఏరియాల్లో నివసించే వారికి ప్రభుత్వాల సాయం అవసరం అవుతుంది. ఈ కారణం చూపుతూ దేశ రాజకీయాలు సంక్షేమ కార్యక్రమాల చుట్టూ తిరుగుతున్నాయి. ఏ పార్టీ ఎన్ని ఎక్కువ సంక్షేమ పథకాలు ప్రకటిస్తుందా! అని చూసే పరిస్థితి నెలకొని ఉంది. ఇది ఓటు బ్యాంకుగా మారడమే దురదృష్టకరం. ఇది రాజకీయ పార్టీలకు ఆయుధంగా మారింది. సరళీకరణ తర్వాత పెట్టుబడి సామర్థ్యం, విద్య ఉన్నవారిలో అభివృద్ధి పెరిగింది. అయితే వృద్ధిలో భాగస్వాములు కాలేకపోతున్న వారికి సరైన జీవితం ఇవ్వాలి. ఇది వారి పురోగతికి దేశ పురోగతికి ఉపయోగపడుతుంది. ఇది జరగాలంటే మంచి విద్య, ఆరోగ్యం లాంటి ప్రాథమిక సేవలు సక్రమంగా అందేలా చూడవలసి ఉంది. మరోవైపు సంక్షేమ వ్యవస్థ సరిగ్గా లేకపోవడం నాణ్యమైన ఉద్యోగాలు కల్పించలేకపోవడం జరుగుతుంది. విద్య, వైద్యం, పౌష్టికాహార లోపం, ప్రజా భద్రత, న్యాయం, సామాజిక రక్షణ, ఉద్యోగుల నైపుణ్యం లాంటి అనేక సమస్యలు ఎదుర్కొంటుంది. మన దేశం ఎదుర్కొంటున్న అతిపెద్ద సవాళ్లలో ప్రధానమైన విద్య, వైద్యం, ప్రజా భద్రత సమస్యలు తీవ్రంగా ఉన్నాయి. విద్యకు ఏటా జిడిపిలో సుమారు మూడు శాతం వరకు ఖర్చు చేస్తున్నాయి. ప్రథమ్ సర్వే లాంటివి రెండు దశాబ్దాలుగా చెప్తున్నది ఏమిటంటే? గ్రామీణ ప్రాంతాల్లో ఐదో తరగతి పూర్తి చేసిన వారిలో సగం మంది పిల్లలు రెండవ తరగతి పాఠ్యపుస్తకాలు చదవలేక పోతున్నారు. దీన్ని అధిగమించేలా ప్రాథమిక విద్య నుండి

11లో..

























గ్రామాల్లో అభివృద్ధికి 'నవతెలంగాణ' ముందడుగు

నవతెలంగాణ-గజ్వేల్

గ్రామాల అభివృద్ధి ముఖ్యంగా మౌలిక సదుపాయాల ఏర్పాటు కోసం గత 43 ఏళ్లుగా ప్రజాశక్తి, మరోపక్క నవతెలంగాణ దినపత్రికలుగా ఆవిర్భవించి నయా అధ్యాయానికి శ్రీకారం చుట్టాయి. నిత్యం ప్రజల్లో ఉంటూ ఆ గ్రామాల్లో నెలకొన్న మౌలిక సదుపాయాలు, ప్రజా సమస్యలు వెలుగుతీస్తూ ప్రజల మధ్య ఉంటున్న నవ తెలంగాణ దినపత్రిక ఎప్పటికప్పుడు తన కలంతో ప్రభుత్వానికి ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకుపోవడంతో ఇటు అధికార యంత్రాంగం అటు ప్రజాప్రతినిధిగా ఎంపికైన వ్యక్తులు, నాయకులు నవతెలంగాణ సూచించిన పలు విషయాలు, సలహాలు పాటిస్తూ అభివృద్ధిని ముందుకు తీసుకుపోతున్నారు. గజ్వేల్ నియోజకవర్గంతో పాటు సిద్దిపేట జిల్లాలో అనేక గ్రామాల అభివృద్ధికి నవతెలంగాణ అభివృద్ధికి అడుగులు వేసిందని సాక్షాత్తు ప్రజాప్రతినిధులే ఒప్పుకుంటున్న రోజులివి. ఒకప్పుడు ప్రజాప్రతినిధులుగా ఎన్నికైనప్పటికీ వారికున్న కొద్దిపాటి నిధులతో పెద్దగా అభివృద్ధి చేయలేకపోయారు. మారుతున్న కాలాన్ని బట్టి వస్తున్న ప్రభుత్వాలు వారికి కావాల్సిన విధులను సమకూర్చడంలో వారు తీసుకుంటున్న నిర్ణయాలు కొన్ని గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి దోహదపడుతున్నాయి. ఇందులో భాగంగానే గత పదేళ్లుగా మాజీ సీఎం కేసీఆర్ గజ్వేల్ ప్రాంతంలో ఎమ్మెల్యేగా ఉండడం నవతెలంగాణ సూచించిన అభివృద్ధి పనులు, ఇతర పెండింగ్ పనులు, చేసే పనులపై ప్రభుత్వం దిగివచ్చి కొంత నిధులు కేటాయించి గజ్వేల్ నియోజకవర్గంలో రూపురేఖలు మార్చిందని చెప్పాలి. స్వాతంత్రం వచ్చి 77 ఏళ్లు గడుస్తున్నా చాలా గ్రామాలకు 2014 వరకు తాగునీటి సౌకర్యాలు లేకపోవడంతో ఆ తర్వాత ప్రత్యేక రాష్ట్రం ఏర్పడడంతో గజ్వేల్ నియోజకవర్గానికి ఇంటింటికి తాగునీరు సాధించుకున్న చైతన్యం ప్రజలదే అని చెప్పాలి. మిషన్ కాకతీయ ద్వారా అనేక చెరువులు అభివృద్ధి చెంది వర్షాలుతో పాటు కాలేశ్వరం మల్లన్న సాగర్, కొండ పోచమ్మ జలాశలతో నీటిని నింపడంతో కొత్త ఒరవడిని సాధించుకున్నట్లు చెప్పాలి. అంతేకాకుండా గ్రామీణ ప్రాంతాల్లో ఒకప్పుడు మట్టి రోడ్లు ఉండగా ఇప్పుడు సీసీ రోడ్లు అండర్ డ్రైనేజీ తదితర వసతులతో కొంత గ్రామం అభివృద్ధి చెందినప్పటికీ మరింత అభివృద్ధికి అడుగులు వేయవలసిందిగా నవతెలంగాణ దినపత్రిక ప్రజాప్రతినిధులకు అధికారులకు ఎప్పటికప్పుడు సూచిస్తుంది. అంతేకాక ప్రస్తుతం విద్యుత్తు సమస్య మెరుగుపడింది. గతంలో విద్యుత్ సమస్యతో ఓ పక్క ప్రజలు మరోపక్క రైతులు ఇబ్బందులు పడ్డ చరిత్ర ఉన్నది. గత పదేళ్లుగా ఈ సమస్య దాదాపు 75శాతం తీరిందని చెప్పాలి. అదేవిధంగా గ్రామాల్లో ఆర్థిక సామాజిక అంశాలపై నవతెలంగాణ ఎప్పటికప్పుడు నూతన కథనాలను ప్రజల గుండెలకు హత్తుకున్నా విధంగా అందిస్తుందని చర్చనీయాంశంగా ఉంది.

పేదల గొంతుక నవతెలంగాణ



నవతెలంగాణ-గజ్వేల్

పేదల గొంతుక నవతెలంగాణ నిలిచిందని గజ్వేల్ మండల కాంగ్రెస్ నాయకులు గజ్వేల్ మహేష్ అన్నారు. 'నవతెలంగాణ'తో మాట్లాడుతూ పేదల పక్షాన నిలబడి ముందుకు సాగుతుంద న్నారు. పత్రిక రంగంలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న 'నవతెలంగాణ' దినపత్రిక తొమ్మిది సంవత్సరాలుగా ప్రజల జీవన ప్రమాణాలను పరిశీలించి మంచి కథనాలు అందిస్తుంది. నవతెలంగాణ దినపత్రిక బడుగు బలహీన అట్టడుగు వర్గాల గొంతుకగా గత కొన్ని సంవత్సరాలుగా అనేక ప్రజా సమస్యలను వెలుగులోకి తచ్చింది. రానున్న కాలంలో పత్రిక మరింత అభివృద్ధి చెంది ప్రజల పక్షాన నిలవాలని అభిప్రాయపడ్డారు 'నవతెలంగాణ' 9వ వార్షికోత్సవం సందర్భంగా ఆయన పత్రిక యజమాన్యానికి పాఠకులకు సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు నిబద్ధతతో పత్రిక ప్రజల పక్షాన నిలుస్తుందన్నారు. గతంలో పాఠకుల, ప్రజల మన్ననలు అందుకున్న ప్రజాశక్తి స్థాయిలో 'నవతెలంగాణ' పత్రికగా ముందుకు వెళుతుంది. రానున్న కాలంలో మరిన్ని శిఖరాలను అధిరోహించాలి. కొన్ని విలవలకు కట్టుబడి ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు వెలికి తీసి ప్రభుత్వం దృష్టికి తీసుకపోయి పరిష్కారానికి బాటలు వేస్తుంది. నవతెలంగాణ దినపత్రిక మరింత విస్తరించి అభివృద్ధి చెందాలని ఆశిస్తున్నాను.

ప్రతిన బూనుదాం..

ప్రతిన బూనుదాం
మువ్వన్నెల జెండా
రెపరెపలాడంగా
నేడు గొప్ప సంబరం
స్వాతంత్ర్య స్ఫూర్తితో సాగుదాం
మహనీయుల ఆదర్శాలను
శిరోధార్యంగా భావిస్తూ..
పదండి ముందుకు
పోదాం వడివడిగా
స్వాతంత్ర్య ఫలాలను
ఆస్వాదిస్తూ..
ప్రగతి మార్గపు నూతన
అన్వేషణలను ఆవిష్కరిస్తూ
భరతమాత ముద్దుబిడ్డల్లా
ప్రపంచానికి చుక్కానిలా
మన భారతావని కీర్తి
యశస్సులు
ప్రజ్వలింప చేసేలా ప్రతిన
బూనుదాం!!


శాంతి బాట సాగుతూ
స్నేహపు దోవలు చూపుతూ
సమరస బావపు
శాంతి ధర్మ ప్రబోధ
జన గీతికల ఆప్యాయత
అందరికీ అందేలా
ముందుకు సాగుదాం..
నవనవాన్వేషణలతో ప్రపంచ
అభివృద్ధికి దిక్సూచిలా
దశా దిశను నిర్దేశించేందుకై
స్వాతంత్ర త్యాగధనుల
స్ఫూర్తితో
ప్రతిన బూనుదాం
నేటి స్వాతంత్ర దినోత్సవ
సంబరాలను
అంబరాన్నంటే
చందంగా
జరుపుకుందాం!!



- సార శ్రీనివాస్,
ప్రతిభ విద్యానికేతన్ హై స్కూల్ జిన్నారం

ప్రగతిశీల భావాలకు వేదిక నవతెలంగాణ

- కార్మిక, కర్షక సమస్యలపై కలం యుద్ధం
- ప్రజల ఎజెండానే లక్ష్యంగా ప్రయాణం
- నిజాలను నిర్భయంగా రాస్తున్న ఏకైక పత్రిక
- పదో వసంతంలోకి నవతెలంగాణ



సమాజంలో జరుగుతున్న ప్రగతిశీల భావాలకు వేదికగా నిలుస్తోంది నవతెలంగాణ. నేడు కార్పొరేట్ పత్రికల్లా కాకుండా ప్రజల పక్షాన నిలబడి.. కలబడి.. ప్రజల గొంతుకను వినిపిస్తున్న ఏకైక పత్రిక ఏదైనా ఉంది అని అంటే అది కేవలం నవతెలంగాణ మాత్రమే అని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు. కార్పొరేట్ పత్రికల్లా పెట్టుబడిదారులు లేకున్నప్పటికీ.. ప్రజలే అం డగా నిలుస్తూ నేడు స్వరాష్ట్రంలో నవతెలంగాణ పునా దిని నిలబెట్టుకున్నారు. దేనికి లొంగకుండా తెలంగాణ ప్రజల కోసం నిరంతరం అక్షర సమరం చేస్తూ అణగా రిన వర్గాల గొంతుకగా, అణిచివేయబడిన కార్మి కులకు అండగా నిలుస్తూ ముందుకు సాగుతున్నది. విద్యార్థి, మేధావుల చర్చలకు ఉపయోగపడే విధంగా వేదికగా నిలుస్తుంది. నేడు ప్రజావ్యతిరేక విధానాలను అవలం బిస్తున్న కేంద్ర-రాష్ట్ర పాలకుల వైఖరిపై ఎప్పటి కప్పుడు పరిశీలనాత్మక కథనాలను ప్రచురిస్తూ అనుదినం జనస్వరంతో తొమ్మిది వసంతాలు పూర్తి చేసుకుని నైతిక తతో సగర్వంగా పదో వసంతంలోకి అడిగిడుతున్న శుభసందర్భం నవతెలంగాణ దినపత్రికది.

నవతెలంగాణ-ఝరాసంగం

శ్రమజీవుల దీపికై..

బడుగు జీవులకు కష్టం కలిగిన ప్రతి చోట... బడా కార్పొరేట్ శక్తుల పోరాట భావుట... పాలకుల, రాజకీయ జిమ్మిక్కులను ఎండగట్టుట... ఇలా ప్రతి విషయం లోనూ నవతెలంగాణ తన పంథాను కొనసాగిస్తూ అందరికీ చేరువైంది. నవతెలంగాణ దినపత్రిక పేదల పక్షాన నిలుస్తూ ఆదరాభిమానాలు చూరగొంటున్నది. పీడిత, తాడిత, అణగారిన వర్గాల ప్రజల గొంతుకను వినిపిస్తూ ప్రజల పక్షాన నిలుస్తున్నది. అట్టడుగు వర్గాల ప్రజలు అనుభవిస్తున్న కష్టాలకు కలమైన నిలిచి అక్షర యుద్ధం కొనసాగిస్తోంది. కార్మికుల హక్కులను కాల రాస్తున్న ప్రభుత్వాలకు నిలదీ స్తున్నది. కార్మికుల శ్రమను దోపిడీ చేస్తున్న కార్పొరేట్ శక్తుల వైఫల్యాలను ఎండగడుతున్న తీరు నవ తెలంగాణది.

పత్రికలు పెట్టుబడిదారులకు కొమ్ముకాస్తున్న పరిస్థితుల్లో..

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి విడిపోయి తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించాక ఎన్నో పత్రికలు పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చాయి అని చెప్పడంలో సందేహం లేదు. అందులో ఎన్ని పత్రికలు ప్రజా సమస్యలను వెలికి తీస్తున్నాయి? ఎన్ని పత్రికలు ప్రభుత్వాలకు అనుకూలంగా వ్యవహరిస్తున్నాయి అనేది మనం నిత్యం చూస్తున్న, ప్రచురిస్తున్న కథనాలను పరిశీలిస్తే తెలుస్తోంది. కానీ ఎలక్ట్రానిక్ మీడియాలో ఎన్నో మార్పులు సంబంవించి రోజుకో చానల్ పేరుతో సామాజిక మాధ్యమాల్లో ఎవరికి తోచింది వారే రాసుకుంటున్న పరిస్థితులు మనం చూస్తున్నాం. అది అవసరమే కావచ్చు, కానీ ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉండాల్సిన పత్రికలే నేడు పెట్టుబడిదారులకు కొమ్ముకాస్తున్న తీరును సబబు కాదనే చెప్పాలి. అలాంటి సందేహాలకు ఎలాంటి తావు లేకుండా ప్రజల ఎజెండానే లక్ష్యంగా నవతెలంగాణ ముందుకు సాగుతోంది.

ప్రశ్నిస్తే ప్రకటనలు రావేమోనని..?

ప్రజాస్వామ్యంలో ప్రజల చేత ఎన్నుకోబడిన పాలకులు వారి భాగోవులు పట్టించుకోకుండా అలసత్వం ప్రదర్శిస్తే తట్టి లేపాల్సిన బాధ్యత పత్రికలో విస్మరిస్తుంటే ప్రజల బాధలు ఎవరికి చెప్పుకోవాలి? వారి జీవితాలు ఏం కావాలి ? అనేది నేడు పాలకులు చేపడుతున్న కార్యక్రమాలను చూస్తుంటే ఆందోళన కలిగిస్తుంది. ప్రశ్నిస్తే ప్రకటనలు ఇవ్వరేమోనని యజమాన్యాల ఆందోళన.. ఇలాంటి పరిస్థితుల్లో ప్రజా ప్రతినిధులకు వత్తాసు పలుకుతూ దిగజారుతున్న దుస్థితి నెలకొంటుంది. కానీ నవతెలంగాణ లాంటి నిజాయితీగల పత్రికకు ప్రజలతోనే తప్ప ప్రభుత్వాలతో పనిలేదని, సమాజంలో జరుగుతున్న స్త్రీ వివక్ష, కుల వివక్ష, అణచివేత ధోరణి, శ్రమ దోపిడి, మూఢత్వం, మత చాందస్వం విద్వేషపు రాజకీయాలని రూపుమాపేందుకు నవతెలంగాణ దినపత్రిక నిరంతరం కృషి చేస్తున్నది.

లౌకికత్వమే ధ్యేయంగా...

కులం, మతం పేరుతో ప్రజలను విచ్ఛిన్నం చేసి విభజించి పాలించడం కొన్ని పార్టీల వారు చెప్పుకుంటున్నా ధర్మం, మైనార్టీ, దళిత ప్రభుత్వాలను పడగొట్టి అధికారంలోకి రావడం వారికి వెన్నతో పెట్టిన విద్య. చటసభల్లో ఉన్నవారే ప్రజాస్వామ్యపు హక్కులను నిర్భంధంగా కాల రాయడం వారి విధి నిర్వహణలో భాగమైపోయింది. ప్రజల మధ్య ఘర్షణలు సృష్టించి అధికారమే లక్ష్యంగా పనిచేస్తున్న పాలకుల వైఫల్యాలను మణిపూర్ లాంటి ఘటన చెప్పకనే చెప్తుంది. ఇలాంటి పాలనలో మనం జీవిస్తున్నామా? అనే సందేహం రాకముందే కుల, మత రాజకీయాలకు అడ్డుకట్ట వేయా ల్సిన అవసరం ఎంతైనా ఉంది. అదే స్ఫూర్తితో చారిత్రాత్మక తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి చాకలి ఐలమ్మ, రావి నారాయణరెడ్డి, మద్దుమ్ మోహినోద్దిన్ బద్ధం ఎల్లారెడ్డి లాంటి ఉద్యమకారులు ఎలా నేతృత్వం వహించారో.. అలాంటి తెలంగాణలో నేడు మతం మాటున.. హింస పేట్రేగిపోతుంటే సంధించాల్సిన అక్షరం పెట్టుబడి మీడియాతో వీగిపోకుండా ప్రతి అక్షరం తూటాగా మారాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

అత్యుత్తమ కళాశాల ఇష్ట జూనియర్ కాలేజ్

నవతెలంగాణ-సంగారెడ్డి

అత్యుత్తమ కళాశాల ఇష్ట జూనియర్ కాలేజ్ అని డైరెక్టర్ వినోద్ అన్నారు. స్వతంత్రం దినోత్సవం, నవతెలంగాణ వార్షికోత్సవం సందర్భంగా విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు శ్రేయోభిలాషులకు, నవతెలంగాణ పాఠకులకు, సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అత్యుత్తమ కళాశా లను ఎంచుకోవడం అనేది ఒకరి విద్యా మరియు వృత్తిపరమైన ప్రయాణంపై శాశ్వత ప్రభావాన్ని చూపే కీలకమైన నిర్ణయమన్నారు. ప్రపంచవ్యాప్తంగా నానా టికీ పెరుగుతున్న కళాశాలలు మరియు విశ్వవిద్యా లయాల సంఖ్యతో, మిగిలిన వాటి నుండి నిజంగా ప్రత్యేకంగా నిలబడే సంస్థలను గుర్తించడం చాలా అవసరమన్నారు. ఇలాంటి ఉత్తమమైన ఒక సంస్థ ఐఐటీ రామయ్య ఇష్ట గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ కళా శాల యొక్క ప్రాధాన్యత అకాడమిక్ ఎక్సలెన్స్ తో పాటు అన్ని రంగాల్లో విజయం కోసం సిద్ధం చేసి కఠినమైన మరియు చక్కటి పాఠ్యాంశాలను అందించడం జరుగుతుందన్నారు.

ఫ్యాకల్టీ నైపుణ్యం :

అకడమిక్ ఎక్సలెన్స్‌కు వెన్నెముక.కళాశాలలో అద్వితీయమైన అధ్యయన అనుభవాలు కలశాల సొంతం. అధునాతన డిగ్రీలు మరియు బోధనా అను భవంతో ఉన్నత స్థాయి ఫ్యాకల్టీ విద్యార్థులకు మార్గద ర్శకత్వం, మార్గదర్శకత్వం మరియు మద్దతును అందిస్తుంది. పరిశోధన, ఆవిష్కరణలు మరియు విమర్శనాత్మక ఆలోచనలపై కళాశాల యొక్క ప్రాధాన్యత. నేటి జాబ్ మార్కెట్‌లో అధిక డిమాండ్ ఉన్న విలువైన నైపుణ్యాలు, జ్ఞానాన్ని అభివృద్ధి చేయ డానికి విద్యార్థులను అనుమతిస్తుంది. ఇంకా, విద్యాప రమైన స్వేచ్ఛ పట్ల సంస్థ యొక్క నిబద్ధత విద్యార్థులు విభిన్న దృక్కోణాలు, ఆలోచనలకు బహిర్గతమయ్యేలా నిర్ధారిస్తుంది, మేధో ఉత్సుకత అన్వేషణ యొక్క సంస్కృతిని ప్రోత్సహిస్తున్నదన్నారు. విద్యార్థులు విమర్శ నాత్మకంగా మరియు సృజనాత్మకం గా ఆలోచించేలా వారిని ప్రోత్స హిస్తారు. విద్యార్థులలో నాయక త్వం, జట్టు కృషి మరియు కమ్యూనికేషన్ వంటి అవసరమైన నైపుణ్యాలను అభివృద్ధి చేయడమే కళాశాలా యొక్క లక్ష్యమన్నారు. కళాశాల అందించు కోర్సులు- ఐఐటీ-జేఈఈ, నీట్, ఎన్డీఏ-డిఫెన్స్, సిఏ-ఫౌండే షన్, సివిల్స్-ఫౌండేషన్, వీఎఫ్ ఎక్స్, అనుభవ జ్ఞులైన లెక్చ రర్లతో విద్యా బోధన అందిస్తున్నామని అన్నారు. ఎన్డీఏ-డిఫెన్స్ విద్యార్థులకు మాజీ సైని కులతో శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఎన్డీఏ డిఫెన్స్ విద్యార్థుల శిక్షణ కోసం ప్రత్యేకమైన ఏర్పా ట్లు చేయడం జరిగిందన్నారు. ఆహ్లాదకరమైన వాతావ రణంలో కళాశాల ప్రాంగణం, అధునాతనమైన కంప్యూ టర్ ల్యాబ్, సైన్స్ ల్యాబ్, సౌకర్యం విద్యార్థులకు అందించడం జరిగిందన్నారు. విద్యతో పాటు శారీరక , మానసిక ఉల్లాసానికి ప్రతిరోజు క్రీడలు నిర్వహిస్తున్నామన్నారు.



డైరెక్టర్ వినోద్



యువతకు స్ఫూర్తినిచ్చిన 'నవతెలంగాణ'

నవతెలంగాణ -గజ్వేల్

సామాజిక, ఆర్థిక, పేదరిక, యువ చైతన్యంలో నవతెలంగాణ దినపత్రిక ఒక స్ఫూర్తిగా నిలిచిందని జాతీయ యువజన సంఘాల నాయకులు చెప్పుకోవడం కనిపిస్తుంది. గజ్వేల్ నియోజకవర్గంలో పాటు సిద్దిపేట జిల్లాలో ప్రజా సమస్యలు, యువత



నిరుద్యోగ సమస్యలపై స్పందిస్తున్న యువతను ప్రోత్సహించడంలో నవతెలంగాణ ముందుంటుంది. యువత తీసుకుంటున్న ప్రజా కార్యక్రమాలు ప్రోత్సహిస్తూ అనేక కథనాలు అందించిన ఘనత స్థానికంగా నవతెలంగాణ దినపత్రికకు ఉందని జాతీయ యువజన సంస్థలు భావిస్తున్నాయి. గ్రామీణ ప్రాంతం నుంచి జాతీయస్థాయిలో అనేక అంశాలపై యువకులు, యువత తీసుకుంటున్న ప్రత్యేక కార్యక్రమాలపై ఫోకస్ సంబంధించిన కథనాలు అందించి యువతకు నవతెలంగాణ దగ్గర అయిందని చెప్పాలి. ముఖ్యంగా కల్తీ వస్తువులు, మద్యపానంతో యువత తప్పుదారి పట్టకుండా అవగాహన సదస్సులు నిర్వహించిన యువజన సంఘాలకు అండగా నిలుస్తుంది నవతెలంగాణ దినపత్రిక. అంతేకాకుండా యువతి, మహిళలపై జరుగుతున్న అనేక లైంగిక వేధింపులపై యువజన సంఘాలు చేపట్టే కార్యక్రమాలను ప్రోత్సహిస్తుంది. యువత మత్తు నుంచి బయటకు రావాలని అనేక ఉద్యమాలను చేపట్టిన యువజన సంఘాలకు నవతెలంగాణ అండగా నిలబడ్డది. అంతేకాదు జిల్లాల విభజనలో భాగంగా గజ్వేల్ జిల్లా చేయాలని దాదాపు ఐదారేళ్లు గజ్వేల్ ప్రాంతంలో యువత పోరాటం చేస్తే నవతెలంగాణ ఎంతో ప్రోత్సహించిందని యువకులు ఇప్పటికి చర్చించుకోవడం కనిపిస్తుంది.

యువ చైతన్యంలో 'నవ' పాత్ర గొప్పది

జాతీయ యువజన సంఘాల ప్రధాన కార్యదర్శి దేశ బోయిన నర్సింహులు



ఉమ్మడి మెదక్ జిల్లాలో యువత చైతన్యంలో నవతెలంగాణ గొప్ప పాత్ర ఉంది. అనేక రాజకీయ, సామాజిక, ఆర్థిక,అక్షరాస్యత సమస్యలపై యువత ముందుకు వెళ్ళినప్పుడు నవతెలంగాణ తన కలంతో ప్రభుత్వాన్ని ప్రజాప్రతినిధులను కదిలించింది. ఇలా అనేక విషయాల్లో గొప్ప పాత్ర పోషించిన పత్రికగా పేరు ఉందని చెప్పాలి. గజ్వేల్ నియోజకవర్గంలోని సుమారు మూడు లక్షల ప్రజల అభిప్రాయాన్ని గజ్వేల్ జిల్లా కేంద్రం కావాలని బహాటంగా నవతెలంగాణ దినపత్రిక ప్రజలకు అందించిన కథనం ఇప్పటికీ గుర్తుందని చెప్పాలి. అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ విషయంలో చర్చించినప్పటికీ ఎదురైన కొన్ని సమస్యలతో గజ్వేల్ జిల్లాను వాయిదా వేశారు. అయినప్పటికీ భవిష్యత్తులో జిల్లా సాధనలో నవతెలంగాణ దినపత్రిక ప్రత్యేక పాత్ర పోషించాలని ఆశిస్తున్నా.





అధికారం, సంపద....

విశ్వవిద్యాలయ, వృత్తి విద్యల వరకు అన్ని స్థాయిల్లో నాణ్యత, నైపుణ్యాలను, సృజనాత్మకతను పెంచాల్సి ఉంది. ఉపాధ్యాయుల జీతాలు పెంచడం వల్ల విద్యార్థుల్లో లెర్నింగ్ స్కిల్ మెరుగుపడదు. టీచర్ల పనితీరు ఆధారంగా మూడు నుంచి ఐదు శాతం అదనపు చెల్లింపుల వల్ల ఎక్కువ ప్రయోజనం ఉంటుంది. ఎలాంటి షరతులు లేకుండా జీతాలు పెంచడం కంటే! ఇలా చేయడం చాలా మంచిది. అలాగే బాల్యం నుండే పౌష్టికాహార లోపంతో ఉండే పిల్లల సంఖ్య మరే దేశంతో పోల్చినా భారతదేశంలో ఎక్కువగానే ఉంది. మరోపక్క ప్రభుత్వ ఆసుపత్రిలో తగినంత మంది సిబ్బంది లేరు. సిబ్బంది తరుచు గైర్హాజరుతో 70 శాతం ప్రజలు ప్రైవేట్ ఆస్పత్రులను ఆశ్రయిస్తున్నారు. దీంతో వారి అత్తెసరు సంపద ఆవిరైపోతుంది. నాణ్యమైన సౌకర్యాలతో విద్య, వైద్యం ప్రభుత్వాలే ఉచితంగా అందరికీ అందించాలి. ప్రజలు ఆరోగ్యంగా ఉంటేనే ఆర్థిక పురోభివృద్ధిలో పాలు పంచుకుంటారు. ప్రభుత్వ నిర్వహణ పరంగా పారదర్శకత, విశ్వసనీయత ప్రజా ప్రయోజనాలే సత్య నిష్టగా అన్ని స్థాయిలోనూ మార్పు జరగాలి. రాష్ట్రాలు, కేంద్రం ఈ విషయంలో ఉమ్మడి నిర్ణయాలతో ముందుకు సాగాలి. నాటి స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల స్ఫూర్తితో ప్రజాస్వామ్య విలువలను పునరుద్ధరిస్తూ ప్రజాశ్రేయస్సే ధ్యేయంగా పాలన సాగాలి. వారికి ప్రజలే రక్షణ కవచంగా నిలుస్తారు.

– మేకిరి దామోదర్, సోషల్ ఎనలిస్ట్, ఫోన్:9573666650


స్వాతంత్ర్య దినోత్సవ మరియు
నవతెలంగాణ 9 వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
ఆగష్టు 15, 2024
2 లక్షల
రుణమాఫీ
అన్నదాతల బంధువై నిలిచిన
రైతు బాంధవుడు
తెలంగాణ రాష్ట్రముఖ్యమంత్రివర్యులు
గౌ॥ శ్రీ॥ ఎనుముల రేవంత్ రెడ్డి గారికి
హృదయ పూర్వక కృతజ్ఞాతలు...
గాధగోని చక్రధర్ గౌడ్
కాంగ్రెస్ పార్టీ నాయకులు

ప్రజల పక్షపాతి 'నవతెలంగాణ'



జి.సాయిలు, సీటీఐయూ జిల్లా కార్యదర్శి

ప్రజా పోరాటాలు, ఉద్యమాలకు బాసటగా నిలుస్తున్న నవతెలంగాణకు 9వ వార్షికోత్సవ శుభాకాంక్షలు. నిజాలను నిర్భయంగా రాస్తూ పాఠకుల చేత విశేష ఆదరణ పొందుతున్న నవతెలంగాణ మరింత అభివృద్ధి చెందాలి. కార్మిక వర్గం ఎదుర్కొనే సమస్యలకు అద్దం పట్టేలా స్టోరీలు, వార్తల్ని ప్రచురిస్తుంది. కార్మికులు నవతెలంగాణ పత్రిను నిత్యం చదవడం ద్వారానే రాజకీయ, ఆర్థిక అంశాలపై లోతైన అవగాహన పెంచుకుంటారు. మేధావులు, విద్యా వంతులు సైతం నవతెలంగాణ ఆర్టికల్స్‌ను చదువుతారు. ప్రజాశక్తి వారసత్వాన్ని పునికిపుచ్చుకుని ప్రత్యేక రాష్ట్రంలో ఆవిర్భవించిన 'నవతెలంగాణ' 9వ వార్షికోవత్సవం జరుపుకోవడం అభినందనీయం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ, కార్మికులు, రైతులు, కర్షకులు, పీడిత ప్రజలు చేసే పోరాటాలు, ఆందోళనలను బలపరుస్తూ ఉద్యమాలకు అండగా నిలుస్తుంది. సమాజ హితం కోసం పాటు పడుతున్న నవతెలంగాణ రాజ్యాంగం, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం నేను సైతం అంటూ అక్షర యుద్ధం చేస్తుంది. సంగారెడ్డి జిల్లాలో సంఘటిత, అసంఘటి రంగంలోని కార్మిక వర్గం పక్షాన వార్తలు, కథనాలు రాస్తూ చైతన్యం నింపుతోంది. పేజీలు, రంగులు, కంటెంట్ విషయంలో మరింత ప్రగతిని సాధిస్తూ ప్రజల ఆదరణ పొందేందుకు కృషి చేస్తున్న పాత్రికేయులు, సిబ్బందికి శుభాకాంక్షలు.

తెలంగాణ ఉద్యోగుల కేటాయింపు పట్ల హర్షం



నవతెలంగాణ-సంగారెడ్డి

ఆంధ్రప్రదేశ్‌లో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులను తెలంగాణకు కేటాయించడం పట్ల సీఎం రేవంత్ రెడ్డికి ఉద్యోగుల పక్షాన టీఎన్‌జీఓ జిల్లా అధ్యక్షులు ఎండి జావేద్ అలీ ధన్యవాదాలు తెలిపారు. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం 122 మంది ఉద్యోగులను సొంత గడ్డ తెలంగాణకు రిలీవ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేయడం పట్ల టీఎన్జీవో కేంద్ర సంఘం అధ్యక్షులు మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి ముజీబ్ హుస్సేనీలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. గత పదేళ్లుగా నిరీక్షించిన వారి కళ ఎట్టకేలకు నేరవేరిందన్నారు. రాష్ట్ర విభజన ప్రక్రియల్లో భాగంగా కమలానాథన్ కమిటీ సిఫార్సుల మేరకు తెలంగాణ ఉద్యోగులను ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించారన్నారు. అక్కడే ఏళ్లుగా పనిచేస్తూ నానా కష్టాలు, ఇబ్బందులు పడ్డారని తెలిపారు. వారిని సొంతగడ్డకు రప్పించేందుకు టీఎన్జీవో కేంద్ర సంఘం అలుపెరగని విధంగా కృషి చేసిందన్నారు.

అక్రమంగా రవాణా చేస్తున్న 8 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత



నవ తెలంగాణ-మద్దూరు

ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా తరలిస్తున్న 8 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు. మద్దూరు పోలీసులు. కలిసి బుధవారం పట్టుకున్నారు. ఈ సందర్భంగా వారు తెలిపిన వివరాల ప్రకారం వివరాలిలా ఉన్నాయి. యాదాద్రి భువనగిరి జిల్లాకు చెందిన రాజుపేట మండలం పుట్టగూడెంకు చెందిన మాలోత్ రాజేష్, గంజి అశోక్‌లు మహేంద్ర వాహనంలో ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా ప్రభుత్వ రేషన్ బియ్యంను అక్రమంగా తరలిస్తున్నారని నమ్మదగిన సమాచారం మేరకు తనిఖీలు చేపట్టి పట్టుకున్నారు. ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక పిడిఎస్ రైస్ అక్రమ రవాణా చేసినా, నిల్వ ఉంచినా చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జూదం, గ్యాంబ్లింగ్ చట్ట వ్యతిరేక కార్యక్రమాలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు గ్రామాలలో, పట్టణాలలో ఇసుక అక్రమ రవాణా చేసిన, పిడిఎస్ రైస్ అక్రమంగా దాచిపెట్టిన రవాణా గ్యాంబ్లింగ్, పేకాట, గుట్కాలు కలిగి ఉన్నా, రవాణా చేసినా, మరేదైనా చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిస్తే సిద్దిపేట టాస్క్ ఫోర్స్ అధికారుల నెంబర్లు 8712667445, 8712667446, 8712667447 లకు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ శంకరయ్య కానిస్టేబుల్ మహేందర్ రవి టాస్క్ ఫోర్స్ పోలీసులు ఉన్నారు

సీఎంఆర్ఎఫ్ పేదల పాలిట వరం



నవతెలంగాణ-మనోహరాబాద్

మెరుగైన వైద్యం కోసం కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్సలు చేయించుకుని ఆర్థికంగా ఇబ్బందులకు గురయ్యే పేదల పాలిట సీఎంఆర్ఎఫ్ ఒక వరం లాంటిదని బీజేపీ రాష్ట్ర నాయకులు భాషా బోయిన చంద్రశేఖర్ ముదిరాజ్ పేర్కొన్నారు. బుధవారం మండలంలోని కోనాయిపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ పెద్దమ్మ తల్లి దేవాలయం కడప ఎక్కించారు. అనంతరం ఆయన సిఎంఆర్ఎఫ్ లబ్ధిదారులు శ్యామలకు చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెరుగైన చికిత్స కోసం అధికంగా డబ్బులను ఖర్చు చేసి ఆర్థికంగా ఇబ్బందులు పడే ప్రతి ఒక్కరూ సీఎంఆర్ఎఫ్‌కు దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ముదిరాజ్ నాయకులు చెట్టి పొండు మన్నె గణేష్ రమేష్ రెడ్డి భాష బోయిన నర్సింగ్ ముదిరాజ్, పోతరాజు మల్లేష్ ముదిరాజ్ పాల్గొన్నారు.

ఆర్యవైశ్య భవన్ ఈసీ మెంబర్‌గా పుల్లూరి శశాంక్



నవతెలంగాణ-సిద్దిపేట

సిద్దిపేట ఆర్యవైశ్య భవన్‌కు ఎన్నుకున్న కమిటీలో ఈసీ మెంబర్‌గా నియమించినందుకు అధ్యక్షులు ఐత బాలరాజేశం, సెక్రెటరీ పోశెటి శ్రీకాంత్, కోశాధికారి గంప కృష్ణమూర్తి, ఉపాధ్యక్షులు కొత్తూరు అశోక్‌లకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు పుల్లూరి శశాంక్ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ఆర్యవైశ్య భవన్ అభివృద్ధికి నా శక్తి వంచన లేకుండా సహకరిస్తానని అన్నారు. ఏ కార్యక్రమానికైనా సహకరిస్తానని తెలిపారు. ఆర్యవైశ్య భవన్ ద్వారా జరిగే కార్యక్రమాలలో పాల్గొని విజయవంతం చేస్తానని అన్నారు. తనపై నమ్మకం ఉంచి ఈసీ మెంబర్‌గా నియమించడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.


ఉన్నత పాఠశాలలో టై, బెల్టులు పంపిణీ



నవతెలంగాణ -నంగునూరు

నంగునూరు మండలం గట్లమల్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మాజీ సర్పంచ్ తిప్పని రమేశ్ ఆర్థిక సహాయంతో విద్యార్థినీ విద్యార్థులకు బెల్ట్, ఐడీ కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రధానోపాధ్యాయులు రమేశ్ మాట్లాడుతూ దాతలు ఇచ్చిన సౌకర్యాలు వినియోగించుకొని క్రమశిక్షణతో కూడిన విద్యనభ్యసించి ఉన్నత శిఖరాలు అధిరోహించి పాఠశాలకు మంచి పేరు తేవాలని సూచించారు. దాతకు ధన్యవాదములు తెలియజేశారు.అనంతరం దాత మాజీ సర్పంచ్ రమేష్ మాట్లాడుతూ పిల్లలకు సేవ చేసే భాగ్యం కలిగినందుకు సంతోషిస్తూ, విద్యార్థులకు ఎల్లప్పుడూ తోడ్పాటు అందిస్తానని చెప్పారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు గాండ్ల రమేష్, మంగలారపు వెంకటేష్, మాటూరి మల్లేశ్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు డిక్షనరీలు అందజేత



నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినిలు పీ. అమ్ములు, కె.భార్గవిలకు బుధవారం హైదరాబాద్‌కు చెందిన అవయం చారిటబుల్ ట్రస్ట్ చే డిక్షనరీల తోపాటు కళాశాల మొత్తం విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు అందజేశారు. ఈ సందర్భంగా కళాశాలలో ప్రిన్సిపాల్ ఎస్. జ్యోతి అధ్యక్షతన జరిగిన సమావేశంలో అవయం ట్రస్ట్ ఫౌండర్ సురేష్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుకొనే విద్యార్థులకు ఉత్తమ ప్రతిభ కనబరుస్తే మరికొన్ని సహాయ సహకారాలతో పాటు నగదు బహుమతులను అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ఏ.వెంకటేశ్వర్లు, శ్రీదేవి, పర్శరాములు,విద్యాసాగర్, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

జన జాగరణోద్యమం



- క్విట్ ఇండియా స్ఫూర్తితో దేశాన్ని కాపాడుకుందాం
- బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రతిఘటన
- జిల్లా, మండల కేంద్రాల్లో ట్రేడ్ యూనియన్స్ నిరసనలు
- 14న అర్ధరాత్రి వరకు జన జాగరణ
- ఉమ్మడి మెదక్ జిల్లాల్లో సభల్లో పాల్గొన్న కార్మిక నేతలు



నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటిస్తూ జాయింట్ ప్లాట్‌ఫామ్ ఆఫ్ ట్రేడ్ యూనియన్స్ అండ్ సంయుక్త కిషాన్ మోర్చ జన జాగరణోద్యమం చేపట్టాయి. కార్పొరేట్ల ప్రయోజనాల కోసం దేశ స్వాతంత్ర్యాన్ని, స్వావలంబనను తాకట్టు పెడుతూ జాతీయ వనరులు, సంపదను లూఠీ చేస్తున్న పరిస్థితి నెలకొంది. స్వాతంత్ర్య కోసం సాగించిన క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో క్విట్ కార్పొరేట్ నినాదంతో పోరాటాల్సిన పరిస్థితి ఉంది. అందులో భాగంగా ఆగస్టు 9న క్విట్ ఇండియా డే సందర్భంగా ఉమ్మడి మెదక్ జిల్లాలో కార్మి సంఘాల ఆధ్వర్యంలో కేంద్రం ప్రవేశపెట్టిన రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక బడ్జెట్‌ను నిరసిస్తూ జిల్లా, మండల కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. బుధవారం సంగారెడ్డి, మెదక్, సిద్ధిపేట మూడు జిల్లాల్లో జన జాగరణ కార్యక్రమాలు చేశారు.

జన జాగరణ కార్యక్రమం

బీజేపీ అనుసరిస్తున్న కార్పొరేట్ అనుకూల, ప్రజా వ్యతిరేక విధానాల్ని ప్రతిఘటిస్తూ కార్మిక, రైతు సంఘాలు ఇచ్చిన పిలుపు మేరకు సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట జిల్లాల్లో బుధవారం జన జాగరణ సభలు కార్యక్రమాలు నిర్వహించారు. సీఐటీయూ, ఎఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ, రైతు, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పలు కేంద్రాల్లో జన జాగరణ కార్యక్రమాలు నిర్వహించారు. సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని నటరాజ్ థియేటర్ ఎటుద నిర్వహించిన జన జాగరణ కార్యక్రమంలో వందలాది మంది కార్మికులు పాల్గొన్నారు. సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బీరం మల్లేశం, జి.సాయిలు, సహాయ కార్యదర్శి ఎం.యాదగిరి మాట్లాడుతూ పదేళ్ల బీజేపీ పాలనలో దేశంలోని కార్పొరేట్లకు లాభాలు చేకూర్చే విధానాలు తప్ప పేదలను పట్టించుకోలేదన్నారు. నాలుగు లేబర్ కోడ్‌లు, విద్యుత్ సవరణ బిల్లు 2022ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. 73 షెడ్యూల్డ్ పరిశ్రమల జీవోలను సవరించి పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలను పెంచాలన్నారు. సంగారెడ్డి జిల్లాలోని అమీన్‌పూర్ సెంటర్లలో నిర్వహించిన జన జాగరణ కార్యక్రమాల్లో సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు కే.రాజయ్య, జిల్లా ఉపధ్యాక్షులు పాండురంగారెడ్డి మాట్లాడుతూ బీజేపీ మతోన్మాద విధానాలను కార్మిక లోకం తిప్పికొట్టాలని పిలుపు నిచ్చారు. 76 స్వాతంత్ర్య భారతంలో పేదల సంఖ్య గణనీయంగా పెరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కొద్ది మంది శతకోటీశ్వర్ల చేతుల్లో మాత్రం సంపద మరింత పోగుబడుతుందన్నారు. మెదక్ జిల్లా రామాయంపేటలో నిర్వహించిన జన జాగరణ సభలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యాక్షులు ఎ.మల్లేశం, జిల్లా ఉపాధ్యక్షులు బాలమణి మాట్లాడుతూ కార్మికులు ఐక్యంగా పోరాడితే తప్ప లేబర్ కోడ్‌ల అమలు ఆగిపోలేదన్నారు. కనీస వేతనాలు, ఇతర సమస్యల పరిష్కారం కోసం మరింత సమరశీలంగా ఉద్యమించాలని పిలుపు నిచ్చారు. సిద్ధిపేట కేంద్రంలో నిర్వహించిన జన జాగరణ కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి గోపాలస్వామి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి రాళ్లబండి శశిధర్, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు చొప్పరి రవి మాట్లాడుతూ కాంట్రాక్టు విధానాన్ని రద్దు చేయాలన్నారు. కార్మికులు, కర్షకులు, రైతుల కోసం కాకుండా మోడీ పాలనలో కార్పొరేట్ల కోసమే బడ్జెట్‌ను ప్రవేశ పెట్టారని పేర్కొన్నారు.

ప్రధాన డిమాండ్స్...

జన జాగరణోద్యమం సందర్భంగా ట్రేడ్ యూనియన్స్, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాలు కేంద్ర ప్రభుత్వం ముందు కొన్ని ప్రధానమైన డిమాండ్లను పెట్టాయి. కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక బడ్జెట్‌ను సవరించాలి. కార్పొరేట్ల ఆదాయంపై సంపద టాక్స్‌ను పెంచి విద్యా, ఆరోగ్యం, వ్యవసాయ రంగాలకే కేటాయించాలి. 4 లేబర్ కోడ్‌లు, విద్యుత్ సవరణ బిల్లు 2022ను రద్దు చేయాలి. 73 షెడ్యూల్డ్ పరిశ్రమల జీవలోన సవరించి పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలి. బొగ్గు బ్లాకులను వేలం వేయడాన్ని నిలిపివేయాలి. సింగరేణికి నేరుగా గనులు కేటాయించాలి. కనీస వేతనం రూ.26 వేలు, పెన్షన్ రూ.10 వేలు అందరికీ చెల్లించాలి. నేషనల్ మానిటైజేషన్ పైప్‌లైన్ పాలసీని రద్దు చేయాలి. కాంట్రాక్టు విధానం రద్దు చేసి కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలి. అందరికీ ఉద్యోగ భద్రత కల్పించాలి. అన్ని వ్యవసాయ ఉత్పతులకు మద్దతు ధరలు పెంచాలి. ప్రజా పంపిణీ వ్యవస్థను విస్తరించాలి.

దేశాన్ని తాకట్టు పెడుతున్న బీజేపీ సర్కార్

- స్వాతంత్ర్య ఫలాలు అందరికీ అందలేదు
- మతోన్మాదం పై పోరాడాలి
- జన జాగరణ సభలో సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు రాజయ్య



నవతెలంగాణ-అమీన్‌పూర్

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దేశాన్ని తాకట్టు పెడుతున్నదని సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు కే.రాజయ్య ఆరోపించారు. అఖిలభారత యూనియన్ పిలుపుమేరకు సీఐటీయూ ఆధ్వర్యంలో బీరంగూడ టెంపుల్ కమాన్ వద్ద జన జాగరణ సభను బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజయ్య, జిల్లా ఉపాధ్యక్షులు పి.పాండురంగారెడ్డిలు మాట్లాడుతూ.. స్వతంత్ర ఫలాలు దేశంలో ఉన్న ప్రజల ందరికీ అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. 76 ఏండ్ల స్వతంత్ర భారతంలో పేదల సంఖ్య గణనీయంగా పెరిగింద న్నారు. పేదలు మరింత పేదలుగా మారారని, ధనవంతులు శతకోటీశ్వర్లు అయ్యారన్నారు. ప్రపంచంలోనే అత్యంత కుబే రుల్లో భారతీయులు ఎదిగినప్పటికీ, పేదరికం కూడా అదే స్థాయిలో ఉందన్నారు. అందరికీ తిండి, బట్ట సౌకర్యాలు, ఉపాధి లేవన్నారు. విద్యా వైద్యం అందరికీ అందలేదన్నారు. దేశ ప్రజల కొనుగోలు శక్తి పడిపోతుందని, నిరుద్యోగం విపరీతంగా పెరుగుతున్నదన్నారు. ప్రయివేటీకరణ విధానాల వల్ల ప్రభుత్వ రంగం మొత్తం నిర్వీర్యమవు తున్నదన్నారు. మోడీ ప్రభుత్వం ప్రైవేటీకరణ విధానం అత్యంత వేగంగా అమలు చేస్తున్నదన్నారు. ధరలు విపరీతంగా పెరిగా యన్నారు. దేశంలో అవినీతి విపరీతంగా పెరుగుతున్నద న్నారు. మోడీ ప్రమాణస్వీకారం చేసిన తర్వాత దేశంలో మైనార్టీలపై దాడులు విపరీతంగా పెరిగాయన్నారు. మతో న్మాదాన్ని ఓడిస్తేనే దేశానికి భవిష్యత్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు జార్జ్, నాగేశ్వరరావు, పెంటయ్య, బంగారరాజు, శ్రీనివాస్, బీవీఆర్‌కె రాజు, రామకృష్ణ, మూర్తి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రేమించిన అమ్మాయి దూరమైందని యువకుడి ఆత్మహత్య


- కంచనపల్లిలో విషాధచాయలు



నవ తెలంగాణ- కౌడిపల్లి

ప్రేమించిన అమ్మాయి దూరమైందని మనస్తాపం చెంది ఓ యువకుడు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల పరిధిలోని కంచనపల్లి గ్రామంలో బుధవారం ఉదయం చోటుచేసుకుంది పోలీసులు, కుటుంబీకుల కథనం ప్రకారం గ్రామానికి చెందిన చౌదరిపేట మల్లేశం కుమారుడు చౌదరిపేట అంజనేయులు (22) పంజాబ్ రాష్ట్రంలో ప్రైవేటు ఉద్యోగం చేస్తున్నాడు. ఈ క్రమంలో మెదక్ జిల్లా చేగుంట మండలం వడియారం గ్రామానికి చెందిన ఓ యువతితో పరిచయమై ప్రేమగా మారింది గత మూడు నెలలుగా వీరి ప్రేమ వ్యవహారం కొనసాగింది. రెండు వారాల క్రితం ఇరువురు ఎవరికి చెప్పకుండా పెళ్లి చేసుకున్నారు. ప్రేమ పెళ్లి విషయం ఇరువురి ఇళ్లలో తెలవడంతో పరారయ్యారు. దీంతో వారం క్రితం కౌడిపల్లి పోలీస్ స్టేషన్‌కు రాగా ఇరు కుటుంబాల తల్లిదండ్రులు పెద్దల సమక్షంలో పంచాయతీ నిర్వహించారు. దీంతో అమ్మాయి తల్లిదండ్రుల వెంబడి వెళ్లిపోయింది. దీంతో తీవ్ర మనస్థాపానికి గురైన అంజనేయులు బుధవారం ఇంట్లో పొలం వద్దకు వెళ్లి వస్తానని చెప్పి వెళ్లి అక్కడే ఓ చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని పోస్టుమార్టం నిమిత్తం నర్సాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి మృతదేహాన్ని తరలించారు. మృతుడి తండ్రి మల్లేశం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రంజిత్ కుమార్ రెడ్డి తెలిపారు . ఒక్కగానొక్క కొడుకు చిన్న వయసులో మృతిచెందడంతో తల్లిదండ్రుల రోదనలు మిన్నంటాయి. దీంతో కంచనపల్లి గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

ఆర్థిక ఇబ్బందులతో రైతు ఆత్మహత్య



నవతెలంగాణ-వట్‌పల్లి

కూతర్ల వైద్యానికి చేసిన అప్పులు తీర్చలేక మనస్తాపంతో ఓ రైతు ఆత్మహత్య చేసుకు న్నాడు. ఈ ఘటన సంగారెడ్డి జిల్లా వట్‌పల్లి మండల పరిధిలోని పోతుల బొగుడ గ్రామంలో మంగళవారం సాయంత్రం జరిగింది. పోలీసులు, మృతుని కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. పోతుల బొగుడ గ్రామానికి చెందిన ఇంకోటి శ్రీను(40)కు 2013లో మమతతో వివాహం జరిగింది. వారికి ఇద్దరు అమ్మాయిలు కూడా జన్మించారు. ఆ పిల్లలు మూడు నుంచి నాలుగేండ్ల వరకు రాగానే అనారోగ్యానికి గురయ్యారు. దాంతో వారి వైద్య ఖర్చుల కోసం శ్రీను అప్పులు చేశాడు. ఎన్ని ఆసుపత్రుల చుట్టూ తిరిగినా.. వారి ఆరోగ్యం నయం కాలేదు. చేసిన అప్పులు పెరిగిపోవడం.. పిల్లలకు ఆరోగ్యం నయం కాకపోవడంతో అతడు తీవ్ర మనస్తాపానికి గురయ్యాడు. ఈ నేపథ్యంలో మంగళవారం రోజున పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు.కుటుంబ సభ్యులు వెంటనే ఆయన్ను జోగిపేట ఆసుపత్రికి తరలించారు. అక్కడినుంచి మెరుగైన వైద్యం కోసం సంగారెడ్డి ఆసుపత్రికి తీసుకెళ్లారు. చికిత్స పొందుతున్న అతడు.. పరిస్థితి విషమించి మృతి చెందాడు. మృతుడి భార్య మమత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ లక్ష్మణ్ తెలిపారు.

ప్రభుత్వ భూముల అన్యాక్రాంతంపై హైడ్రా సమగ్ర విచారణ

- అమీన్పూర్‌లో పర్యటించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్



నవతెలంగాణ-అమీన్‌పూర్

నగరానికి కూతవేటు దూరంలో ఉన్న అమీన్పూర్ పట్టణంలోని చెరువులు కుంటలు ప్రభుత్వ స్థలాలు అన్యాక్రాంతానికి గురవడంపై హైడ్రా అధికారులు కన్నెర్ర చేశారు. ఈ మేరకు బుధవారం అమీన్పూర్ పట్టణంలో హైడ్రా కమిషనర్ రంగనాథ్ కమిటీ సభ్యులతో కలిసి పర్యటించారు. చెరువులు, కుంటలు, పార్కులు అక్రమ నిర్మాణాలతో కబ్జాలకు గురికవడంపై సమగ్ర నివేదికను తయారుచేసి అందించాలని అమీన్పూర్ మున్సిపల్ అధికారులను హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఆదేశించారు. కబ్జాల వ్యవహారంపై లోతుగా విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకునేందుకు హైడ్రా రంగం సిద్ధం చేస్తోంది. అక్రమ నిర్మాణాలు కబ్జాల వ్యవహారం పైనే సమగ్ర విచారణ చేపట్టనుంది.

క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో జనజాగరణ

- సీపీఐ(ఎం) మెదక్ జిల్లా ఉపాధ్యక్షులు ఏ మల్లేశం



నవతెలంగాణ-రామాయంపేట

భారతదేశ సంపదను కార్పొరేట్ వ్యవస్థకు దారదత్తం చేస్తున్న మోడీ పరిపాలన విధానాలను నిరసిస్తూ, క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో జనజాగరణ కార్యక్రమం చేపట్టినట్లు సీపీఐ (ఎం) మెదక్ జిల్లా ఉపాధ్యక్షులు ఏ మల్లేశం తెలిపారు. బుధవారం రామాయంపేట పట్టణంలో సీఐటీయు ఆధ్వర్యంలో చేపట్టిన జనజాగరణ నిరసన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మల్లేశం మాట్లాడుతూ బ్రిటిష్ పాలనలో ఇండియా నుంచి సంపదను తమ దేశాలకు దోచుకెళ్లిన విధంగా, మోడీ ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీలకు భారతదేశ సంపదను దోచిపెడుతున్నారని ఆరోపించారు. దేశంలో ప్రజా వ్యతిరేక విధానాలు అమలు చేస్తున్నారని దుయ్యబట్టారు. అందుకు నల్ల చట్టాలను అమలు చేయడానికి ప్రయత్నిస్తున్నట్లుగా వివరించారు. ప్రజా వ్యతిరేక విధానాలను కప్పిపుచ్చుకోవడానికి మతోన్మాదాన్ని పెంచి పోషిస్తున్నారన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ ఆపాలని, కనీస వేతనం రూ.26 వేలు అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వ శాఖల్లో ఉన్న కాంట్రాక్ట్ అట్ సోర్సింగ్ ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేయాలన్నారు. అన్ని వర్గాల వారికి సమన్యాయం చేసే భారత రాజ్యాంగంలో నుంచి ఒక్కొక్క చట్టాన్ని తీసివేసే ప్రయత్నం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. బీజేపి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు తెలియజేసి, మేల్కొలిపేందుకు బుధవారం అర్ధరాత్రి 12 గంటల వరకు జన జాగరణ కార్యక్రమం చేయనున్నట్లుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షురాలు బాలమని, కార్మికులు పుష్ప, సుజాత, లక్ష్మీ సుశీల, దయాకర్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

విద్యార్థులకు ధ్యానంపై అవగాహనా సదస్సు

నవతెలంగాణ-సదాశివపేట

సదాశివపేట పట్టణంలోని భవిత జూనియర్ కళాశాలలో పిరమిడ్ మాస్టర్ బోధన్ సాయిలు ఆధ్వర్యంలో విద్యార్థులకు ధ్యానంపై బుధవారం అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో సాయిలు మాట్లాడుతూ.. విద్యార్థులు శ్వాసపై ధ్యాసతో ప్రతి రోజు గంటసేపు ధ్యానం చేస్తే.. ఏకాగ్రత, జ్ఞాపకశక్తి, మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. దాంతో సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందన్నారు. తద్వారా విద్యార్థులు తమ లక్ష్యాలను అవలీలగా సాధించవచ్చు అన్నారు. అలాగే విద్యా ర్థులందరూ సత్ప్రవర్తనతో, క్రమశిక్షణతో చదువుకోవాలన్నా రు. తల్లిదండ్రులను, విద్యాబుద్ధులు నేర్పిన గురువులను గౌరవించాలన్నారు. ఈ కార్యక్రమంలో భవిత జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కరస్పాండెంట్ బాలరాజు, డైరెక్టర్లు మధుకర్ రెడ్డి, రాజు, సదాశివపేట పట్టణ పిరమిడ్ మాస్టర్ బోయిని కృష్ణ, రాజు, కళాశాల అధ్యాపక బృందం విద్యార్థులు పాల్గొన్నారు.



సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన

- ఏఎస్ఐ సాదత్ మియా



నవతెలంగాణ-వెల్దుర్తి

సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఏఎస్ఐ సాదత్ మియా అన్నారు. బుధవారం మండల కేంద్రంలో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని వెల్దుర్తి ఏఎస్ఐ సాదత్ మియా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల ఉద్దేశించి మాట్లాడారు. ప్రజలు శాంతియుతంగా సామరస్య పూర్వకంగా ఒకరినొకరు ఆప్యాయతగా పలకరించుకొని జీవితాన్ని కొనసాగించుకోవాలని సూచించారు. వ్యక్తులు వ్యక్తిగత వివరాలు బ్యాంకింగ్ వివరాలు ఓటిపి ఎవరితో పంచుకోవద్దన్నారు. అపరిచిత వ్యక్తులతో సోషల్ మీడియాలో స్నేహం చేయరాదని సూచించారు. గూగుల్లో కస్టమర్ కేర్ నెంబర్ వెతక వద్దు ఆయా వెబ్సైట్లో మాత్రమే చూసుకోవాలని సూచించారు. బహుమతులు గెలుచుకున్నారని చెప్పి వచ్చే మెయిల్స్ గాని మెసేజ్ గాని ఎట్టి పరిస్థితుల్లో స్పందించ వద్దన్నారు. సైబర్ నేరానికి గురైనచో వెంటనే (1930) టీ హెల్ప్ లైన్ నెంబర్‌కు కాల్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెండర్ అధ్యక్షురాలు ముక్తాబాయ్ ప్రజలు పోలీస్ సిబ్బంది రామయ, తదితరులు పాల్గొన్నారు.

ఆర్ఆర్ఆక్ట్ ప్రకారం సీజ్ చేసిన రైస్ మిల్ వేలం

- రూ.10,51,01,116లను కైవసం చేసుకున్న విట్టల్ రెడ్డి



నవతెలంగాణ-కొల్చారం

మండలం వరిగంతం గ్రామంలోని శ్రీ సీతారామాంజనేయ రైస్ మిల్‌ను కొల్చారం తహసిల్దార్ కార్యాలయం లో బుధవారం వేలంపాట నిర్వహించారు. ఈ వేలంపాటలో సంగారెడ్డి జిల్లా పెద్దాపూర్ గ్రామానికి చెందిన విట్టల్ రెడ్డి రైస్‌మిల్‌ను దక్కించుకున్నట్లు తహశీల్దార్ గఫ్ఫార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సాపూర్ పట్టణానికి చెందిన పైడి శ్రీధర్ గుప్తా సివిల్ సప్లై డిపార్ట్మెంట్‌కు చెల్లించాల్సిన బకాయిల కింద శ్రీధర్ గుప్తకు చెందిన వ్యవసాయేతర భూములు, నూతనంగా నిర్మిస్తున్న రైస్ మిల్లును ఆర్ఆర్ ఆక్ట్ ప్రకారం సీజ్ చేయడం జరిగిందన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గతంలో వేలం వేయగా ఎవరు ముందుకు రాలేదన్నారు. మరో మారు సివిల్ సప్లై డిఎం హరికృష్ణ సమక్షంలో బుధవారం వేలంపాట నిర్వహించగా సుమారు ఐదు ఎకరాల భూమితో పాటు శ్రీ సీతారామాంజనేయ రైస్‌మిల్‌ను సంగారెడ్డి జిల్లా పెద్దాపూర్ గ్రామానికి చెందిన విట్టల్ రెడ్డి రూ.10,51,01,116 లకు దక్కించుకున్నారు. ఈ వేలంపాటలో ఒకే ఒక్కరు బిడ్ దాఖలు చేయడంతో అతనికే ఈ ఆస్తి సొంతమైనట్లు కొల్చారం తహశీల్దార్ మహమ్మద్ గఫ్ఫార్ మియా తెలిపారు. రెండు రోజుల్లో వేలం పాటలో 25శాతం అమౌంట్ ప్రభుత్వానికి జమ చేయాల్సి ఉంటుందని తహసిల్దార్ తెలిపారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్‌కు నివేదిక పంపనున్నట్లు తెలిపారు. ఈ వేలం పాటలో డిప్యూటీ తహశీల్దార్ నాగవర్ధన్, గిర్దవర్ ప్రభాకర్, పలువురు వ్యాపారస్తులు, సిబ్బంది పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సంగారెడ్డి
గురువారం | 15 ఆగష్టు 2024 | www.navatelangana.com

కలెక్టర్, ఎస్పీలకు జాతీయ జెండాను అందజేసిన పోస్టల్ అధికారులు



నవతెలంగాణ-సంగారెడ్డి

హర్ ఘర్ తిరంగా సందర్భంగా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు, జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్‌లకు వారి కార్యాలయాల్లో జాతీయ జెండాలను పోస్టల్ అధికారులు బుధవారం అందజేశారు. జాతీయ జెండాతో పాటు తెలంగాణ చీఫ్ పోస్ట్మాస్టర్ జనరల్ పీవీఎస్ రెడ్డి పంపిన 78వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలకు సంబంధి ంచిన ఉత్తరాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి హెడ్ పోస్ట్ ఆఫీస్ పోస్ట్మాస్టర్ పరమేశ్వర్, డిప్యూటీ పోస్ట్ మాస్టర్ శ్రీనివాస్ గౌడ్, ఎస్బిసిఓ ఇంచార్జ్ రమావత్ సురేష్, తపాలా సిబ్బంది కామేష్, రామకృష్ణ, భాస్కర్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

కవేలి ప్రాథమిక పాఠశాలలో డీఈఓ ఆకస్మిక తనిఖీలు



నవతెలంగాణ-కోహీర్

మండలంలోని కవేలి ప్రాథమిక పాఠశాలను జిల్లా విద్యాశాఖ అధికారి(డీఈఓ) వెంకటేశ్వర్లు బుధవారం అకస్మాకంగా సందర్శించారు. పాఠశాల అపరిశుభ్రంగా, వంటశాల చీకటిగా ఉన్నదని.. బాగు చేయాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు. పాఠశాల చుట్టూ ఉన్న పిచ్చి మొక్కలను తొలగించాలన్నారు. పదో తరగతిలో మంచి మార్కులు సాధించేలా విద్యార్థులు కష్టపడి చదవాలన్నారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి.. నిలువ ఉన్న గుడ్లను ఎట్టి పరిస్థితుల్లో విద్యార్థులకు ఇవ్వొద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యాధికారి శంకర్, ప్రధానోపాధ్యాయులు ఎలిజిబెత్ రాణి, దొండిరావు, సెక్రెటరీ ప్రశాంత్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సిస్టం ఉద్యోగాలకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-సంగారెడ్డి

రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ హైదరాబాద్ వారి ఆదేశాల ప్రకారం లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సిస్టం సంగారెడ్డి (ఎల్ఏడిసిఎస్ సంగారెడ్డి)లో పనిచేయడానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మెన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి జీ. భవాని చంద్ర తెలిపారు. అర్హత, ప్రతిభావంతులైన అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిర్ కౌన్సిల్-02 పోస్టులు, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ -02 పోస్టులకు ఈనెల 20 చివరి తేదీ అన్నారు. ఆఫీస్ అసిస్టెంట్ రెండు పోస్టులు, ఆఫీస్ ప్యూన్ రెండు పోస్టులకు ఈనెల 22 వరకు దరఖాస్తు చేసుకోవా లన్నా రు. పైన తెలిపిన పోస్టుల అర్హత, విద్యార్హత తదితర వివరాలు సంగారెడ్డి జిల్లా కోర్టు అఫీషియల్ వెబ్సైట్ https://Sangareddy.dcourts.go.in లో చూసుకొని దరఖాస్తులను చైర్మెన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయం జిల్లా కోర్టు భవన ప్రాంగణం, జిల్లాకు రిజిస్టర్ పోస్టు లేదా నేరుగా అయినా పంపాలన్నారు.

సీజనల్ వ్యాధుల నివారణకు పకడ్బందీ చర్యలు

- విద్యార్థులకు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు
- స్వచ్ఛదనం-పచ్చదనం నిరంతరం కొనసాగాలి
- ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ.శాంతికుమారి

నవతెలంగాణ-సంగారెడ్డి

వర్షాకాలంలో ప్రబలే సీజన్ వ్యాధులను నివారించేందుకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ.శాంతికుమారి సూచించారు. ప్రజారోగ్య పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ, వ్యాధులు ప్రబలకముందే క్షేత్రస్థాయిలో అన్ని చోట్ల ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని హితవు పలికారు. సీజనల్ వ్యాధుల నియంత్రణకు చేపట్టాల్సిన చర్యలు, పచ్చదనం - పరిశుభ్రత అంశాలపై సంబంధిత ఉన్నతాధికారులతో కలిసి సీ.ఎస్ బుధవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్ష జరిపారు. ఆయా జిల్లాల వారీగా మలేరియా, డెంగ్యూ, చికన్ గున్యా, విషజ్వరాల పరిస్థితి గురించి ఆరా తీశారు. రాష్ట్రంలో ఈ సీజన్లో ఇప్పటివరకు 3698 డెంగ్యూ కేసులు నమోదయ్యాయని తెలుపుతూ, వేగంగా విస్తరిస్తున్న13 జిల్లాలలో ఈ వ్యాధిని నియంత్రించేందుకు క్షేత్రస్థాయిలో విస్తృత చర్యలు చేప ట్టాలని ఆదేశించారు. వైద్యారోగ్య శాఖతో పాటు మున్సిపల్, పంచాయతీరాజ్ తదితర శాఖలు కూడా పరస్పర సమన్వయంతో పని చేస్తూ, సీజనల్ వ్యాధుల నివారణకు అంకిత భావంతో కృషి చేయాలని అన్నారు. ముఖ్యంగా సీజనల్ వ్యాధులు సోకకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రజలకు వివరిస్తూ, అవగాహన కల్పించాలని సూచించారు. పారిశుధ్య కార్యక్రమాలను క్రమం తప్పకుండా నిర్వహించాలని, ఓపెన్ ప్లాట్లు, జనావాసాల మధ్య ఎక్కడైనా నీరు నిల్వ ఉన్నట్లు గమనిస్తే ఆయిల్ బాల్స్ వేయాలని, గంబూషియా చేప పిల్లలను వదలాలని, పిచికారీ మందు వేయించాలని, దోమలు వ్యాప్తి చెందకుండా ఫాగింగ్ చేయిం చాలన్నారు. ప్రతీ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం పరిధిలో సీజనల్ వ్యాధుల నివారణకు సంబంధించిన మందులు అందుబాటులో ఉంచాలని, వ్యాధుల పరిస్థితిపై రోజువారీగా నివేదికలు తెప్పించుకుని నిశిత పర్యవేక్షణ జరపాలన్నారు. డెంగ్యూ కేసు నమోదైన ప్రాంతాలపై ప్రత్యేక దృష్టిని కేంద్రీ కరించి తక్షణమే నివారణ చర్యలు చేపట్టాలని, పరిస్థితిని ఉన్నతాధికారులకు తెలియజేయాలన్నారు. జిల్లా, రెవెన్యూ డివిజన్, పీహెచ్‌సీల స్థాయిలో రాపిడ్ రెస్పాన్స్ టీమ్‌లను ఏర్పాటు చేయాలని, ఎక్కడైనా సీజనల్ వ్యాధులు ప్రబలితే ఈ బృందాలు తక్షణమే స్పందించాలన్నారు. ప్రతి శుక్రవారం డ్రై డే నిర్వహించాలని, అన్ని నివాస గృహాలు, ప్రభుత్వ ప్రైవేట్ సంస్థలలో డ్రై డే చేపట్టి, నిలువ నీటినంతటిని బయట పారబోసి దోమలు వ్యాప్తి చెందకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కాగా, ఈ నెల 5 నుండి 9 వ తేదీ వరకు నిర్వహించిన స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమం ఎంతో సత్ఫలితాలు అందించిందని సీఎస్ అన్నారు. దీనిని నిరంతరం కొనసాగిస్తూ, పల్లెలు, పట్టణాల్లో పారిశుధ్య వ్యవస్థను మరింతగా మెరుగుపర్చేలా, పచ్చదనాన్ని పెంపొందించేలా చొరవ చూపాలన్నారు. ఇంటింటికి చెత్త సేకరణ కార్యక్రమాన్ని పకడ్బందీగా పర్యవేక్షిం చాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్సులో జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు, ట్రయినింగ్ కలెక్టర్ మనోజ్, జిల్లా పంచాయతీ అధికారి సాయిబాబా, జడ్పీసీఈఓ జానకి రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.





కేంద్ర మంత్రి రాందాస్ అతుల్వాల్‌ను సన్మానించిన కొండాపురం జగన్

నవతెలంగాణ-సంగారెడ్డి

కేంద్ర సామాజిక న్యాయ శాఖ (ఎస్సీ) సహాయ మంత్రి గౌరవ రాందాస్ అతుల్వాల్ బుధవారం హైదరాబాద్‌కు వచ్చిన సందర్భంగా తెలంగాణ అంబేద్కర్ సేవాసమితి రాష్ట్ర అధ్యక్షులు, బీజేపీ రాష్ట్ర నాయకులు కొండాపురం జగన్, అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు దుర్గా ప్రసాద్‌లు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దళితులపై జరుగుతున్న దాడులు, వేధింపులు, దళితులకు రావాల్సిన పరిహారాల గురించి కేంద్రమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. అందుకు మంత్రి స్పందిస్తూ.. దళితుల పక్షాన కేంద్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలు తీసుకుంటున్నదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా దళిత సంఘాల నాయకులు మన్నె యాదగిరి, సురేష్, పోతురాజు తరుణ్, రాజు తదితరులున్నారు.



మేదపల్లిలో డెంగ్యూ కేసు నమోదు

నవతెలంగాణ-ఝరాసంగం

మండల పరిధిలోని మేదపల్లి గ్రామంలో డెంగ్యూ కేసు నమోదైంది. మండల ప్రాథమిక ఆరోగ్య వైద్యాధికారి రమ్య తెలిపిన వివరాల ప్రకారం.. మేదపల్లి గ్రామానికి చెందిన ఈశ్వరయ్య గత నాలుగు రోజుల క్రితం జ్వరంతో బాధపడుతూ.. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. జ్వరానికి సంబంధించిన మాత్రలను ఇవ్వగా తగ్గకపోవడంతో రక్త పరీక్షలు నిర్వహించారు. ఈ క్రమంలో ఆయనకు డెంగ్యూ వ్యాధి నిర్ధారణ అయినట్లు చెప్పారు. ఈ సందర్భంగా ఎంపీడీవో సుధాకర్, మండల ప్రాథమిక ఆరోగ్య వైద్యాధికారి రమ్య గ్రామాన్ని సందర్శించి ఇంటి పరిసరాలపై తగు సూచనలు చేశారు. ఇంటి పరిసర ప్రాంతాల్లో నీరు నిల్వ ఉండకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని గ్రామస్తులకు సూచించారు. గ్రామంలో 25 మందికి పైగా పరీక్షలు నిర్వహించారు. అందులో అందరికీ నెగిటివ్‌గా నిర్ధారణ అయిందన్నారు. వారి వెంట ఏపీవో రాజ్ కుమార్, పంచాయతీ కార్యదర్శి కాంచన రాథోడ్, అంగన్వాడి టీచర్లు, ఆశ వర్కర్లు ఉన్నారు.

బదిలీలు చేపట్టాలని ఉపాధ్యాయుల నిరసన



నవతెలంగాణ-మునిపల్లి

తెలంగాణ మోడల్ స్కూల్ బదిలీలు చేయాలని.. 010 పద్దు ఖాతా నుంచి ప్రతినెలా ఒకటో తారీకు జీతాలు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ మండల కేంద్రమైన మునిపల్లి మోడల్ స్కూల్ ఎదుట ఆ పాఠశాల ఉపాధ్యాయులు బుధవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వ ,జిల్లా పరిషత్ ఉపాధ్యాయులందరికీ ట్రాన్సుర్స్, ప్రమోషన్స్ ఇచ్చి కేవలం మోడల్ స్కూలు ఉపాధ్యాయులని పట్టించుకోకపోవడం దుర్మార్గమని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి ట్రాన్సుర్ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సునీల్, రవి, నరేష్, మంగోత్, నర్సింగరావు, ఉష, ఆశలత, రమాదేవి, వాజిద, మహేష్, విజయ పాల్గొన్నారు.

మంజీరా అభయారణ్యానికి రాం సార్ గుర్తింపు కోసం ప్రతిపాదనలు

- మంజీరా అభయారణ్యాన్ని సందర్శించిన ఐఏఎస్ అధికారుల బృందం

నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి జిల్లా మంజీరా బ్యారేజ్ సమీపంలో ఉన్న మంజీర అభయారణ్యానికి రాం సార్ గుర్తింపు కోసం ప్రతిపాదనలు పంపినట్ల స్టేట్ విట్ ల్యాండ్ అథారిటీ మెంబర్ సెక్రెటరీ, సీనియర్ ఐఏఎస్ అధికారి ప్రశాంతి తెలిపారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన సౌభాగ్యత మిషన్ కార్యక్రమంలో భాగంగా మినిస్ట్రీ ఆఫ్ ఎన్విరాన్మెంట్ ఫారెస్ట్ అండ్ క్లైమేట్ చేంజ్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో హైదరాబాదులో నిర్వహించిన రెండ్రోజుల వర్క్‌షాప్‌లో భాగంగా స్టడీ టూర్ మినిస్ట్రీ ఆఫ్ ఎన్విరాన్మెంట్ ఫారెస్ట్ అండ్ క్లైమేట్ చేంజ్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఐఏఎస్ అధికారుల బృందం సీనియర్ ఐఏఎస్ అధికారిణి ప్రశాంతి ఆధ్వర్యంలో మంజీరా బ్యారేజ్ సమీపంలోని, మంజీరా అభయారణ్యాన్ని సందర్శించారు. బయోడైవర్సిటీ కార్యక్రమాలలో భాగంగా మంజీరా అభయారణ్యాన్ని ప్రాంసర్ గుర్తింపు కోసం ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. మంజీరా అభయారణ్యం మంజీరా నదిలో మొత్తం తొమ్మిది దీవులతో 550 ఎకరాల్లో విస్తరించి ఉన్నట్లు చెప్పారు. ఎన్నో రకాల పక్షులు సుమారు 300 రకాల పక్షులు, 160 రకాల ఇతర జీవులు, ఈ దీవులలో నివసిస్తున్నట్లు అధికారులు గుర్తించినట్లు తెలిపారు. ఎన్నో అరుదైన జాతుల పక్షులు సైతం, మంజీరా అభయారణ్యం వైల్డ్ లైఫ్ శాంక్చురిలో ఎన్నో రకాల జీవ వైరుధ్యాల జీవులు ఉన్నట్లు తెలిపారు.



జిల్లా కలెక్టర్ క్రాంతివల్లూరు మాట్లాడుతూ.. ప్రతీయేడు వర్షాకాలం, శీతాకాలం, వేసవికాలంలో ఆయా సీజన్లకు అనుగుణంగా వివిధ రకాల వలస పక్షులు మంజీరా నది మధ్యలో ఉన్న, ఈ తొమ్మిది దీవులకు వలస వస్తున్నట్లు తెలిపారు. రాం సార్ గుర్తింపు వల్ల మంజీరా అభయారణ్యం ప్రపంచ స్థాయి గుర్తింపు లభిస్తుందన్నారు. ఇందుకోసం అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా బోటుపై ఐఏఎస్ అధికారుల బృందం మంజీరా అభయారణ్యంలోని 9 దీవుల సముదాయంలో విస్తరించి ఉన్న వైల్డ్ లైఫ్ శాంక్చురి ని సందర్శించారు.అంతకు ముందు ఏర్పాటు చేసిన ఫోటో ప్రదర్శనను కేంద్ర బృంద సభ్యులు తిలకించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర బృంద సభ్యులు కీర్తి మాన వస్తీ, కల్వైరసన్, డాక్టర్ జాన్సె మాత్యు, వికాస్ చంద్ర గుప్త, శ్రీకాంత్, డాక్టర్ మనోజ్, చంద్రం సింగ్, రాంబాబు , సంబంధిత బృందం సభ్యులు, జిల్లా ఫారెస్ట్ అధికారి శ్రీధర్, అధికారులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



రహదారిపై మురుగు నీటి నిల్వ

తీవ్ర ఇబ్బందులు పడుతున్న స్థానికులు

నవతెలంగాణ-చౌటకూర్

మండలంలోని వెండికోల్ గ్రామంలో మురుగు నీరు రోడ్లపై నిలుస్తుండడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అంతేకాకుండా గత ఎనిమిది నెలల నుంచి మిషన్ భగీరథ నీళ్లు లీకేజీ అయి.. మురిగి నీటిలో కలుస్తున్నది. దాంతో తాగునీటి కొరత కూడా ఏర్పడింది. అదేవిధంగా మురుగునీరు మొత్తం రోడ్డుపై నిలస్తుండడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోడ్లపై మోకాలు లోతు గుంతలు ఏర్పడడంతో వాహనదారులు నానా అవస్థలు పడుతున్నారు. అంతేకాకుండా మురుగు నీటి వల్ల ప్రజలు అనారోగ్యాల బారిన కూడా పడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చొరవ చూపి సమస్యను పరిష్కరించాలని కోరారు.

చిన్నారి కిడ్నీలో రాళ్ళ తొలగింపు

జహీరాబాద్‌లో అరుదైన చికిత్స



నవతెలంగాణ-జహీరాబాద్

ఐదేండ్ల వయసున్న ఓ చిన్నారి కిడ్నీలో ఏర్పడిన రాళ్లను అరుదైన ఆపరేషన్ ద్వారా వైద్యులు తొలగించారు. ఈ అరుదైన చికిత్స జహీరాబాద్‌లో పట్టణంలోని ఆర్ త్రి ఆసుపత్రిలో జరిగింది. పూర్తి వివరాల్లోకి వెళ్తే.. జహీరాబాద్ పట్టణానికి చెందిన 5 ఏండ్ల హేజెల్ అనే చిన్నారికి కిడ్నీలో రాళ్లు ఏర్పడి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటోంది. ఏకంగా 9 ఎంఎం సైజులో రాయి ఉండటం.. ఆ రాయిని తొలగించాలంటే కిడ్నీ ఓపెన్ సర్జరీ చేయాల్సి ఉంటుంది. అయితే ఐదేండ్ల చిన్నారికి ఓపెన్ సర్జరీ చేయడం కొంత కష్టమైన విషయం. ఈ పరిస్థితుల్లో జహీరాబాద్ పట్టణంలో ఇటీవల నెలకొల్పిన ఎస్ 3 ఆస్పత్రిలో యూరాలజిస్ట్ డాక్టర్ వినోద్ సమక్షంలో లేజర్ చికిత్స నిర్వహించారు. రాళ్ళను చిన్న, చిన్న ముక్కలుగా పగులగొట్టి, పొడిగా మార్చి తొలగించారు. చిన్నారికి ఎలాంటి ఇబ్బందులు ఏర్పడకుండా ఈ లేజర్ ఆపరేషన్‌ను విజయవంతంగా పూర్తి చేశారు. అయితే లేజర్ చికిత్స కొంత ఆర్థికంగా ఎక్కువ ఖర్చు అయినా, చికిత్స అనంతరం ఏలాంటి ఇన్ఫెక్షన్‌లు, సైడ్ ఎఫెక్ట్‌లు ఉండకపోవడం ప్రత్యేకమని అస్పత్రి వర్గాలు తెలిపాయి. ప్రస్తుతం ఆ చిన్నారి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉంది. ఆస్పత్రిలో చికిత్సను అందిస్తున్నామని, చికిత్స నిర్వహించిన 24గంటల్లోనే డిశ్చార్జ్ చేస్తామని వారు తెలిపారు. హైదరాబాద్ లాంటి మహానగరాల్లో అత్యంత వ్యయంతో అందించే సూపర్ స్పెషలిటీ చికిత్సలను జహీరాబాద్ పట్టణంలోని తమ అస్పత్రిలోనే అందరికి అందుబాటులో ఉండే విధంగా అందిస్తున్నామని అస్పత్రి యాజమాన్యం డాక్టర్ రాజశేఖర్ షెడంకర్, డాక్టర్ సురేష్ వాగ్ మోరే,డాక్టర్ జోసెఫ్ స్టాలిన్ లు తెలిపారు.

ఎవరికీ నష్టం వాటిల్లకుండా రహదారి విస్తరణ పనులు

- రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ చీఫ్ ఇంజనీర్ గణపతి రెడ్డి
- ఎమ్మెల్యేతో కలిసి పటాన్‌చెరులో పర్యటన

నవతెలంగాణ-పటాన్‌చెరు

పటాన్‌చెరు పట్టణంలో వ్యాపారస్తులకు, స్థానికులకు నష్టం వాటిల్లకుండా జాతీయ రహదారి విస్తరణ పనులు చేపడతామని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ చీఫ్ ఇంజనీర్ గణపతి రెడ్డి తెలిపారు. పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డితో కలిసి ఆయన పట్టణంలో పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజాప్రతినిధులు, పట్టణ పెద్దలు, అధికారతో కలిసి రహదారులు మరియు భవనాల శాఖ అతిథి గృహంలో బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. మియాపూర్ నుంచి పటాన్‌చెరు వరకు చేపడుతున్న ఆరు వరసల జాతీయ రహదారి విస్తరణ పనులు ఇప్పటికే ప్రారంభమయ్యాయని అధికారులు తెలిపారు. ఈ నేపథ్యంలో విస్తరణ మూలంగా పటాన్‌చెరు పట్టణంలో వ్యాపార సమస్యలకు తీవ్ర నష్టం వాటిల్లు తుందని ఎమ్మెల్యే ఇటీవల తమ దృష్టికి తీసుకుని రావడంతో క్షేత్రస్థాయిలో పర్యటించినట్టు చెప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి మాట్లాడుతూ.. రహదారి విస్తరణ మూలంగా వ్యాపారస్తులకు, స్థానికులకు నష్టం కలగకుండా ఫ్లై ఓవర్ నిర్మించాలని కోరారు. సానుకూలంగా స్పందించిన అధికారులు త్వరలోనే ఇందుకు సంబంధించి నిర్ణయం తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ, పటాన్‌చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మాజీ కార్పొరేటర్ సపాన దేవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, ఆర్ అండ్ బి అధికారులు, జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ సురేష్, నాయకులు దశరథ్ రెడ్డి, అఫ్జల్, తదితరులు పాల్గొన్నారు.





పత్తి సాగులో క్షేత్రస్థాయి సందర్శన

నవతెలంగాణ-చౌటకూర్

మండల కేంద్రంలో సాగు చేసిన పత్తిసాగును ఏరువాక కేంద్రం, సంగుపేట వారి ఆధ్వర్యంలో బుధవారం క్షేత్రస్థాయి పరిశీలన చేశారు. అందులో భాగంగా పత్తిలో రసం పీల్చే పురుగుల నివారణ కొరకు జిగురు, అట్టలు, గులాబీ రంగు పురుగు నివారణకు లింగాకర్షణ బుట్టలు అమర్చారు. పత్తి, కంది, మినుము, మొక్కజొన్న, సోయాబీన్ పంటలను నేరుగా సందర్శించి.. ఆ పంటల్లో వచ్చే చీడపీడలు మరియు వాటి నివారణా చర్యలను ఏరువాక కేంద్రం సంచాలకులు వివరించారు.ఈ కార్యక్రమంలో ఏరువాక కేంద్రం సంచాలకులు కే.రాహుల్ విశ్వకర్మ, శాస్త్రవేత్త సరిత, సంగారెడ్డి జిల్లా దేశీ ప్రోగ్రామ్‌కు సంబంధించిన డీలర్స్, రైతులు, గ్రామస్తులు జాఫర్, మల్లికార్జున గౌడ్, బుచ్చగౌడ్, జైపాల్ రెడ్డి, మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

వికలాంగుల హక్కుల పరిరక్షణకు కృషి చేయాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

వికలాంగుల హక్కుల పరిరక్షణ కోసం 'వికలాంగుల వాయిస్' మాస పత్రిక కృషి చేయాలని సెయింట్ అంథోనిస్ విద్యాసంస్థల చైర్మెన్ ఈ.అంథోనీరెడ్డి అన్నారు. పోతిరెడ్డిపల్లిలోని సెయింట్ అంథోనీస్ హైస్కూల్ ఆవరణలో 'వికలాంగుల వాయిస్' దశాబ్ది ఉత్సవాల ప్రత్యేక సంచికను వికలాంగుల వాయిస్ మాస పత్రిక ఎడిటర్ యం. అడివయ్య, ఎన్పీఆర్డీ సంగారెడ్డి జిల్లా గౌరవ అధ్యక్షులు ఏ. మాణిక్‌లతో కలిసిఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అంథోనీరెడ్డి మాట్లాడుతూ.. వికలాంగులు అంటేనే సమాజంలో చిన్న చూపు, వివక్షత కొనసాగుతున్నదని.. వికలాంగులను సాటి మనుషులుగా గుర్తించినప్పుడే సమాజం ముందుకు సాగుతుందన్నారు. అంగవైకల్యం శరీరానికే తప్పా.. ప్రతిభకు కాదన్నారు. విద్యా ఉద్యోగాల్లో వికలాంగులు చూపిస్తున్న ప్రతిభ సకలాంగులకు ఆదర్శప్రాయమన్నారు. వికలాంగుల్లో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీయాలన్నారు. అవకాశాలు కల్పిస్తే వికలాంగులు ఏదైనా సాధిస్తారన్నారు. వికలాంగులు ఎన్ని ఆటంకాలు ఎదురైనా చదువుకోవాలని, చదువే సమాజంలో గుర్తింపు, గౌరవం తెస్తుందన్నారు. అభివృద్ధి చెందిన దేశాల్లో వికలాంగులకు అనేక సౌకర్యాలను ప్రభుత్వాలు కల్పిస్తున్నాయని, మన దేశంలో కూడా అలాంటి సౌకర్యాలు కల్పించాలని కోరారు. వికలాంగులు చదువు కునేందుకు అనుకూలమైన పరిస్థితులు కల్పించాలన్నారు. వికలాంగులు వారి పిల్లలను చదివిం చాలన్నారు. ప్రభుత్వాలు అందిస్తున్న ప్రభుత్వ పథకాలను వికలాంగులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గత 10 ఏండ్ల నుంచి వికలాంగుల కోసం ప్రత్యేకంగా మాస పత్రి క నడపడనికి ఎన్పీఆర్డీ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు.

వనమహోత్సవంలో ఈత చెట్ల నాటిన ఎక్సైజ్ సీఐ



నవతెలంగాణ-హత్నూర

షేర్‌ఖాన్‌పల్లిలో మాజీ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో చేపట్టిన వనమహోత్సవ కార్యక్రమంలో బుధవారం ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో ఈత మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఆశన్న గౌడ్, జోగిపేట్ ఎక్సైజ్ సర్కిల్ సీఐ సాగర్‌రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న సహకారంతో కల్లుగీత కార్మికులు గౌడ సోదరులు ఈత తాటి వనాలను పెంచాలని రాబోయే రోజుల్లో యువతకు ఉపాధి కల్పించేందుకు ఈ యొక్క కార్యక్రమం ఎంతో తోడ్పాటునిస్తుంద న్నారు.ప్రతి గౌడ సోదరుడు తమ పరిధిలో 50 ఈత మొక్కలకు తగ్గకుండా నాటాలని వారు పిలుపునిచ్చారు. ఈత చెట్లు పెంచాలనుకునే ఆసక్తిగల గౌడ సోదరులు తమ ఎక్సైజ్ శాఖను సంప్రదిస్తే ఉచితంగా ఈత మొక్కలు పంపి జీ చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్సై సందీప్ రెడ్డి, సిబ్బంది కృష్ణ, యూసుఫ్, కల్లుగీత కార్మిక సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జంగన్న గౌడ్ జిల్లా ప్రధాన కార్య దర్శి రమేష్ గౌడ్, సంగారెడ్డి మండలాధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, హత్నూర మండల కన్వీనర్ రవిగౌడ్, నాయకులు పాల్గొన్నారు.



రెండు లక్షల రైతు రుణమాఫీ హర్షణీయం



నవతెలంగాణ-సదాశివపేట

ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం రెండు లక్షల రుణమాఫీ చేయడం హర్షణీయమని పార్టీ మండల ఉపాధ్యక్షుడు దస్తూరి విఠల్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇచ్చిన హామీలన్నింటినీ కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేస్తుందన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు మోసపూరిత వాగ్దానాలు ఇచ్చి నట్టేట ముంచిందని ఆరోపించారు. రైతులు, నిరుద్యోగులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు.

రేపు పోచమ్మ ఆలయ చీరలు వేలం

నవతెలంగాణ-మనూర్

మండలంలోని బోరంచ నల్ల పోచమ్మ ఆలయ చీరలు రేపు(శుక్రవారం) ఉదయం 11 గంటలకు వేలం వేయనున్నట్టు కార్యనిర్వాహణ అధికారి శివారుద్రప్ప తెలిపారు. ఆలయానికి వచ్చిన భక్తులు అమ్మ వారికి మొక్కుల రూపంలో చెల్లించుకున్న చీరలను ప్రతీయేడు వేలం వేస్తారు. అందులో భాగంగా ఈయేడు కూడా బహిరంగ వేలం వేస్తున్నట్టు తెలిపారు. ఆసక్తి గలవారు వేలం పాటలో పాల్గొనవచ్చు అని సూచించారు.

మాదకద్రవ్యాలను నిర్మూలిద్దాం..

నవతెలంగాణ-కొండాపూర్

మాదకద్రవ్యాలను పూర్తిగా నిర్మూలిద్దాం అని.. అందులో ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలని కొండాపూర్ ఎస్ఐ హరిశంకర్ గౌడ్ పిలుపునిచ్చారు. మాదకద్రవ్యాల నిర్మూలన కోసం డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో ముద్రించిన పోస్టర్‌ను బుధవారం రోజున ఎస్ఐ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యువతను చైతన్య పరచడం కోసం.. మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా డీవైఎఫ్ఐ యువజన సంఘం నిర్వహిస్తున్న ప్రచార క్యాంపెయిన్‌లో తాను కూడా పాల్గొనడం సంతోషంగా ఉన్నదన్నారు. గంజాయి నిర్మూలించడం, అరికట్టడం కోసం మండలంలో పోలీసులు నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. ప్రజలు కూడా ఇలాంటి కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ కొండాపూర్ మండల కార్యదర్శి పాషా, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు రాజయ్య, సీఐటీయూ నాయకులు బాబురావు, పోలీసు సిబ్బంది, డీవైఎఫ్ఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ఉద్యోగులను తెలంగాణకు కేటాయించడం పట్ల హర్షం



నవతెలంగాణ-సంగారెడ్డి

ఆంధ్రప్రదేశ్‌లో వివిధ శాఖల్లో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులను తెలంగాణకు కేటాయించడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేకంగా ఉద్యోగులందరి పక్షాన సంగారెడ్డి జిల్లా టీఎన్జీవోస్ అధ్యక్షులు ఎండి. జావేద్ అలీ ధన్యవాదాలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 122 మంది ఉద్యోగు లను సొంతగడ్డ తెలంగాణకు రిలీవ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేయడం పట్ల టీఎన్జీవో కేంద్ర సంఘం అధ్యక్షులు మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి ముజీబ్ హుస్సేనీలకు టీఎన్జీవో సంగారెడ్డి జిల్లా పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర విభజన ప్రక్రియల్లో భాగంగా కమలా నాథన్ కమిటీ సిఫార్సుల మేరకు తెలంగాణ ఉద్యోగులను ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించారన్నారు. అక్కడే ఏళ్లుగా పనిచేస్తూ నానా కష్టాలు, ఇబ్బం దు లు పడ్డారన్నారు. వారిని సొంతగడ్డకు రప్పి ంచేందుకు టీఎన్జీవో కేంద్ర సంఘం అలు పెరగని విధంగా కృషిచేసిందన్నారు. ఇటీ వలే టీఎన్జీవో కేంద్ర సంఘం అధ్యక్షుడు మా రం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి ముజీబ్ హుస్సేనీ సారధ్యంలో నాయకులు ఏపీకి వెళ్లి అక్కడి సీఎస్, ఇతర ఉన్నతాధికారులను కలిసి ఈ విషయం గురిం చి చర్చించారన్నారు. వారిపై ఒత్తిడీ తీసుకురావడంతో ఎట్టకేలకు ఏపీ ప్రభుత్వం సానుకూలంగా స్పందించి తెలంగాణ ఉద్యోగులను సొంత రాష్ట్రానికి పంపిస్తూ ఉత్తర్వులు విడుదల చేసిందన్నారు.

హర్ ఘర్ తిరంగా జెండా ర్యాలీ



నవతెలంగాణ-జోగిపేట

జోగిపేట పట్టణంలో బీజేపీ ఆధ్వర్యంలో బుధవారం హర్ ఘర్ తిరంగా జెండా ర్యాలీ నిర్వహించారు. పట్టణ ంలోని ప్రధాన రహదారి గుండా నాయకులు, విద్యార్థులు జెండా ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు ఆర్. ప్రభాకర్ గౌడ్ మాట్లాడుతూ.. దేశం కోసం ప్రాణ త్యాగాలు చేసిన వారిని స్మరించుకోవడం కోసం ప్రధానమంత్రి మోడీ ఈ కార్యక్రమానికి పిలుపునిచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రభాత్, జగన్నాథం, గాజుల నవీన్, సతీష్, గోపాల్‌రావు, రాములు, వెంకటేశం, అనిల్ కుమార్, నర్సింలు, భూమయ్య, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడులు ఆపాలి



నవతెలంగాణ-కల్హేర్

బంగ్లాదేశ్ లో హిందువులపై దాడులను నిరసిస్తూ మండల కేంద్రమైన నిజాంపేటలో దుకాణాలు, షాపులను బుధవారం స్వచ్ఛందంగా బంద్‌చేసి బస్టాండ్ కూడలిలో గ్రామస్తులు మానవ హారం చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామంలోని పురవీధులలో తిరుగుతూ.. బంగ్లాదేశ్‌లో జరుగుతున్న నిరసన సెగల్లో హిందూ దేవాలయాలపై హిందువులపై జరుగుతున్న దాడులను వెంటనే ఆపాలని నినాదాలు చేశారు.

దొంగతనానికి పాల్పడ్డ వ్యక్తి అరెస్టు

నవతెలంగాణ-రామాయంపేట



దొంగతనానికి పాల్పడ్డ వ్యక్తిని రామాయంపేట పోలీసులు అరెస్టు చేశారు. రామాయంపేట సీఐ వెంకట్ రాజాగౌడ్ కథనం ప్రకారం పట్టణానికి చెందిన చంద్రపు అనసూయ అనే మహిళ ఇంట్లో ఒంటరిగా ఉన్న సమయంలో ఈనెల 12న పట్టణానికి చెందిన దొమ్మాట శివకృష్ణ అనే వ్యక్తి, ఇంట్లోకి చొరబడి అనసూయ మెడలో ఉన్న నాలుగు తులాల బంగారు పుస్తెలతాడు ఎత్తుకెళ్లాడు. బాధితుల ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేసిన పోలీసులు బుధవారం నమ్మదగిన సమాచారం మేరకు. నిందితుడు శివకృష్ణను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.



కల్వకుంటలో సీసీ కెమెరాల ఏర్పాటుకై అవగాహన

నవతెలంగాణ-నిజాంపేట



మండల పరిధిలోని కల్వకుంట గ్రామంలో బుధవారం స్థానిక ఎస్సై శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటుకై గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకున్నట్లయితే అసాంఘిక కార్యక్రమాలకు చెక్ పెట్టవచ్చున్నారు. ఒక్కో సిసి కెమెరా 100 పోలీసులతో సమానమని గ్రామంలో గ్రామస్తులందరూసీసీ కెమెరాల ఏర్పాటుకై సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐజయపాల్ రెడ్డి పోలీస్ సిబ్బంది నరహరి,సాయిబాబా నవీన్,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

కార్యదర్శి మాకొద్దు

నవతెలంగాణ-టేక్మాల్



విధులపై నిర్లక్ష్యం వహిస్తూ పారిశుద్ధాన్ని గాలికి వదిలేసిన పంచాయతీ కార్యదర్శి మాకు వద్దు అని గిరిజనులు ఎంపిడివోకు మొరపెట్టుకున్నారు. టేక్మాల్ మండలంలోని సర్మన్ కుంట తండా గ్రామపంచాయతీ కార్యదర్శి మహమ్మద్ రషీద్‌ను బదిలీ చేయాలని గ్రామస్తులు ఎంపీడీవో రియాజ్ దీన్‌కు బుధవారం వినతి పత్రం సమర్పించారు. గ్రామంలో పారిశుధ్యం సరిగా లేకపోవడం దోమలు, ఈగలు స్వైర విహారం చేస్తూ ప్రజలు రోగాల బారిన పడుతున్నా పంచాయతీ కార్యదర్శి పట్టించుకోవడంలేదని ఆరోపించారు. విధులకు సక్రమంగా రాకపోవడం ప్రభుత్వం ఆదేశించినప్పటికీ గ్రామంలో పారిశుధ్య పనులు చేయడం లేదని గ్రామస్తులు మండిపడ్డారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పంచాయతీ కార్యదర్శిపై చర్య తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

రాగి ఆకుపై భారతమాత చిత్రం

నవతెలంగాణ-మనోహరాబాద్





స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మనోహరాబాద్ జెడ్‌పిహెచ్‌ఎస్ పాఠశాల డ్రాయింగ్ ఉపాధ్యాయుడు బ్రహ్మాచారి రాగి ఆకుపై భారతమాతను చిత్రించి తన దేశభక్తిని చాటుకున్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా భోగి పత్రం పైన భారత దేశ పటంలో భరత మాతను, స్వాతంత్ర్య సంగ్రామంలో అమరులైన నాయకులను స్మరించుకుంటూ దేశ ప్రజలకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు.

పాఠశాల అభివృద్ధికి నిధులివ్వాలి

నవతెలంగాణ-కొల్చారం



మన ఊరు మన బడి కింద ఎంపికైన పైతర ప్రాథమికోన్నత పాఠశాలకు నిధులు మంజూరు చేసి అభివృద్ధికి కృషి చేయాలని బీజేపీ నాయకుడు పుట్టి ప్రకాష్ అన్నారు. గత కొంత కాలంగా పాఠశాలలో స్కావేంజర్లు లేక చెత్తాచెదారంతో నిండిపోతుందని ఆరోపించారు. అలాగే పాఠశాలలో తాగునీరు, మరుగుదొడ్లు, టాయిలెట్స్ ఉన్నప్పటికీ వాటికి డోర్లు, నల్లాట్యాప్‌లు లేకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. దీంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పాఠశాల అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు కేశవరావు

నవతెలంగాణ-తూప్రాన్



ప్రభుత్వం తరుపున జరిగే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ప్రభుత్వ సలహాదారులు కే కేశవరావు ముఖ్య అతిథిగా పాల్గొని పతాకావిష్కరణ చేయనున్నారని ఆర్డీవో జయచంద్రారెడ్డి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కె. కేశవరావుకు జిల్లా తరుపున ఆర్డీవో జయచంద్రా రెడ్డికి ఆహ్వాన పత్రాన్ని అందించారు. మెదక్ కలెక్టరేట్ ఆవరణలో గల పోలీసు పరేడ్ మైదానంలో గురువారం ఉదయం 9.45 గంటలకు జెండావిష్కరణ చేస్తారని తెలిపారు. కలెక్టరేట్ కార్యాలయంలో రెండున్నర గంటల పాటు జరిగే వివిధ సాంస్కృతిక కార్యక్రమాల్లో కేశవరావు పాల్గొంటారని జయచంద్రారెడ్డి తెలిపారు.

ప్రతి ఒక్కరూ జాతీయ భావం కలిగి ఉండాలి

- పంజా విజయ్ కుమార్

నవతెలంగాణ-నిజాంపేట



స్వాతంత్ర దినోత్సవాన్నిపురస్కరించుకొని ప్రతి ఒక్కరు వారి ఇంటిపైన జాతీయ జెండాను ఎగురవేయాలని మాజీ జెడ్పీటీసీ, మెదక్ నియోజకవర్గ బీజేపీ ఇన్చార్జి పంజా విజయకుమార్ అన్నారు. ప్రతి ఒక్కరూ జాతీయభావం కలిగి ఉండాలన్నారు. ఒకే దేశం, ఒకే జెండా అనే నినాదంతో జాతీయ భావం కలిగినట్లయితే అందరూ కలిసిమెలిసి జీవిస్తారన్నారు. కుల, మతాలకతీతంగా మూడు రంగుల జెండాను ఎగురవేసి దేశ సమగ్రతను కాపాడాలన్నారు.

ఆకట్టుకున్న చిన్నారుల దేశభక్తి స్ఫూర్తి

నవతెలంగాణ-మనోహరాబాద్



తూప్రాన్ గీతా స్కూల్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో భాగంగా విద్యార్థులు పాఠశాల ప్రాంగణంలో స్వాతంత్ర్య దినోత్సవ ఆకారంలో కూర్చుని దేశభక్తి స్ఫూర్తిని చాటారు. మూడు రంగుల జాతీయ పతాకాన్ని ప్రతిబింబించే దుస్తులు ధరించిన చిన్నారుల ప్రదర్శన ఆకట్టుకుంది. విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ పి.రామాంజనేయులు, చైర్ పర్సన్ పి.ఉష, ప్రిన్సిపాల్ సి.హెచ్.వెంకటకృష్ణారావు అభినందించారు.

ఘనంగా ఆత్మీయ వీడ్కోలు సన్మాన సభ



నవతెలంగాణ-నిజాంపేట

మండల కేంద్రంలోని ప్రజా పరిషత్ కార్యాలయంలో వీడ్కోలు ఆత్మీయ సన్మాన సభ ఎంపీడీవో రాజిరెడ్డి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. గత ఐదు సంవత్సరాల నుంచి మండల కేంద్రంలో ఎంపీఓగా రాజేందర్, జూనియర్ అసిస్టెంట్ వినయ్ రెడ్డి, రాంపూర్ గ్రామపంచాయతీ కార్యదర్శి భాగ్యలక్ష్మి బదిలీపై వెళ్లడంతో వారికి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఎంపీడీవో రాజిరెడ్డి మాట్లాడుతూ ఎంపీఓ రాజేందర్, జూనియర్ అసిస్టెంట్ వినయ్ రెడ్డి, కార్యదర్శి భాగ్యలక్ష్మి బదిలీపై వెళ్లడంతో వారికి శాలువాలతో ఘనంగా సన్మానించడం జరిగిందన్నారు. మండలంలో ఏ పనులైన కార్యదీక్షతో చేసేవారని ఓపికతో సంయమనంతో చేసేవారన్నారు. ఉద్యోగస్తులకు బదిలీలు సర్వసాధారణమన్నారు. రాజేందర్, వినయ్ మాట్లాడుతూ తమకు సహకరించిన వారందరికీ పేరుపేరునా ధన్యవాదాలు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ ప్రవీణ్, పంచాయతీ ఏఈ శరత్, కంప్యూటర్ ఆపరేటర్ పెద్దశ్రీనివాస్, చిన్న శ్రీనివాస్, గ్రామ కార్యదర్శి ఆరీఫ్ హుస్సేన్ , వెంకట నరసింహారెడ్డి , నర్సింలు, ప్రశాంత్ గౌడ్, యాదవ లక్ష్మి , టెక్నికల్ అసిస్టెంట్ శశిరేఖ, మమత, శ్యామల, చంద్రహాసన్, ఫీల్డ్ అసిస్టెంట్లు తిరుమలి, బాలరాజ్, కైలాసం, నర్సింలు, ప్రేమలత, తిప్పనగుల్ల నరసింహులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

టిప్పర్ ఢీకొట్టడంతో వ్యక్తి మృతి



నవ తెలంగాణ-మెదక్ టౌన్

టిప్పర్ ఢీకొట్టడంతో వ్యక్తి మృతి చెందిన సంఘటన మెదక్ పట్టణంలో బుధవారం చోటుచేసుకుంది. పట్టణ సిఐ నాగరాజు తెలిపిన వివరాల ప్రకారం మెదక్ పట్టణానికి చెందిన నాగమల్లి శ్రీనివాస్ (74) ఉదయం బోరాంచమ్మ దేవాలయానికి వెళ్లి తిరిగి ఇంటికి వెళుతున్న క్రమంలో రాందాస్ చౌరస్తా వద్ద టిప్పర్ ఢీకొట్టడంతో ఆయన అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. మృతుని కుమారుడు సురేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ సీఐ తెలిపారు.

రోగుల సమాచారం పక్కాగా రికార్డు చేయాలి

- బ్లడ్ బ్యాంకులో సేవలు కొనసాగాలి
- ప్రభుత్వ ఆసుపత్రిలో 24 గంటలు రోగులకు పరీక్షలు నిర్వహించాలి
- సరిపడ మందులు, టెస్టింగ్ కిట్స్ అందుబాటులో ఉండాలి
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

నవ తెలంగాణ-మెదక్ టౌన్

స్థానిక మెదక్ జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని బుధవారం జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి, జిల్లా వైద్యాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆస్పత్రిలో రోగుల తో మాట్లాడారు. ఎక్కడ నుంచి వచ్చారు? ఎన్ని రోజులు నుంచి హాస్పిటల్ లో ఉంటున్నారు? ఏం జబ్బు వచ్చింది ? ఏం మందులు వాడుతున్నారు? ఇంక ఎన్ని రోజులు వైద్యులు ఉండమంటున్నారని ఆరా తీశారు. హాస్పిటల్లో ఏదైనా సమస్యగా ఉందా? అంటూ అన్ని వార్డుల్లో ఉన్న రోగులను వివరాల అడిగి తెలుసుకున్నారు. మెడికల్ స్టోర్ రూమును పరిశీలించి సిబ్బందిని మందుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం వైద్యాధికారుల సమీక్ష సమావేశంలో మాట్లాడుతూ జిల్లాలో ఉన్న అన్ని ప్రభుత్వ హాస్పిటల్లో వైద్యులు సమన్వయంతో పనిచేయాలన్నారు. జిల్లావ్యాప్తంగా ఉన్న రోగుల సమాచారం హాస్పిటల్లో పక్కాగా ఉండాలన్నారు. అంటూ వ్యాధులు రాకుండా చర్యలు తీసుకోవాలని వైరల్ ఫీవర్, డెంగు, మలేరియా లాంటివి రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. గురుకుల పాఠశాలలో, కళాశాలలో సీజనల్ వ్యాధుల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించాలన్నారు. ఆస్పత్రిలో ల్యాబ్‌లు 24 గంటలు పని చేయాలన్నారు. త్వరగా రోగులకు ఫలితాలు అందించాలన్నారు. సీజనల్ వ్యాధుల పరీక్షల ఫలితాలు త్వరగా అందించాలన్నారు. పరీక్షల కిట్స్ అన్ని అందుబాటులో ఉండాలని ఏదైనా సమస్య ఉంటే తన దృష్టికి తేవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డియం హెచ్ శ్రీరామ్, ఆస్పత్రి సూపరిండెంట్ శివదయాళ్, వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



సీజనల్ వ్యాధులు రాకుండా జాగ్రత్త వహించాలి

- జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-కౌడిపల్లి



స్థానిక కౌడిపల్లి మండలకేంద్రంలో ఉన్న సామాజిక ఆరోగ్య కేంద్రంను జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరిసరాలు,మందులు నిల్వ ఉంచే గదిని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. వర్షాలు కురవడంతో వాతావరణంలో మార్పులు వస్తాయని, వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. గ్రామాల్లో ఇంటి చుట్టుపక్కల వర్షం నీరు నిలవకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. దోమల వలన మలేరియా టైఫాయిడ్ డెంగ్యూ జ్వరాలు వస్తాయని వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండి ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆయన సూచించారు. డాక్టర్లు అందుబాటులో ఉండడంతో పాటు, మందులు అందుబాటులో ఉండేలా చూసుకోవాలన్నారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉండలన్నారు. అంటూ వ్యాధులు రాకుండా చర్యలు తీసుకోవాలని వైరల్ ఫీవర్, డెంగు, మలేరియా లాంటివి రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. గురుకుల పాఠశాలలో కళాశాలలో సీజనల్ వ్యాధుల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ఆంజనేయులు, సి హెచ్ఓ ఎలిజబెత్ రాణి, డాక్టర్ ప్రవీణ్, సూపర్వైజర్లు రమేష్, సుశీల, దేవకల, తదితరులు పాల్గొన్నారు.

స్వాతంత్ర వేడుకల్లో అధికారులు విధిగా పాల్గొనాలి

- స్వాతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

నవతెలంగాణ-హవేలి ఘనాపూర్



భారత స్వాతంత్ర వేడుకలను వేడుకలకు అన్ని శాఖల అధికారులు, సిబ్బంది తప్పనిసరిగా పాల్గొనాలని మెదక్ జిల్లా కలెక్టర్ ఆదేశించారు. బుధవారం జిల్లా కేంద్రంలోని పోలీసు పరేడ్ గ్రౌండ్‌లో స్వాతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డితో కలిసి పరిశీలించారు. మైదానాన్ని పూర్తిస్థాయిలో శుభ్రం చేయాలని అధికారులను ఆదేశించారు. జాతీయ జెండా ఏర్పాట్లు, మైదానం సిద్ధం చేయడం మొదలగు ఏర్పాట్లను పోలీస్, రెవెన్యూ శాఖ అధికారులు సమన్వయంతో పూర్తి చేయాలన్నారు. ప్రభుత్వ శాఖల శకటాలు తిరిగే ప్రదేశమును ఏర్పాటు చేసే స్థలాలను, వేదిక, సభకు హాజరయ్యే వారు కూర్చోవడానికి సిట్టింగ్ ఏర్పాట్లు పగడ్బందీగా పూర్తి చేయాలని సూచించారు. వాహనాల పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేయాలన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత చేపట్టిన సంక్షేమ, అభభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ రూపొందించాలన్నారు. స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు అన్ని శాఖల అధికారులు, సిబ్బంది, విద్యార్థులు హాజరయ్యే విధంగా చూడాలన్నారు. విద్యుత్ అంతరాయం కలగకుండా విద్యుత్ అధికారులు చూసుకోవాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మెదక్ ఆర్డిఓ రమాదేవి, అదనపు ఎస్పీ మహేందర్, మెదక్ డి.ఎస్.పి ప్రసన్నకుమార్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

బాలికల వసతి గృహం పునః ప్రారంభించాలి

- వసతి గృహం లేక విద్యలో వెనుక బడుతున్న బాలికలు

నవతెలంగాణ-నిజాంపేట

రాష్ట్ర ప్రభుత్వం బాలికల విద్య కోసమై వందల కోట్ల రూపాయలను ఖర్చు చేస్తున్నది. మండల కేంద్రాలలో బాలికల వసతి గృహాలు లేక విద్యలో వెనుకబడిపోతున్నారని మండల ప్రజలు పలువురు ఆరోపిస్తున్నారు. మండల కేంద్రంలో దాదాపు 25 సంవత్సరాల క్రితం బాలికల హాస్టల్ ఉండగా, అప్పటి ప్రభుత్వము దాదాపు మూడు సంవత్సరాలు నడిపించి పూర్తిగా ఎత్తివేసింది. ఇప్పటికీ నిజాంపేట మండలంలోని బాలికలు పై చదువులు చదవలేక ఇంటి వద్దనే బీడీలు చేస్తూ వ్యవసాయ పనులు చేస్తూ వారి విలువైన జీవితాన్ని కోల్పోతున్నారు. బాలికల తల్లిదండ్రులు ఆర్థికంగా వెనుకబడటంతో చదువులు చదివించలేకపోతున్నామని బాలికల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు మండల కేంద్రంలో బాలికల హాస్టల్ ఏర్పాటు చేసినట్లయితే బాలికల జీవితాలు బాగుపడతాయని పలువురు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వెంటనే నిజాంపేట మండల కేంద్రంలో బాలికల హాస్టల్ ఏర్పాటు చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

గతంలో ఉన్న హాస్టల్‌ను పునః ప్రారంభించాలి

సదాశివ లింగం, నిజాంపేట వాసి



దాదాపు 25 సంవత్సరాల క్రితం నిజాంపేట మండల కేంద్రంలో బాలికల హాస్టల్ ఉండగా, కొందరి అధికారుల తప్పుడు సమాచారం వలన సరియైన మెయింటెనెన్స్ చేయలేక ఎత్తివేశారు. దీంతో మండలంలోని చుట్టుముట్టు గ్రామాల బాలికలు పై చదువులు చదవలేక పోతున్నారు. మండల కేంద్రంలో బాలికల వసతి గృహం ఏర్పాటు చేసినట్లయితే ఎక్కువమంది బాలికలు పై చదువులు చదువుకోవడానికి అవకాశం ఉంటుందని, ఇప్పటికైనా అధికారులు స్పందించి మండల కేంద్రంలో వెంటనే బాలికల హాస్టల్‌ను పునః ప్రారంభించాలి.

పీహెచ్‌సీ, తహశీల్దార్ కార్యాలయాలను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్

నవతెలంగాణ-నార్సింగి



మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, తహసీల్దార్ కార్యాలయాలను అదనపు కలెక్టర్ వెంకటేష్ బుధవారం ఉదయం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రం పరిసరాల పరిశుభ్రత, ఔట్ పేషెంట్ విభాగం, మందుల గది నిర్వహణ, ఇన్ పేషెంట్ విభాగం, ఐఎల్ఆర్‌లను తనిఖీ చేశారు. మండల వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ రవికుమార్‌ను సీజనల్ వ్యాధుల గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రతి రోజూ కేంద్రంలో 50-60 మంది వరకు ఔట్ పేషెంట్లు చికిత్స పొందుతున్నారని, బీపీ, షుగర్ లాంటి వ్యాధులకు నియమిత చికిత్స మందులు అందిస్తున్నారని, రెండు మూడు రోజులు జ్వరం ఉన్నవారికి పరీక్షలు చేసి రోగ నిర్ధారణ చేసి తదనుగుణంగా చికిత్స అందిస్తున్నారని, మొత్తం మీద ఆసుపత్రి పనితీరు సంతృప్తికరంగా ఉందన్నారు. టైఫాయిడ్, మలేరియా, డెంగ్యూ తదితర రోగాల బారిన పడకుండా ప్రజలు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి రికార్డులను తనిఖీ చేశారు. తహసీల్దార్ షేక్ కరీంను ప్రతి సోమవారం జరుగుతున్న ప్రజా వాణి కార్యక్రమంలో వస్తున్న ఫిర్యాదుల గురించి, ధరణికి సంబంధించిన విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక ఎస్ఐ అహ్మద్ మొహిఉద్దిన్, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది, తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది ఉన్నారు.



నాన్నతో....నేను సైతం

నవతెలంగాణ-తూప్రాన్





నాన్నతో ....నేను సైతం అంటూ తండ్రికి తగ్గ తనయగా అంక్షారెడ్డి కొనసాగుతున్నారు. తూంకుంట నర్సారెడ్డి రాజకీయ వారసురాలుగా తూంకుంట అంక్షారెడ్డి ప్రజలకు దగ్గరవుతున్నారు. గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే, డిసిసి సిద్దిపేట జిల్లా అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి కూతురు తూంకుంట అంక్షారెడ్డి ప్రస్తుతం సిద్దిపేట యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలుగా పనిచేస్తున్నారు. సామాన్య కార్యకర్త స్థాయి నుంచి సర్పంచు మొదలుకొని ఎమ్మెల్యే స్థాయి వరకు ఎదిగిన తండ్రి నర్సారెడ్డి చేస్తున్న సామాజిక కార్యక్రమాలను ప్రజాసేవను పునికిపుచ్చుకొని, నేను సైతం ప్రజాసేవలో ముందుండాలనే సంకల్పంతో పని చేస్తున్నారు. ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతో కాంగ్రెస్ పార్టీలో యువతీ, యువకుల కోసం, కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేయడానికి సిద్దిపేట యువజన కాంగ్రెస్ అధ్యక్షురాలుగా తూముకుంట అంక్ష రెడ్డి కొనసాగుతూ, సామాన్య ప్రజల కోసం నిరంతరం పోరాడుతున్నారు. 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై యువ మహిళగా, విద్యావంతురాలుగా, పోరాటపటిమను చాటుతూ, గత ప్రభుత్వానికి వ్యతిరేకంగా అనేక సమస్యలపై ఉద్యమించారు. గత ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేసిన పలు సందర్భాలలో ఎన్నో కేసులు అయినా కూడా వాటిని ఎదుర్కొంటూ ముందుకు సాగారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్ష అభ్యర్థిగా బరిలో అంక్ష రెడ్డి నిలిచారు.

బాల్యదశ నుంచి రాజకీయాల వైపు చూపు

బాల్యదశ నుంచే కుటుంబంలో రాజకీయాలను చూస్తూ పెరిగిన అనుభవం, ప్రజల కోసం ప్రభుత్వాలతో కూడా పోరాడే నైజం, ప్రజాసేవలో మహిళలు సైతం తక్కువేమి కాదని నిరూపిస్తూ, ఆత్మస్థైర్యం వెలసిన సిద్దిపేట జిల్లా యువ నాయకురాలిగా, ప్రజాసేవలో తండ్రిని మించిన తనయగా, యువత మెచ్చిన నాయకురాలిగా, జనం కోసం జనసేవ కోసం అనతి కాలంలోనే జిల్లా స్థాయి నుంచి రాష్ట్రస్థాయి నాయకురాలుగా ఎదిగిన వైనం తూంకుంట అంక్షారెడ్డికే సొంతమని కాంగ్రెస్ కార్యకర్తలు అభిప్రాయపడుతున్నారు.

గత ప్రభుత్వంపై అంక్షారెడ్డి పోరాటం

గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై తూంకుంట అంక్షారెడ్డి ఒక మహిళగా ప్రజా సమస్యలపై ఎన్నో పోరాటాలు చేశారు. నిరుద్యోగుల కోసం కలెక్టరేట్ ముట్టడి, దొర గడీలను బద్దలు కొట్టిన రేవంతన్న మెచ్చిన ధైర్యం తనదని, పోలీసులు కానీ, వాళ్ళ ఇనుపకంచెలు కానీ, ఏవి కూడా అడ్డు కావు అనే విధంగా పోరాటాలు చేశారు. పోరాటపటిమను చాటుతూ, యువత సమస్యల కోసం, నిరుద్యోగుల అభ్యున్నతి గురించి నిరంతరం అంక్షారెడ్డి శ్రమించారు. నిరుద్యోగుల సమస్యలపై అసెంబ్లీని ముట్టడి చేసి నిరుద్యోగుల తరపున కొట్లాడారు. గౌడవెల్లి భూ బాధితుల కోసం రైతుల పక్షాన పోరాటాలు చేశారు.

యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్ష అభ్యర్థిగా అంక్షారెడ్డి

తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వంలో తనవంతుగా మీకోసం నేనున్నానంటూ, తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలిగా పోటీ చేస్తూ తూంకుంట అంక్షారెడ్డి రాష్ట్రస్థాయి గుర్తింపు తెచ్చుకున్నారు. యువ నాయకురాలు తూంకుంట అంక్షారెడ్డి రాష్ట్ర అధ్యక్షులుగా విజయం సాధించాలని, కాంగ్రెస్ యువజన కార్యకర్తలు ఆకాంక్షిస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలుగా యువమహిళ తొలిసారి తూంకుంట అంక్షారెడ్డి బరిలో ఉన్నారు. ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా మహిళలు రాష్ట్ర అధ్యక్ష పదవికి పోటీ చేసిన దాఖలాలు లేవు.

రాష్ట్ర అధ్యక్షురాలుగా అనుకూల అంశాలు

రాష్ట్ర యువజన సిద్దిపేట జిల్లా అధ్యక్షులుగా పనిచేసిన అనుభవం, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే, డిసిసి సిద్దిపేట జిల్లా అధ్యక్షులు తూముకుంట నర్సారెడ్డి తనయగా, గత ప్రభుత్వాలపై చేసిన పోరాటాల స్ఫూర్తి, నిరుద్యోగ యువత బలమైన మద్దతు ఉండడమూ, రాజకీయ నాయకుల పరిచయాలు తూంకుంట అంక్షారెడ్డికి కలిసి వచ్చే అంశం.

6వ సీరియల్ నెంబర్ పై ఓటు వేయండి

తూంకుంట అంక్షారెడ్డి

రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్ష పదవి కోసం రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికలు కొనసాగుతున్నాయని తూంకుంట అంక్షారెడ్డి తెలిపారు. సెప్టెంబర్ 10 వరకు ఆన్లైన్ యాప్ ద్వారా ఓటు వేసి రాష్ట్ర అధ్యక్షులను ఎన్నుకోవచ్చు. ఓటు వేయాలనుకునేవారు తమ ఆండ్రాయిడ్ ఫోన్లో ఐవైసీ ఇండియన్ యూత్ కాంగ్రెస్ యాప్‌ను డౌన్లోడ్ చేసుకొని యాప్ ద్వారా ఓటు వేయాలన్నారు. తొలిసారి యువ మహిళగా పోటీ చేస్తున్న రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్ష అభ్యర్థిగా పోటీ చేస్తున్న తూంకుంట అంక్షారెడ్డికి అమూల్యమైన ఓటు వేసి, అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.

రెండు రోడ్డు ప్రమాదాల్లో పలువురికి గాయాలు

నవతెలంగాణ-నార్సింగి



మండలంలో వేర్వేరు చోట్ల జరిగిన రెండు రోడ్డు ప్రమాదాలు జరిగి పలువురు గాయ పడ్డారు. స్థానిక ఎస్ఐ అహ్మద్ మొహిఉద్దీన్ రోడ్డు ప్రమాద వివరాలను మీడియాకు తెలిపారు. మంగళవారం రాత్రి 7 గం లకు శంఖాపూర్ నివాసి తాళ్ళ శేఖర్ గౌడ్ తన ఆటోలో ప్రయాణికులతో పాటు శంఖాపూర్ నుంచి జాతీయ రహదారి వైపు వెళుతూ శంఖాపూర్ రోడ్డు నారాయణకుంట వద్దకు చేరుకోగానే ఎదురుగా ద్విచక్ర వాహనం పై చేగుంట మండలం కర్నాల్ పల్లి గ్రామానికి చెందిన బొక్కాని బాబు, బైండ్ల హనుమంతు, బొమ్మల ప్రవీణ్ లు అతివేగంగా అజాగ్రత్తగా వస్తున్న విషయాన్ని గమనించి రోడ్డు కు పూర్తిగా ఎడమ వైపుకి తిప్పుకున్నా వేగంగా వచ్చి ఢీ కొట్టాడు. ప్రమాదంలో ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న ముగ్గురికి గాయాలు కాగా, చికిత్స నిమిత్తం రామాయంపేట కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌కు తరలించారు. ఆటో డ్రైవర్ తాళ్ళ శేఖర్ గౌడ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. కాగా, మండల కేంద్రానికి చెందిన తొంట శేఖర్ బొలెరో వాహనాన్ని బుధవారం అతివేగంగా అజాగ్రత్తగా నడుపుతూ నర్సంపల్లి రోడ్డు పై జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద నిలిపి ఉన్న ఆటో, ఒక అక్టివా, ఒక టీవీఎస్ ఎక్సెల్‌ను ఢీ కొడుతూ దారిలో నడుచుకుంటూ వెళుతున్న తాటికొండ భూమవ్వ (55) ను బలంగా ఢీ కొట్టాడు. ప్రమాదంలో రెండు ద్విచక్ర వాహనాలు, ఒక ఆటో దెబ్బ తినగా భూమవ్వ కు తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన భూమవ్వను వెంటనే చికిత్స కోసం రామాయంపేట కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌కు తరలించి ప్రథమ చికిత్స నిర్వహించి మెరుగైన వైద్యం కోసం కొంపల్లిలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. ప్రమాదంలో గాయపడిన భూమవ్వ కొడుకు తాటికొండ శ్రీశైలం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్ఐ అహ్మద్ మొహిఉద్దీన్ తెలిపారు. వాహనదారులు రోడ్డు నియమాలను ఖచ్చితంగా పాటించాలని, అతివేగం, అజాగ్రత్తగా ప్రయాణిస్తూ విలువైన ప్రాణాలు పోగొట్టు కోవద్దని ఇతరుల ప్రాణాలకు ముప్పు కలిగించవద్దని సూచించారు.



వధువు వివాహానికి పుస్తె మట్టెలు అందజేత



నవతెలంగాణ-వెల్దుర్తి

మండల కేంద్రంలోని అంగడిపేట గ్రామానికి చెందిన బోయిని రాజు కుమార్తె వివాహానికి పుస్తె మట్టెను అందజేశామని తాజా మాజీ వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్ తెలిపారు. శ్రీ బాలాజీ ఫంక్షన్ హాల్లో జరుగుతున్న వివాహానికి తాజా మాజీ ఎంపీపీ హనుమాన్ స్వరూప నరేందర్ రెడ్డి సహకారంతో పుస్తెమట్టెలను అందజేసినట్లు తెలిపారు. కాంగ్రెస్ పిసిసి ప్రధాన కార్యదర్శి, నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి, బోయిని రాజు లు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. వీరి వెంట సొసైటీ డైరెక్టర్ కృష్ణ గౌడ్, ఆవుసుల మల్లేశం చారి, కర్రె మైసయ్య, కిష్టయ్య తదితరులు ఉన్నారు.

డబుల్ బెడ్ రూమ్‌ల్లో కుక్కల బెడద నివారించాలి

- సీఐటీయూ మండల నాయకులు వెంకట చారి



నవతెలంగాణ- గజ్వేల్

గజ్వేల్ మున్సిపల్ పరిధిలోని డబుల్ బెడ్ రూమ్‌లో కాలనీలో కుక్కల బెడదతో ప్రజలు తీవ్రమైన ఇబ్బందులను ఇక్కట్లను ఎదుర్కొంటున్నారని సీఐటీయూ గజ్వేల్ మండల నాయకులు వెంకట చారి అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ డబల్ బెడ్ రూమ్‌ల్లో నివసిస్తున్న ప్రజలు ఇండ్ల నుంచి బయటకు రావాలంటేనే భయాందోళనకు గురవుతున్నారు. చిన్నపిల్లలు పెద్దలు రోజువారి అవసరాల కోసం స్కూలు పనుల నిమిత్తం బయటకు వెళుతున్న సందర్భంలో అనేకమందికి కుక్కలు కరచి గాయాలపాలు చేస్తున్నట్లు ఆవేదన చెందారు. దీంతో ప్రజలు తీవ్రమైన ఆందోళనకు గురవుతున్నారు. ప్రభుత్వ యంత్రాంగం మున్సిపల్ అధికారులు వెంటనే జోక్యం చేసుకొని కుక్కల నివారణకు చర్యలు తీసుకొని ప్రజలను కాపాడాలని మున్సిపల్ అధికారులను డిమాండ్ చేశారు.

కాంగ్రెస్ ప్రభుత్వం మైనార్టీల సంక్షేమానికి కృషి చేస్తుంది

- మాజీ మంత్రి షబ్బీర్ అలీ



నవతెలంగాణ -గజ్వేల్

మైనార్టీల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని మాజీ మంత్రి షబ్బీర్ అలీ అన్నారు. బుధవారం గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి ఆధ్వర్యంలో మదీనా మజీద్ కమిటీ చైర్మెన్ మతిన్ కలిసిన సందర్భంగా పై విధంగా అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు అధికారంలోకి వచ్చిన మైనార్టీల సంక్షేమానికే పెద్ద పీట వేసిందని ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అదే దశగా ముందుకు వెళ్తున్నారని ఆయన చెప్పారు. గజ్వేల్ నియోజకవర్గం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఆయన చెప్పారు. గజ్వేల్ నియోజకవర్గం లో జరిగే అభివృద్ధి నర్సారెడ్డి ఆధ్వర్యంలోని ముందుకు వెళుతుందని ఆయన అన్నారు. బడ్జెట్లో సైతం మైనార్టీలకు నిధుల కేటాయింపు జరిగిందని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు సర్దార్ ఖాన్, కాంగ్రెస్ నాయకులు సాజిద్ బేగ్, జాఫర్ తదితరులు పాల్గొన్నారు

పలువురు బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం



నవతెలంగాణ-సిద్దిపేట

నియోజకవర్గంలో పలువురు బాధిత కుటుంబాలకు ఫార్మర్స్ ఫస్ట్ ఫౌండేషన్ చైర్మెన్, కాంగ్రెస్ నాయకులు గాధగోని చక్రధర్ గౌడ్ రూ.40 వేలు బుధవారం ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నంగునూరు మండలం రాజుగోపాలపేట గ్రామానికి చెందిన కాటం రాజయ్య అనారోగ్యంతో మరణించిగా, అంత్యక్రియలు చెయ్యలేని పరిస్థితిలో ఉన్నారని తెలవగా రూ.10 వేలు అందించినట్లు తెలిపారు. పాలమాకుల గ్రామానికి చెందిన అబ్దుల్ రజాక్ కుటుంబానికి రూ.10 వేలు అందించినట్లు తెలిపారు. చిన్నకోడూరు మండలం విఠలాపూర్ గ్రామానికి చెందిన చింతల నాగరాజు గతంలో యాక్సిడెంట్‌లో రెండు కాళ్ల పోగొట్టుకున్న విషయం తెలిసి, రూ.20 వేలు ఆర్థిక సహాయం అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్, కాంగ్రెస్ నాయకులు, బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

పత్తి పంటచేనుల్లో లింగాకర్షణ బుట్టలు పెట్టుకోవాలి

- మండల వ్యవసాయ అధికారి డా.టి.నాగేందర్ రెడ్డి



నవతెలంగాణ-మర్కుక్

పత్తిలో ఆశించే గులాబీ రంగు పురుగు నివారణకు పంటచేనులలో లింగాకర్షణ ఏరలను వాడటం వల్ల ఆడ తల్లి పురుగులు ఆకర్షించబడి బుట్టలో పడిపోవడం వల్ల పురుగు ఉద్రితి తగ్గుతుందని మండల వ్యవసాయాదికారి డా.టి.నాగేందర్ రెడ్డి సూచించారు. బుధవారం మర్కుక్‌లో పత్తి పంటలు వేసిన రైతులకు దేశ్ పాండే ఫౌండేషన్ వారు ఇచ్చిన లింగాకర్షణ ఏరలను వాడటంతో కలిగే లాభాల గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పురుగు మందులకు అయ్యే ఖర్చు తగ్గుంచుకోవచ్చున్నారు. పురుగు ఉధృతి తెలుసుకోవడానికి ఎకరానికి 4, పురుగు నివారణకు ఎకరానికి 10 బుట్టలను అమర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో దేశ్ పాండే ప్రతినిధి బాలకృష్ణ, వ్యవసాయ విస్తరణ అధికారులు రజినీకాంత్, విష్ణు వర్ధన్, రైతులు, తదితరులున్నారు.

వైద్యురాలిని చంపిన నేరస్తులకు తగిన శిక్ష విధించాలి



నవతెలంగాణ-సిద్దిపేట

ఆర్జీ కార్ మెడికల్ కాలేజీలో చాతి, ఊపిరితిత్తుల విభాగం పోస్ట్ గ్రాడ్యుయేట్ వైద్యురాలినీ అమానుషంగా మానభంగం చేసి, చంపిన నేరస్తులకు తగిన శిక్ష విధించాలని, అందుకోసం వేసిన సీబీఐ ఎంక్వయిరీని త్వరగతిన ముందుకు తీసుకెళ్లాలని జూనియర్ డాక్టర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ హేమంత్ ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాధితురాలి కుటుంబానికి మద్దతుగా దేశవ్యాప్తంగా వైద్య విద్యార్థులు, జూనియర్ డాక్టర్లు నిరసన వ్యక్తం చేస్తున్నారని, ప్రతి వైద్య కళాశాలలో, ఆసుపత్రిలో సెక్యూరిటీ మెరుగుపరచాలని, కనీస వసతులు, డాక్టర్లకు డ్యూటీ రూమ్‌లు అందుబాటులో ఉంచాలని, ప్రతి మేనేజ్మెంట్‌ను కోరుతూ దేశవ్యాప్తంగా చేస్తున్న నిరసనలో ప్రభుత్వ మెడికల్ కాలేజ్ సిద్దిపేట విద్యార్థులు, జూనియర్ డాక్టర్లు, నిరసనలో పాల్గొన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పోక్స్ పర్సన్ డాక్టర్ శ్రీనివాస్, సెక్రటరీలు డాక్టర్ ధరణి, డాక్టర్ నితీష్, స్టేట్ జూడ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ అజయ్ ప్రకాష్, వైద్య విద్యార్థులు, హౌస్సర్జనులు, జూనియర్ డాక్టర్లు, పోస్ట్ గ్రాడ్యుయేట్లు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉపాధ్యాయులు సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలి

- ఎంఈఓ జోగు ప్రభుదాస్



నవతెలంగాణ-దుబ్బాక

ప్రభుత్వ ఉపాధ్యాయులు సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలని, తద్వారా ఇతరులు కూడా ప్రేరణ పొందుతారని మండల విద్యాధికారి జోగు ప్రభుదాస్ సూచించారు. బుధవారం దుబ్బాక పురపాలిక పరిధిలోని దుంపలపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో దుంపలపల్లి ఎంప్లాయిస్ అసోసియేషన్ సౌజన్యంతో విద్యార్థులకు టీ షర్టులు, షూలు, బెల్ట్, ఐడీ కార్డ్‌లను అందజేశారు. ఇందుకు ప్రత్యేకంగా సహకరించిన బొంబాయి శ్రీనును ఎంఈవో, దుంపలపల్లి జెడ్పీహెచ్ఎస్ హెచ్ఎం ప్రభుదాస్ అభినందించారు. ఈ కార్యక్రమంలో సాదత్ అలీ, రిటైర్డ్ ఉపాధ్యాయులు అధికం బాలేశం, బోయ రాములు, జెడ్పీహెచ్ఎస్ ఉపాధ్యాయ బృందం పలువురు ఉన్నారు.

బొట్టు చంద్రం మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు

- మాజీ ఎమ్మెల్యే డీసీసీ అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి



నవతెలంగాణ-గజ్వేల్ రూరల్

గజ్వేల్ మండలం బెజుగామ గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు బొట్టు చంద్రం అనారోగ్యంతో మృతి చెందడం పార్టీకి తీరని లోటని గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి అన్నారు. బుధవారం పార్టీ నాయకులు బొట్టు చంద్రం మృతి పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సీనియర్ నాయకులు చిటుకుల శివారెడ్డితో కలిసి బెజుగామ గ్రామంలో మృతుని కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం కుటుంబ సభ్యులకు రూ.10 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా నర్సారెడ్డి మాట్లాడుతూ బొట్టు చంద్రం కాంగ్రెస్ పార్టీకి ఎనలేని సేవలు చేశారన్నారు. పార్టీ బలోపేతానికి తన సహాయ శక్తుల శ్రమపడ్డారన్నారు. అందరితో కలుపుకొలుగా ఉండే చంద్రం అనారోగ్యంతో మృతి చెందడం బాధాకరమన్నారు. వారితో పాటు కాంగ్రెస్ నాయకులు సయ్యద్ మతిన్, నక్క రాములు గౌడ్, సురేష్, గ్రామ కాంగ్రెస్ నాయకులు, తదితరులు ఉన్నారు.

బాధితునికి సెల్ ఫోన్ అందజేసిన ఎస్ఐ



నవతెలంగాణ-జగదేవ్‌పూర్

పోగొట్టుకున్న సెల్ ఫోన్‌ను జగదేవపూర్ పోలీసులు సీఈఐఆర్ పోర్టల్ ద్వారా గుర్తించి బాధితునికి అందజేశారు. జగదేవపూర్ ఎస్ఐ చంద్రమోహన్ తెలిపిన వివరాల ప్రకారం వట్టిపల్లీ గ్రామానికి చెందిన సత్తురి వెంకటయ్య 3 నెలల క్రితం తన ఒప్పో ఏ 59 సెల్ ఫోను పోగొట్టుకున్నాడు. దీంతో బాధితుడు వెంటనే జగదేవపూర్ పోలీసులకు ఫిర్యాదు చేయగా ఎస్ఐ ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్ సాంకేతిక విభాగంకి చెందిన కానిస్టేబుల్ గునిశెట్టి రమేష్ సీఈఐఆర్ (సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్) పోర్టల్‌లో సెల్ ఫోన్ వివరాలు నమోదు చేసి బ్లాక్ చేశారు. ఫోను స్వాధీన పరచుకున్న తర్వాత బాధితునికి సెల్ ఫోన్‌ను అందజేశారు. ఎవరైనా ఫోన్ పోగొట్టుకుంటే వెంటనే ఫోన్, ఇతర వివరాలు సీఈఐఆర్ పోర్టల్‌లో నమోదు చేయాలని సూచించారు.

17 నుంచి 20 వరకు అదనపు బస్సు ట్రిప్పులు

నవతెలంగాణ-సిద్దిపేట

ఈనెల 17 నుంచి 20 వరకు వరుస సెలవులు, వరలక్ష్మీ వ్రతము, రాఖీ పౌర్ణమి సందర్భంగా ప్రయాణికులు ఎక్కువగా ప్రయాణించే వీలుంది కాబట్టి రోజువారి నడిచే బస్సులకు అదనంగా బస్సు ట్రిప్పులు నడిపించనున్నట్లు డిపో మేనేజర్ సుఖేందర్ రెడ్డి తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ జేబీఎస్ రూట్‌లో 30 ట్రిప్పులు, వేములవాడ రూట్‌లో 5 ట్రిప్పులు, హనుమకొండ రూట్‌లో 3 ట్రిప్పులు, కామారెడ్డి రూట్లో 3 ట్రిప్పులు, మెదక్ రూట్లో 3 ట్రిప్పులు అదనంగా బస్సులు నడపబడునని తెలిపారు. ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆర్టీసీ బస్సులలోనే ప్రయాణించి, క్షేమంగా, సురక్షితంగా తమ తమ గమ్యస్థానాలకు చేరుకోవాలని కోరారు.

యువత మత్తు పదార్థాలకు బానిస కావద్దు

- బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు
- చేర్యాల సీఐ ఎల్.శ్రీను



నవతెలంగాణ-చేర్యాల

యువత మత్తు పదార్థాలకు బానిస కావద్దని, తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని, చేర్యాల సీఐ ఎల్.శ్రీను అన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.జ్యోతి ఆధ్వర్యంలో సీఐ శ్రీను, ఎస్ఐ పీ.నీరేష్ ప్రోత్సాహంతో విద్యార్థిని, విద్యార్థులకు అవగాహన, క్రీడా స్ఫూర్తిని నింపే ఉద్దేశంతో బుధవారం కళాశాల నుంచి పోలీస్ స్టేషన్ వరకు విద్యార్థులు టూ కె రన్ నిర్వహించారు. అనంతరం పోలీస్ స్టేషన్‌లో గంజాయి, డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ తాత్కాలిక ఆనందం కోసం నిండు జీవితాన్ని కోల్పోవద్దని, మత్తు పదార్థాల వినియోగం ద్వారా నేడు యువత భవిష్యత్తు ప్రమాదంలో వుందని, ఈ ప్రమాదం భారిన పడకుండా యువత అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. కొంత మంది వ్యక్తులు తమ డబ్బు సంపాదన కోసం గంజాయి, డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాల విక్రయాలకు పాల్పడి యువతకు అందిస్తున్నారన్నారు. తమతోటి మిత్రులు గంజాయిని సేవిస్తున్నట్లయితే మత్తు పదార్థాల వినియోగం ద్వారా నష్టాలపై వారికి అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రధానంగా గంజాయి లాంటి మత్తు పదార్థాల నివారణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపిస్తోందని, ఇందులో భాగంగా సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలో గంజాయి నియంత్రణకై డ్రగ్స్ కంట్రోల్ విభాగాన్ని ఏర్పాటు చేశారని, ఎక్కడ్కైనా మత్తు పదార్థాలు సేవిస్తున్నా, రవాణా, విక్రయాలకు పాల్పడుతున్నా వారిని పట్టుకోవడే ఈ విభాగం ప్రత్యేకతని అన్నారు. ఎవరైన మత్తు పదార్థాలు అమ్మినా, సేవించినా డయల్ 100, సిద్దిపేట పోలీస్ కంట్రోల్ రూమ్ 8712667100 కు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు. పెద్దఎత్తున గంజాయి సమచారం అందించిన వారికి నగదు పురస్కారం కూడా అందజేయబడుతుందని, గంజాయి రహిత జిల్లాగా మార్చడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.జ్యోతి, అధ్యాపకులు ఏ.వెంకటేశ్వర్లు, శ్రీదేవి, పర్శరాములు, పోలీస్ స్టేషన్ సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆర్థికాభివృద్ధికి 'మహిళ శక్తి' ఒక వరం

- ఇందిరా మహిళ శక్తి ఆర్గానిక్ మిల్ ప్రారంభంలో ఎమ్మెల్యే కవ్వంపల్లి



నవతెలంగాణ-బెజ్జంకి

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మహిళల ఆర్థికాభివృద్ధికి అమలు చేస్తున్న 'మహిళ శక్తి' గొప్ప వరమని ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ తెలిపారు. గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ దుకాణ సముదాయంలో రేగుపల్లి గ్రామ సూర్య మహిళ స్వయం సహాయక సంఘాల సభ్యురాలు మాతంగి భారతి మహిళ శక్తిలో నెలకొల్పిన ఇందిరా మహిళా శక్తి భారతి ఆర్గానిక్ మిల్ ను బుధవారం ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ప్రారంభించారు. సూపరిడెంట్ అంజయ్య పీఆర్ ఏఈ సమ్మయ్య, ఏపీఎం నర్సయ్య,మాజీ ఎంపీపీ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్, మండలాధ్యక్షుడు ముక్కీస రత్నాకర్ రెడ్డి, సీసీ తిరుపతి, పద్మ, వీఓ నాగవ్వ, పంచాయతీ కార్యదర్శి ప్రణీత్ రెడ్డి, మహిళా సంఘం సభ్యులు హాజరయ్యారు.

భాధిత కుటుంబానికి పరామర్శ

మండల కేంద్రానికి తాడిచెట్టు రాకేశ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. పులి కృష్ణ,లింగాల శ్రీనివాస్,అక్కరవేణి పోచయ్య తదితరులు పాల్గొన్నారు

దేవాలయాల భూములను ఆక్రమిస్తే చర్యలు

- ఎండోమెంట్ ఈవో శశిధర్



నవతెలంగాణ-గజ్వేల్

దేవాలయాల భూములను అక్రమిస్తే చర్యలు తీసుకుంటామని దేవాదాయ శాఖ ఈవో శ్రీధర్ హెచ్చరించారు. బుధవారం గజ్వేల్ పట్టణంలోని శివాలయం భూములకు ఎండోమెంట్ బోర్డును బిగించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవాదాయ భూములను, ఆస్తులను ఎవరైనా ఆక్రమించాలని ప్రయత్నిస్తే చట్టరీత్యా చర్యలు చేపడతామని గజ్వేల్ రామాలయం శివాలయం ఈవో శశిధర్ హెచ్చరించారు. గజ్వేల్ పట్టణంలోని ఐటీసీ సమీపంలో గల రామాలయం శివాలయం భూముల్లో (సర్వేనెంబర్ 338, ఆరు ఎకరాల రెండు గుంటలు) దేవాదాయ శాఖ భూములుగా పరిగణిస్తూ బోర్డును ఏర్పాటు చేశారు. ఐదు వందల ఏళ్లకు పైగా చరిత్ర కలిగిన రామాలయం శివాలయం నిర్వహణ కోసం గతంలో దాతలు భూములు ఇచ్చారన్నారు. వాటి ద్వారా వస్తున్న ఆదాయాన్ని దేవాదాయ శాఖ ద్వారా ఆలయ నిర్వహణకు ఖర్చు చేస్తున్నారన్నారు. భూముల వ్యవహారంలో ఇటీవల పలువురు కోర్టును ఆశ్రయించారని దీనిపై దేవాదాయ శాఖ కూడా స్పందిస్తూ ఇంప్లేడ్ పిటిషన్ వేశారని తెలిపారు. ఆలయాల భూముల విషయంలో ఎవరైనా చట్టాలను అతిక్రమించి కబ్జాలు చేసినా, క్రయవిక్రయాలు చేసిన ప్రజలు తమ దృష్టికి తీసుకురావాలని ఈవో శశిధర్ తెలిపారు. ఆలయ అభివృద్ధి కోసం భవిష్యత్తులో మరిన్ని చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ సిబ్బంది నరసింహారెడ్డి, రవీందర్, నాయకులు కళ్యాణ్ కర్ నర్సింగరావు, మల్లేశం, అమరేందర్ రావు, రాజు, స్వామి, మహిపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాలకు నిలయంగా మారిన బాయ్స్ హబ్

- యూఎస్ఎఫ్ఐ డిమాండ్



నవతెలంగాణ-గజ్వేల్

భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ గజ్వేల్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో బాయ్స్ ఎడ్యుకేషన్ హబ్‌లో సమస్యలు పరిష్కారం చేయాలని గజ్వేల్ ఆర్డీఓకు వినతి పత్రం ఇచ్చారు. అనంతరం యూఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు నాచారం శేఖర్ మాట్లాడుతూ బాయ్స్ ఎడ్యుకేషన్ హబ్ పట్టించుకునే నాథుడే కరువయ్యాడన్నారు. సమస్యల నిలయంగా హబ్ మారిందన్నారు. ఎక్కడ చూసిన సమస్యలు దర్శనం అవుతున్నాయన్నారు. ప్రధానంగా హబ్‌కి వాచ్‌మెన్ లేని కారణంగా విచ్చల విడిగా మత్తు పానీయాలు, మాదక ద్రవ్యాలు నిలయంగా ఆడిటోరియం మారిందన్నారు. హబ్‌లో లైట్స్ లేని కారణంగా బయటి వారు ఎక్కువగా రావడంతో హబ్‌లో వుండే విద్యార్థులు చెడు దారి పట్టే అవకాశం ఉందన్నారు. పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం నాణ్యత లేకుండా పోయిందన్నారు. పిల్లకి త్రాగునీరు లేదు, హాస్టల్ విద్యార్థులకు మిషన్ భగీరథ నిరు ప్రతీ రోజూ రాకపోవడం వల్ల అంత పెద్ద భవనం నీటి సమస్య పై విద్యార్థులకి కష్టంగా మారిందన్నారు. వేల మంది విద్యార్థులు చదువుకుంటున్న బాయ్స్ హబ్‌లో ఆట స్థలం లేకపోడం వల్ల విద్యార్థులు స్పోర్ట్స్‌లో రాణించలేకపోతున్నారు. శారీరకంగా దృఢంగా ఉండాలంటే ఆటస్థలం ప్రధానమైనదన్నారు. వెంటనే బాయ్స్ ఎడ్యుకే షన్ హాల్‌లో ఉన్న సమస్యలు ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో విద్యార్థులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు తిమ్మాపురం యాదగిరి, నీరుడి స్వామి, తదితరులు వున్నారు.

స్థానిక సర్పంచ్ ఎన్నికలలో పోటీకి సన్నద్ధం కావాలి

- గ్రామస్థాయిలో పార్టీని పటిష్టం చేయండి
- చాడ వెంకటరెడ్డి సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు



నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సీపీఐ పార్టీ పోటీకి సన్నద్ధం కావాలని, గ్రామాల్లో పార్టీ బలోపేతం కోసం సీపీఐ కార్యకర్తలు కృషి చేయాలని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ శాసనసభ పక్ష నేత చాడ వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని స్థానిక ఎడ్ల గురువారెడ్డి భవన్‌లో భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) సిద్దిపేట జిల్లా నిర్మాణ కౌన్సిల్ సమావేశం సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జాగిరి సత్యనారాయణ అధ్యక్షతన జరగగా ఈ సమావేశానికి చాడ వెంకటరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ పార్టీ శ్రేణులకు స్థానిక సంస్థల పోరుపై దిశ, నిర్దేశం చేశారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం మత విద్వేషాలు రెచ్చగొడుతూ మతోన్మాదాన్ని ఉసిగొలుపుతున్నదని ఇది దేశ సమగ్రతకు, ఐక్యతకు భంగం వాటిల్లుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో కేంద్రం ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను గ్రామాల్లో ప్రజలకు వివరిస్తామని అన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశగా పాలన సాగాలని సూచించారు. రుణమాఫీ ఆగస్టు 15లోగా రూ.2 లక్షల పూర్తిగా ఎలాంటి కండిషన్లు లేకుండా రైతులకు రుణమాఫీ చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గతంలో రైతులకు ఇచ్చిన రైతుబంధును వెంటనే అమలు చేయాలని అన్నారు. అదే విధంగా సెప్టెంబర్ మాసంలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీకి పార్టీ శ్రేణులు అన్ని మండలాలు, గ్రామాలలో సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కలవేని శంకర్ మాట్లాడుతూ పార్టీ నిర్మాణం కోసం, బలోపేతం కోసం పార్టీ కార్యకర్తలు, ప్రజాసంఘాల నాయకులు నిరంతరం ప్రజల మధ్య ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి మంద పవన్, జిల్లా కార్యవర్గ సభ్యులు గడిపే మల్లేష్, యెడల వనేష్,కిష్టపురం లక్ష్మణ్,కనుకుంట్ల శంకర్,అందే అశోక్, జిల్లా కౌన్సిల్ సభ్యులు గజాభీమకర్ బన్సీలాల్, బోనగిరి రూపేష్, ముంజ గోపి,పిల్లి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు..

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



నవతెలంగాణ-మిరుదొడ్డి

మండల కేంద్రంలో నేరండ్ల వెంకట్ గౌడ్‌కు మిరుదొడ్డి మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు తోట అంజిరెడ్డి ఆధ్వర్యంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు అండగా సీఎం రిలీఫ్ ఫండ్ ఉందన్నారు. నిరుపేద కుటుంబాలకు ఆరోగ్య ఖర్చులు నిమిత్తం ప్రభుత్వం యొక్క అవకాశాన్ని కల్పించడం గర్వకారణం అన్నారు. ఈ కార్యక్రమంలో, గొట్టం భైరయ్య, కాస కిష్టయ్య, గోళ్ల రాములు, అందే బుమగౌడ్, చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-కొండపాక

మండలంలోని పలు గ్రామాలకు చెందిన పలువురికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను మాజీ ఎంపీపీ రాగల సుగుణ దుర్గయ్య బుధవారం పంపిణీ చేశారు. మండలంలోని బందారం, అంకిరెడ్డిపల్లి, దర్గా, సిరసనగండ్ల, రాంపల్లి గిరాయి పల్లి గ్రామాలకు చెందిన పలువురికి సీఎంఆర్ చెక్కులు మంజూరు కాగా లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో పలువురు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించాలి

- జిల్లా అదనపు కలెక్టర్ గరీమ అగర్వాల్



నవతెలంగాణ-సిద్దిపేట కలెక్టరేట్

ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను క్షేత్రస్థాయిలో ఫీల్డ్ విజిట్ చేసి పరిశీలించి ఆన్లైన్లో పొందుపరచాలని జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) గరీమ అగ్రవాల్ అన్నారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో రెవెన్యూ, పంచాయతీ, మున్సిపల్, ఇరిగేషన్ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ల్యాండ్ రెగ్యులరైజేషన్ స్కీమ్ ద్వారా భూములను రెగ్యులరైజ్ చేసుకొనుటకు కోసం గతంలో స్వీకరించిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి ఎల్ఆర్ఎస్ దరఖాస్తులలో ప్రభుత్వ భూమి, రోడ్లు, శిఖం భూములు తదితర వివాదాలు గల భూములు దరఖాస్తు పరిధిలో ఉన్నాయా? లేవా? గమనించి ఎలాంటి వివాదాలు లేని భూములకు మాత్రమే లెవెల్ వన్ అధికారులైన మండల పంచాయతీ అధికారి, రెవెన్యూ ఇన్స్పెక్టర్, ఇరిగేషన్, మున్సిపల్ అధికారులు గుర్తించి ఆన్లైన్లో లెవెల్ టు అధికారులకు నివేదికలు అందించాలని జిల్లా అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి నాగరాజమ్మ, జిల్లా పంచాయతీ అధికారి దేవకీదేవి, కలెక్టరేట్ ఏవో రెహమాన్, మున్సిపల్ కమిషనర్లు, సిబ్బంది, మండల పంచాయతీ అధికారులు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, ఇరిగేషన్ ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ రికార్డులు తనిఖీ

- దాచారంలో డీఎల్పీఓ వెంకటేశ్వర్లు



నవతెలంగాణ-బెజ్జంకి

బుధవారం మండల పరిధిలోని దాచారం గ్రామ పంచాయతీ కార్యలయంలో పౌర మానవ హక్కుల జాతీయ సంస్థ కలెక్టర్‌కు సమర్పించిన ఫిర్యాదు మేరకు డీఎల్పీఓ వెంకటేశ్వర్లు ఎంపీఓ మంజుల, పంచాయతీ కార్యదర్శి సురేశ్, మాజీ సర్పంచ్ పెంటమీదీ శ్రీనివాస్ సమక్షంలో రికార్డులను తనిఖీ నిర్వహించారు. తనిఖీ నివేదికను డీపీఓకు అందజేస్తామని డీఎల్పీఓ తెలిపారు.

సుమారు రూ.14.5 లక్షల అక్రమాలు..?

దాచారం గ్రామ పంచాయతీలో సుమారు రూ.14.5 లక్షల అక్రమాలు చోటుచేసుకున్నాయని మానవ హక్కుల జాతీయ సంస్థ రాష్ట్ర కార్యదర్శి గుండ్ల శివచంద్ర తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ వద్ద శివచంద్ర మాట్లాడారు. ప్రజలు,గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కేటాస్తున్న నిధులు పారదర్శంగా వినియోగించేల అధికారులు, ప్రజాప్రతినిధులు అవినీతి రహిత పరిపాలన అందించడానికి పౌర మానవ హక్కుల జాతీయ సంస్థ పని చేస్తుందన్నారు. బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు సాంకేతిక రంగంలో శిక్షణకు పౌర మానవ హక్కుల జాతీయ సంస్థ తోచిన విధంగా చేయూతనుందిస్తుందని రికార్డుల తనిఖీ విభాగం, రాష్ట్ర కార్యదర్శి నేవూరి రత్నాకర్ తెలిపారు.

సైబర్ నేరాలపై జాగ్రత్తగా ఉండాలి

- పోలీస్ చట్టాలపై అవగాహన



నవతెలంగాణ-నంగునూరు

సైబర్ నేరాలపై జాగ్రత్తగా ఉండాలని రాజగోపాల్ పేట ఎస్ఐ ఎండి.అసిఫ్ తెలిపారు. నంగునూరు మండలం రాజగోపాలపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం ఎస్ఐ, సిద్దిపేట షీటీమ్ బృందం సభ్యులు మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, సైబర్ నేరాల గురించి, గుడ్ టచ్, బ్యాడ్ టచ్, గంజాయి ఇతర మత్తు పదార్థాలు, ఈవిటీజింగ్ నూతన చట్టాల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా మహిళల రక్షణకు పోలీస్ కమిషనర్ ఆదేశానుసారంగా ప్రత్యేక షెడ్యూల్లో భాగంగా కార్యక్రమం నిర్వహించారన్నారు. అపరిచిత వ్యక్తుల మాటలు నమ్మవద్దు, ప్రేమ పెళ్లి అంటూ జీవితాలు నాశనం చేసుకోవద్దని, తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తుంచుకొని ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని సూచించారు. పెద్దలను, గురువులను గౌరవించాలని సూచించారు. ఏదైనా సమస్య ఉంటే వెంటనే సంబంధిత క్లాస్ టీచర్లకు లేదా హెడ్మాస్టర్ కు తెలియపరచాలని లేకపోతే పోలీసులకు కానీ షీ టీమ్స్ ను కానీ సంప్రదించాలని సూచించారు. ఎవరైనా కావాలని వ్యక్తులు చేష్టలు చేసిన అవమానకరంగా మాట్లాడిన వెంటనే డయల్ 100 కు ఫోన్ చేయాలని సిద్దిపేట షీ టీమ్ నెంబర్ 8712667434 కాల్ చేసి సమాచారం అందించాలని సూచించారు. ఫోన్ చేసిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కనకయ్య, ఉపాధ్యాయులు, సిద్దిపేట షీటీమ్ బృందం కిషన్, ఏఎస్ఐ, మహిళా కానిస్టేబుళ్లు మమత, వీణకుమారి, కానిస్టేబుళ్లు ప్రవీణ్, లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

సిరసనగండ్లలో ఉచిత వృద్ధాప్య వైద్య శిబిరం



నవతెలంగాణ-కొండపాక

కొండపాక మండలం సిరసనగండ్ల గ్రామంలో కొండపాక ఆయుర్వేద వైద్యురాలు డాక్టర్ రజిని ఆధ్వర్యంలో బుధవారం ఉచిత వృద్ధాప్య వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరంలో 50 ఏళ్లకు పైబడిన వృద్ధులకు సాధారణంగా వచ్చే మోకాళ్ళ నొప్పులు, నడుము నొప్పి, మధుమేహం, రక్తపోటు, కడుపులో మంట, మలబద్ధకం, జలుబు, దగ్గు, మూత్ర సంబంధమైన వ్యాధులు, స్త్రీలకు సంబంధించిన అనారోగ్య సమస్యలతో పాటు పలు అనారోగ్య సమస్యలు గల 129 మందికి పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. వృద్ధులకు గల అనారోగ్య సమస్యలపై అవగాహన కల్పించారు. వైద్య శిబిరంలో ఫార్మసిస్ట్ శివ, డీపీఎంఓ భానుతేజ, రమేష్ ఆయుష్ సిబ్బంది పాల్గొన్నారు.

బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు ఘన సన్మానం



నవతెలంగాణ-మద్దూరు

మద్దూరు మండలంలోని గాగిలాపూర్ ప్రాథమిక కొన్నత పాఠశాలలో పనిచేసి బదిలీపై వెళ్లిన గుడిసె అంజయ్య, స్వర్ణ కుమార్, బూర్గు కనకయ్య, నర్సింలు, పాఠశాలకు నూతనంగా వచ్చిన ఉపాధ్యాయుడు హరి ప్రసాద్‌కు పాఠశాలలో బుధవారం సన్మాన కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ప్రేమ్ కుమార్, ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా స్పెషల్ అధికారి రాధిక, ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి ఎంతో గొప్పదని దేశ పౌరులను తయారు చేసేది ఉపాధ్యాయులేనని కొనియాడారు. బదిలీలనేవి సహజ మని ఎక్కడి వెళ్లినా నిబద్ధతతో పనిచేసే మంచి పేరు ప్రతిష్టలు తెచ్చుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మేక మల్లేశం, మాజీ సర్పంచ్ బొల్లు కృష్ణవేణి చంద్రమౌళి, ఉపాధ్యాయులు అంజనేయులు, సుహాసిని, అంగన్వాడి టీచర్ అరుణాజ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

'స్వాతంత్ర్య భారత జాతీయ పతాకం' పండుగ క్యాన్వాస్ చిత్రం ఆవిష్కరణ



నవతెలంగాణ-సిద్దిపేట

78వ భారత స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని రుస్తుం ఆర్ట్ గ్యాలరీలో 'స్వతంత్ర భారత జాతీయ పతాకం' పండుగ క్యాన్వాస్ చిత్రాన్ని అంతర్జాతీయ చిత్రకారులు రుస్తుం బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ, "స్వాతంత్ర్య పర్వం, భారతజాతికి గర్వం, ఆనందలే సర్వం" ఎన్నో కష్టనష్టాలకు ఓర్చి దాస్య శృంఖలాలను ఛేదించి, ఎందరో ప్రాణత్యాగధనుల పుణ్యఫలం మనం అనుభవించే స్వాతంత్ర్యం అని అన్నారు. ప్రతి భారతీయుడు సగర్వంగా తలెత్తుకొని భారత జెండా పండుగను జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఏఎఫ్ అధ్యక్షురాలు జులేఖరుస్తుం, నైరూప్య చిత్రకారుడు సహీంరుస్తుం, అసిస్టెంట్ ప్రొఫెసర్ రుబీనారుస్తుం, మహ్మద్ సాధిక్, మహ్మద్ రహీమ్ తదితరులు పాల్గొన్నారు.

పీఏసీఎస్ చైర్మెన్, వైస్ చైర్మెన్‌ను కైవసం చేసుకున్న కాంగ్రెస్



నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల ప్రాథమిక సహకార సంఘం చైర్మెన్, వైస్ చైర్మెన్ పదవులను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది. చైర్మెన్‌గా మేరుగు కృష్ణ, వైస్ చైర్మెన్ గా వెలుగల శ్రీనివాస్ లను కార్యవర్గ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గతంలో చైర్మెన్‌గా పనిచేసిన బీఆర్ఎస్ పార్టీకి చెందిన వంగ చంద్రారెడ్డి వ్యవహార శైలి నచ్చక పోవడంతో రెండు రోజుల క్రితం ప్రవేశ పెట్టిన అవిశ్వాస తీర్మానం ద్వారా పదవిని నుంచి తప్పించిన సంగతి విదితమే. కాగా బుధవారం జిల్లా సహకార శాఖ అధికారి కరుణ సమక్షంలో ఏర్పాటు చేసిన సమావేశంలో 12 మంది సభ్యులు నూతన చైర్మెన్, వైస్ చైర్మెన్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కాగా మాజీ చైర్మెన్ చంద్రారెడ్డి సమావేశానికి గైర్హాజరయ్యారు.

సీఎస్ఆర్ సహకారంతో ఏనగుర్తిలో బోరు ప్రారంభోత్సవం

- కొబ్బరికాయలు కొట్టి పనులు ప్రారంభం
- కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు



నవతెలంగాణ-దుబ్బాక రూరల్

అక్బర్ పేట భూంపల్లి మండల పరిధిలోని ఏనగుర్తి గ్రామంలో తాగునీటి సమస్యతో గ్రామస్తులు ఇబ్బంది పడుతున్నారు. దీంతో గ్రామస్తులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు దుబ్బాక నియోజకవ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్లారు. కాగా బుధవారం త్రాగునీటి సమస్య పరిష్కారానికి స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ ద్వారా సిఎస్ఆర్ సహకారంతో బోర్ వేయడానికి దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్, తాజా మాజీ సర్పంచ్ గుండా శంకర్, కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించారు. కార్యక్రమంలో ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు కమటం మల్లేశం, మండల ట్రెజరీ ఇస్తారు చిన్న యాదగిరి, మాజీ టెలికం బోర్డు మెంబర్ పాతూరి శ్రీనివాస్ గౌడ్, బాల్తే వెంకటేశం, గ్రామ శాఖ అధ్యక్షుడు ఇస్తారు యాదగిరి, సుభాష్ పాల్గొన్నారు

కార్మికుల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తాం



నవతెలంగాణ -గజ్వేల్

కార్మికుల సంక్షేమం కోసమే పనిచేస్తామని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మెన్ నేతి చిన్న రాజమౌళి, కమిషనర్ గోల్కొండ నరసయ్య అన్నారు. బుధవారం మున్సిపల్ సిబ్బందికి కార్మికులకు నూతన దుస్తులను పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ ప్రతి ఏడాది కార్మికులకు దుస్తులు పంపించేస్తున్నామని వారు అన్నారు. మున్సిపల్ పరిధిలో అనేక సేవలందిస్తున్నారని వారి సేవలకు వెలకట్ట లేదన్నారు. నిత్యం మురికిలో ఉంటూ ప్రజలకు నిత్యం సేవలందిస్తూ ముందుకు సాగుతున్నట్లు వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు ఉప్పల మెట్టయ్య, చందనా రవీందర్, భాగ్యలక్ష్మి దుర్గ ప్రసాద్, చందు తదితరులు పాల్గొన్నారు.

మహిళలు రుణాలను సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ మెప్మా ఆధ్వర్యంలోమహిళ సంఘాలకు రూ.లక్ష నుంచి రూ.20 లక్షల వరకు ఇస్తున్న బ్యాంకు రుణాలను సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్మెన్ ఆకుల రజిత సూచించారు. బుధవారం హుస్నాబాద్ మున్సిపల్ కార్యాలయంలో టౌన్ లెవెల్ బ్యాంకర్స్ బ్యాంకర్స్ కమిటీ (టీఎల్‌బీసీ) సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళా శక్తి కార్యక్రమాలలో పట్టణానికి మంజూరైనటువంటి రుణాలలో వ్యక్తిగత రుణాలు, గ్రూపు రుణాలకు దరఖాస్తులు సమాఖ్య ల వారిగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తులను పరిశీలించి సంబంధించిన యూనిట్స్ కి ఆర్థిక సహాయాన్ని అందించాలని బ్యాంకు మేనేజర్లను కోరారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ టి మల్లికార్జున్, టౌన్ మిషన్ కో ఆర్డినేటర్ రాజు మేనేజర్లు ఆర్పీలు, సభ్యులు పాల్గొన్నారు

హుస్నాబాద్‌లో హర్ ఘర్ తిరంగా కార్యక్రమం



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ పట్టణంలో బుధవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులతో హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో పొడవైన త్రివర్ణ పతాక జెండాతో ఊరేగింపు నిర్వహించారు. సెంటర్ ఫర్ కల్చరల్ రిసోర్స్ అండ్ ట్రైనింగ్ న్యూఢిల్లీ సౌజన్యంతో విద్యార్థినీ విద్యార్థులకు డ్రాయింగ్ క్విజ్, ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొండ్లె వాసుదేవరెడ్డి, సీసీఆర్పీ డీఆర్పీ పంజా రాజమల్లు, సువర్ణ లీల, రజిత, బింగి మార్కండేయ ,భాస్కరాచారి, ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు లక్కిరెడ్డి వీరారెడ్డి, రాజేందర్, రమేష్ వెంకట మల్లు, పీడీ శ్రీనివాస్, శ్రీధర్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు

పోగొట్టుకున్న మొబైల్ బాధితులకు అందజేత



నవతెలంగాణ-రాయపోల్

పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ సీఈఐఆర్ టెక్నాలజీతో మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకుని తిరిగి బుధవారం బాధితులకు అప్పగించామని దౌల్తాబాద్ ఎస్సై శ్రీరామ్ ప్రేమ్ దీప్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దౌల్తాబాద్ మండల కేంద్రానికి చెందిన వడ్ల భూదమ్మ 8 నెలల క్రితం మొబైల్ పోగొట్టుకున్నారు. బాధితులు దౌల్తాబాద్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన సీఈఐఆర్ వెబ్సైట్లో ఫోన్ ఐఎంఈఐ నెంబర్ ను ఎంటర్ చేసి, బ్లాక్ చేశారు. ఈ వెబ్సైట్ ద్వారా వారి వివరాలతో కూడిన సమాచారం రాగానే ఫోన్ దొరికిన వ్యక్తుల నుంచి ఫోన్ నులు స్వాధీనం చేసుకుని, పోగొట్టుకున్న బాధితురాలికి ఫోన్ అందజేశామన్నారు. ఫిర్యాదుదారులు సంతృప్తి వ్యక్తం చేస్తూ పోలీసులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఎవరైనా ఫోన్ పోగొట్టుకున్న, గుర్తుతెలియని వ్యక్తులు దొంగతనంగా ఎత్తుకొనిపోయిన, వారు వెంటనే సీఈఐఆర్ ద్వారా కోల్పోయిన మొబైల్ ఫోన్ తిరిగి పొందే అవకాశం ఎక్కువగా ఉంటుందని తెలిపారు.ఈ పోర్టల్ ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో రైతు మృతి

నవ తెలంగాణ - కొండపాక

ప్రమాదవశాత్తు విద్యుదాఘాతంతో రైతు మృతి చెందిన సంఘటన కొండపాక మండలం గిరాయిపల్లి గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది. వివరాలు... గిరాయిపల్లి గ్రామానికి చెందిన రైతు మైలారం సంతోష్ కుమార్ చారి తన వ్యవసాయ పొలంలో ట్రాక్టర్ తో పొలం దున్నడానికి వెళ్తున్న క్రమంలో విద్యుత్ వైరు ట్రాక్టర్ కు తగిలి విద్యుత్ ఘాతానికి గురయ్యాడు. విద్యుత్ షాక్ రావడంతో ఆయన స్పృహ కోల్పోయాడు. వెంటనే పరిసర ప్రాంత రైతులు చూసి సిద్దిపేట ఆసుపత్రికి తరలిస్తుండగా మధ్యలో మృతి చెందాడు. త్రీ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

అప్పుల బాధతో వ్యక్తి మృతి

- ఎస్సై అపూర్వ రెడ్డి

నవతెలంగాణ -సిద్దిపేటరూరల్

అప్పుల బాధతో వ్యక్తి మృతి చెందిన ఘటన సిద్దిపేట రూరల్ మండల పరిధిలోని రాఘవాపూర్ పిట్టల వాడ వద్ద చోటు చేసుకుంది. ఎస్సై అపూర్వ రెడ్డి తెలిపిన వివరాలు.. పుల్లూరు గ్రామానికి చెందిన కొమ్ము శ్రీనివాస్ (43) కూలి పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఈనెల నాలుగో తేదీన ఆదివారం సిద్దిపేటకు వెళుతున్నాను అని ఇంట్లో చెప్పి వెళ్లిపోయాడు. అప్పటినుంచి ఇంటికి తిరిగి రాలేదు. గతంలో అప్పులు ఇచ్చినవారు ఇంటికి వచ్చి అడిగినప్పుడల్లా రెండు మూడు సార్లు ఇంటి నుంచి వెళ్లిపోయి తిరిగి వచ్చేవాడు కానీ బుధవారం రాఘవపూర్ పిట్టల వాడ వద్ద చెట్టుకు ఉరి వేసుకొని చనిపోయాడు. అప్పుల బాధతో చనిపోయాడాని ఎటువంటి అనుమానం లేదని భార్య తార ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

డెంగ్యూ ఫీవర్‌తో జర భద్రం

- విజృంభిస్తున్న డెంగ్యూ...పదుల సంఖ్యలో రోగులు
- ప్రయివేటు ఆసుపత్రిలో రూ.3 నుంచి 4 లక్షల ఖర్చు
- ప్రభుత్వ ఆసుపత్రికి అడపదడపా రోగుల సంఖ్య
- గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ సాయికిరణ్

నవతెలంగాణ-గజ్వేల్ రూరల్

గజ్వేల్ నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాల్లో డెంగ్యూ వ్యాధి విజృంభిస్తుంది. ప్రభుత్వ ప్రయివేటు ఆసుపత్రులకు డెంగ్యూ లక్షణాలతో బాధితులు క్యూ కడుతున్నారు. గజ్వేల్ ప్రభుత్వ, ప్రయివేటు ఆస్పత్రుల్లో నిత్యం 20-30 మంది డెంగీ లక్షణాలతో వెళ్తున్నారు. ఇటీవల వరుసగా 10 రోజుల పాటు భారీ వానలు కురిశాయి. మరోవైపు హైదరాబాద్ లోనూ కేసుల సంఖ్య పెరుగుతోంది. గజ్వేల్ ఆసుపత్రికి ప్రతి 20 ఓపీ కేసుల్లో 2-5 మందికి డెంగ్యూ నిర్ధారణ కేసులు వస్తున్నట్లు డాక్టర్లు తెలిపారు. ఆగస్టు, సెప్టెంబరులో కేసుల తీవ్రత ఎక్కువగా ఉంటుందని వైద్యులు అంటున్నారు. డెంగ్యూ బారిన పడి చికిత్స తీసుకోవడం కంటే ముందు జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా వ్యాధి సోకకుండా ఎవరికి వారు కాపాడుకోవచ్చునని సూచిస్తున్నారు. డెంగ్యూ వ్యాధి వల్ల ప్లేట్‌లెట్లు తగ్గడం కంటే రక్తపోటు వస్తుంది. జ్వరం వచ్చి తగ్గుముఖం పట్టినప్పుడు ప్లేట్‌లెట్లు తగ్గడం, బీపీ పడిపోవడం వంటివి జరుగుతుంటాయి. రోగుల్లో రక్తపోటు పర్యవేక్షిస్తూ తగ్గితే వెంటనే ఫ్లూయిడ్స్ అందించాలని డాక్టర్లు చెపుతున్నారు. కొందరిలో ఒకటి రెండు రోజుల పాటు జ్వరం వచ్చి తగ్గిపోతుంది. కొందరిలో తీవ్రమైన తలనొప్పి, జ్వరం, వెన్నెముక, కండరాళ్ల నొప్పులు, కనుగుడ్ల వెనుక భాగంలో నొప్పి ఎక్కువగా ఉంటుంది. ఇలాంటి లక్షణాలతో జ్వరం వస్తే వెంటనే ఎన్ఎస్1 యాంటిజెన్ పరీక్ష చేయించుకోవాలని ఆరోగ్య నిపుణలు చెబుతున్నారు.



గజ్వేల్ నియోజకవర్గంలో డెంగ్యూ పరిస్థితి

గజ్వేల్ నియోజకవర్గం లోని 8 మండలాల్లో ప్రభుత్వ ఆసుపత్రిలో నమోదైన డెంగు కేసులు ఇలా ఉన్నాయి. గజ్వేల్ డివిజన్ పరిధిలో మొత్తం 7 డెంగ్యూ కేసులు నమోదయ్యాయి. గజ్వేల్ మండల పరిధిలో 3 డెంగ్యూ కేసులు నమోదైనట్లు వైద్యులు తెలిపారు. అంతేకాకుండా కొండపాక మండలంలో ఒకటి, జగదేవ్‌పూర్ మండలంలో ఒకటి, మిగతా మండలాలు ములుగులో ఒక్క కేసు,వర్గల్ లో ఒక్క కేసు, రాయపోల్ ఒక్క కేసు నమోదయ్యాయి. మార్కుక్, తూప్రాన్, కుకునూర్ పల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో డెంగ్యూ కేసులు నమోదు కాలేదు.

డెంగ్యూ జ్వరం చికిత్స...

డెంగ్యూ ఇన్ఫెక్షన్ చికిత్సకు నిర్దిష్టమైన ఔషధం లేదు. డెంగ్యూ జ్వరం ఉందని అనుకుంటే, విశ్రాంతి తీసుకోవాలి. పుష్కలంగా ద్రవాలు త్రాగాలి. మూత్రవిసర్జన తగ్గడం, నోరు ,పెదవులు పొడిబారడం, నీరసం,గందరగోళం, జలుబు,చేతులు, కాళ్లు బిగుసుకుపోవడం వంటి లక్షణాలు ఉంటే వెంటనే వైద్యుడిని సంప్రదించాలి. ఓవర్-ది-కౌంటర్ ఔషధం పారాసెటమాల్ కండరాల నొప్పి, జ్వరాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది. కానీ డెంగ్యూ జ్వరం ఉంటే, డెంగ్యూ జ్వరం రక్తస్రావం సమస్యలు అధికమవుతాయి. ఈ ప్రమాదాన్ని నివారించడానికి డాక్టర్ సలహా లేకుండా పారాసెటమాల్ మినహా ఇతర మందులను తీసుకోకూడదు. జ్వరం తగ్గిన మొదటి 24 గంటల్లో అనారోగ్యంగా అనిపించడం ప్రారంభిస్తుంది. డెంగ్యూ జ్వర సమస్యల కోసం తనిఖీ చేయడానికి వెంటనే ఆసుపత్రికి వెళ్లాలి.

డెంగ్యూ జ్వరాన్ని ఎలా నివారించాలి...

డెంగ్యూ జ్వరాన్ని నివారించడానికి ఉత్తమ మార్గం సోకిన దోమల నుండి కాటును నివారించడం. ఇంటి లోపల దోమ తెరలను ఉపయోగించండి. బయట ఉన్నప్పుడు, పొడవాటి చేతుల చొక్కా, పొడవాటి ప్యాంటును సాక్స్‌లోఉంచిధరించండి.అందుబాటులో ఉంటే, ఇంట్లో ఎయిర్ కండిషనింగ్ ఉపయోగించండి. విండో, డోర్ స్క్రీన్‌లు సురక్షితంగా,రంధ్రాలు లేకుండా ఉన్నాయని నిర్ధారించుకోండి. నిద్రపోయే ప్రదేశంలో స్క్రీన్ లేదా ఎయిర్ కండిషన్ చేయకపోతే, దోమతెరను ఉపయోగించండి. డెంగ్యూ లక్షణాలు ఉంటే, మీ వైద్యుడిని సంప్రదించండి. దోమల జనాభాను తగ్గించడానికి, దోమలు వృద్ధి చెందే ప్రదేశాలను వదిలించుకోండి. బకెట్ల నుంచి నిలిచిపోయిన నీటిని ఖాళీ చేయండి. ఇంట్లో ఎవరికైనా డెంగ్యూ జ్వరం వచ్చినట్లయితే, మిమ్మల్ని ,ఇతర కుటుంబ సభ్యులను దోమల నుంచి రక్షించుకోవాలి. మీరు చేసే ప్రయత్నాల గురించి ప్రత్యేకించి అప్రమత్తంగా ఉండండి. వ్యాధి సోకిన కుటుంబ సభ్యుడిని కుట్టిన దోమలు మీ ఇంటిలోని ఇతరులకు ఇన్ఫెక్షన్ వ్యాపిస్తాయి.

డెంగ్యూ జ్వరం లక్షణాలు....

డెంగ్యూ జ్వరం అనేది బాధాకరమైన, బలహీనపరిచే దోమల ద్వారా సంక్రమించే వ్యాధి. రెండవసారి డెంగ్యూ వైరస్ సోకిన వ్యక్తులు తీవ్రమైన వ్యాధిని అభివృద్ధి చేసే ప్రమాదం చాలా ఎక్కువ. డెంగ్యూ జ్వరం లక్షణాలు అధిక జ్వరం, దద్దుర్లు, తలనొప్పి, కండరాలు,కీళ్ల నొప్పులు. కొన్ని తీవ్రమైన కేసులు రక్తస్రావం షాక్‌కు దారితీస్తాయి, ఇది ప్రాణాంతకమవుతుంది.

డెంగ్యూ జ్వరం కారణాలు...

డెంగ్యూ జ్వరం నాలుగు దగ్గరి సంబంధం ఉన్న డెంగ్యూ వైరస్‌లలో ఏదైనా ఒక దాని వల్ల వస్తుంది. ఈ వైరస్‌లు వెస్ట్ నైల్ ఇన్ఫెక్షన్, ఎల్లో ఫీవర్‌కి కారణమయ్యే వైరస్‌లకు సంబంధించినవి. సోకిన వ్యక్తి చుట్టూ ఉండటంతో మీరు డెంగ్యూ జ్వరం పొందలేరు. బదులుగా, డెంగ్యూ జ్వరం దోమల కాటు ద్వారా వ్యాపిస్తుంది. సోకిన దోమ మరొక వ్యక్తిని కుట్టినప్పుడు, వైరస్ ఆ వ్యక్తి రక్తప్రవాహంలోకి ప్రవేశించి ఇన్ఫెక్షన్ కలిగిస్తుంది. మీరు డెంగ్యూ జ్వరం నుంచి కోలుకున్న తర్వాత, మీకు సోకిన వైరస్‌కు దీర్ఘకాలిక రోగనిరోధక శక్తి ఉంటుంది. కానీ ఇతర మూడు డెంగ్యూ జ్వరం వైరస్ రకాలకు కాదు. భవిష్యత్తులో మీరు ఇతర మూడు రకాల వైరస్‌ల ద్వారా మళ్లీ సోకవచ్చని దీని అర్థం. మీకు రెండవ, మూడవ లేదా నాల్గవ సారి డెంగ్యూ జ్వరం ఉంటే, తీవ్రమైన డెంగ్యూ జ్వరం వచ్చే ప్రమాదం పెరుగుతుంది.

డెంగ్యూ జ్వరం నిర్ధారణ.

డెంగ్యూ వైరస్ లేదా ప్రతిరోధకాలను తనిఖీ చేయడానికి రక్త పరీక్షలతో వైద్యులు డెంగ్యూ సంక్రమణను నిర్ధారిస్తారు. మీరు ప్రయాణం తర్వాత అనారోగ్యంతో ఉంటే, మీ వైద్యుడికి చెప్పండి. ఇది డెంగ్యూ ఇన్ఫెక్షన్ వల్ల మీ లక్షణాలు సంభవించిన సంభావ్యతను అంచనా వేయడానికి మీ వైద్యుడిని అనుమతిస్తుంది. డెంగ్యూ జ్వరాన్ని నిర్ధారించడానికి వైద్యులు రక్త పరీక్షల కలయికను సూచించవచ్చు.

పరిశుభ్రత పాటిస్తే డెంగ్యూని నివరించోచ్చు



ప్రస్తుతం సీజనల్ వ్యాధులు ప్రజలే సమయం వర్షాకాలం. ప్రస్తుతం అన్ని వ్యాధులు ఈ కాలంలో అధికమవుతాయి. ప్రజలు ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే ఎలాంటి వ్యాధులు అధికమవవు. అంతేకాకుండా ఇంటిలో దోమలు రాకుండా దోమతెరలు కాయిల్స్ ఆల్ అవుట్ వంటి లిక్విడ్లను సాయంత్రం పూట వాడాలి. డెంగ్యూకు ప్రధాన కారణం దోమ కాటుకు గురవడం. ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంటే ఎలాంటి దోమ ఇంటివైపు కన్నెత్తి కూడా చూడకుండా ఉంటుంది. అధిక తలనొప్పి, అలసట, కాళ్లు లాగడం, వంటి నొప్పులు, ఉంటే వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి రావాలని ఆయన కోరారు.

-గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ సాయికిరణ్

పేకాట స్థావరంపై టాస్క్ ఫోర్స్, గజ్వేల్ పోలీసుల దాడి

- 8 మంది అరెస్టు,6 బైక్‌లు,రూ.25 వేలు స్వాధీనం



నవతెలంగాణ-గజ్వేల్ రూరల్

పేకాట స్థావరంపై సిద్దిపేట టాస్క్ ఫోర్స్ గజ్వేల్ పోలీసులు దాడులు నిర్వహించారు. బుధవారం గజ్వేల్ పట్టణ శివారులో కొంతమంది వ్యక్తులు కలిసి పేకాట ఆడుతున్నారని నమ్మదగిన సమాచారంపై పోలీసులు అక్కడికి వెళ్లారు. సిద్దిపేట టాస్క్ ఫోర్స్, గజ్వేల్ పోలీసులు కలిసి వెళ్లి రైడ్ చేశారు. ఈ దాడుల్లో 8 మంది వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి రూ. 25వేలు,8 మొబైల్ ఫోన్లు, 6 మోటార్ సైకిల్ స్వాధీనం చేసుకున్నారు. ఈ పేకాట ఆడుతూ దొరికినవారు బూర్గుపల్లి కరుణాకర్ గ్రామం బయ్యారం,గజ్వేల్ పట్టణంకు చెందిన సుంకరి నరేష్ , బట్టు బలరామ్ రెడ్డి, చింత సంతోష్ , దామర అంజయ్య,గుండాడి విజయ్ కుమార్,చిక్కుడు కృష్ణ, బట్టు చంద్రశేఖర్ రెడ్డి గ్రామం ప్రజ్ఞాపూర్ లపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ అధికారులు మాట్లాడుతూ గ్రామాలలో, పట్టణాలు, ఫామ్ హౌస్ ల్లో, ఇళ్లల్లో పేకాట, బహిరంగ ప్రదేశంలో జూదం వాడడం చట్టరీత్యా నేరమన్నారు. చట్టవ్యతిరేకమైన కార్యక్రమాలు ఎవరైనా నిర్వహిస్తున్నట్లు తెలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నటు సమాచారం ఉంటే వెంటనే సిద్దిపేట టాస్క్ ఫోర్స్ అధికారుల నెంబర్లు 8712667445, 8712667446, 8712667447 లకు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామన్నారు.

ఇందిర మహిళా శక్తి కార్యక్రమం అమలుపై అవగాహన



నవతెలంగాణ-చేర్యాల

ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం అమలుపై చేర్యాల పట్టణంలో ఉన్న సమాఖ్య రిసోర్స్ పర్సన్‌లకు అవగాహన కార్యక్రమాన్ని పట్టణ కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో బుధవారం మున్సిపల్ కమిషనర్, మెప్మా పీడీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మెప్మా పీడీ హనుమంతారెడ్డి మాట్లాడుతూ పట్టణంలో గల సంఘాల వారికి ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం ద్వారా ఆసక్తి గల రంగాలలో వ్యాపార పరంగా అభివృద్ధి చెందుటకై వారికి ప్రత్యేకంగా వివిధ బ్యాంకులు, స్త్రీనిధి నుంచి రుణాలు మంజూరు చేస్తారని తెలిపారు. దీని ద్వారా ఆర్థికంగా మహిళలు బలోపేతం అయ్యేటట్టు ముఖ్య పాత్ర వహిస్తుందన్నారు. కమిషనర్ నాగేందర్ మాట్లాడుతూ మహిళా సంఘాలకు బ్యాంకు రుణాలతో పాటు వ్యక్తిగత రుణాలు ఇవ్వడం జరుగుతుందని ఆసక్తి గల సంఘ సభ్యులు సమైక్య నందు దరఖాస్తు చేసుకొని రుణ లబ్ధి పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారి కృష్ణ, ఏడిఎంసీ సంతోషిమాత, వివిధ బ్యాంకు అధికారులు, వివిధ వార్డుల నుంచి రిసోర్స్ పర్సన్స్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ యువకుడు మృతి



నవతెలంగాణ-రాయపోల్

రాయపోల్ మండలం వడ్డేపల్లి గ్రామం గుర్రాల సోఫా సమీపంలో సోమవారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగగా ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతిచెందగా, మరొకరి పరిస్థితి విషమంగా ఉంటే చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించగా ఆస్పత్రిలో చికిత్స పొందుతూ బుధవారం తెల్లవారుజామున మృతి చెందాడు. రాయపోల్ ఎస్ఐ తెలిపిన వివరాలు.. సోమవారం సాయంత్రం చేగుంట వైపు వెళుతున్న డీసీఎం వడ్డేపల్లి గుర్రాల సోఫా సమీపంలో అతివేగంగా వెళుతూ ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టింది. దౌల్తాబాద్ మండలం మాచిన్ పల్లి గ్రామానికి చెందిన మామిండ్ల నవీన్, మామిండ్ల వంశీ గజ్వేల్ వైపు వెళ్తుండగా డీసీఎం వాహనం బలంగా ఢీకొట్టడంతో ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతి చెందారు. రాయపోల్ మండలం ఎల్కల్ గ్రామానికి చెందిన డీసీఎం డ్రైవర్ వడ్లకొండ రాకేష్ (22)కు తీవ్ర గాయాలు కాగా పరిస్థితి విషమంగా ఉండగా చికిత్స నిమిత్తం గజ్వేల్ ఏరియా ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మెరుగైన చికిత్స నిమిత్తం లక్ష్మక్క పల్లి ఆర్వీఏ ఆసుపత్రి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ డీసీఎం డ్రైవర్ రాకేష్ (22) బుధవారం తెల్లవారుజామున మృతి చెందాడు. మృతుడి కుటుంబాల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు రాయపోల్ ఎస్సై రఘుపతి తెలిపారు.

'రక్తదానం' ప్రాణాలు కాపాడే సంజీవని



నవ తెలంగాణ రాయపోల్:

రక్తదానం మహాదానం అన్ని దానాలలోకెల్లా రక్త దానం చాల గొప్పది. ప్రాణాలు కోల్పోయే స్థితి నుంచి ఎంతోమంది ప్రాణాలను రక్షించవచ్చు. రక్తదానం చేద్దాం ప్రాణా దాతలుగా నిలుద్దామని అవుసులపల్లి మహేందర్ అన్నారు. బుధవారం లక్ష్మక్క పల్లి ఆర్వీఎం ఆస్పత్రిలో ఓ పాజిటివ్ రక్తం అత్యవసరం ఉందని తెలుసుకుని స్పందించి వెంటనే ఆస్పత్రికి వెళ్లి మహేందర్ రక్తం దానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ ప్రాంతంలోనైనా కులమత బేధాలు లేకుండా ఎవరికైనా సరే అత్యవసరంగా ఉంటే రక్తదానం చేసి ప్రాణాలు కాపాడాలన్నారు. దౌల్తాబాద్ మండలం గోవిందా పూర్ గ్రామానికి చెందిన బైండ్ల భరత్ తీవ్ర అనారోగ్యంతో బాధపడుతుండగ శాస్త్ర చికిత్స నిమిత్తం అత్యవసరంగా ఓ పాజిటివ్ రక్తం అవసరం ఉందని తెలియగానే వెంటనే ఆర్వీఎం ఆసుపత్రికి వెళ్లి రక్తదానం చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. మన శరీరంలో ఉండే పాత రక్త కణాలు తొలగిపోయి కొత్త రక్తకణాలు ఉత్పత్తి అవుతాయని వాటి ద్వారా ఉత్సాహంగా ఆరోగ్యంగా ఉంటామ న్నారు. అత్యవసర సమయ ంలో రక్తదానం చేయడానికి మేము ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామని ఎంతో మంది ప్రాణాలు రక్షించడానికి వీలుంటుందని అలా మన ద్వారా రక్తాన్ని స్వీకరించిన వారు కోలుకొని వారి ముఖములో వ్యక్తం చేసే సంతోషం గొప్ప వరంలాంటిదన్నారు. అత్యవసర సమయంలో రక్త దానం చేసిన మహేందర్ కు భరత్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

తై బజార్ రుసుం అడిగిన వ్యక్తిపై దాడి

నవతెలంగాణ-దుబ్బాక

తై బజార్ రుసుం అడిగిన ఓ వ్యక్తిపై ఆ దుకాణం నిర్వాహకులు దుర్భాషలాడుతూ దాడి చేయగా ముగ్గురిపై ఎస్సీ ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదైంది. దుబ్బాక ఎస్ఐ వీ.గంగరాజు తెలిపిన వివరాలు దుబ్బాక పట్టణ కేంద్రంలోని బస్టాండ్ ఎదురుగా మోహన్ లాల్ అతని భార్య మేకాదేవి శ్రీ బాలాజీ స్వీట్ షాప్ ను నిర్వహిస్తున్నారు. షాప్ ముందర పెట్టుకున్న మిర్చి, సమోసాల బండికి తై బజార్ రుసుం చెల్లించాలని తైబజార్ నిర్వాహకులు గత కొద్ది రోజులుగా కోరుతున్నారు. తై బజార్ ఇవ్వకపోగా బుధవారం స్వీట్ షాప్ యజమాని, అతని భార్య దుర్భాషలాడుతూ తై బజార్ నిర్వాహకుడైన బావాజీ రమేష్ పైదాడి చేసి నెట్టేసింది. బావాజీ రమేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు స్వీట్ షాప్ యజమాని,అతని భార్యతో పాటు మరొకరిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేశామని ఎస్ఐ తెలిపారు.

ప్రజలకు మెరుగైన వైద్య సేవాలందించండి

- సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
- వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత తప్పక పాటించాలి
- అదనపు కలెక్టర్ గరీమా అగర్వాల్



నవతెలంగాణ - దుబ్బాక రూరల్

పరిసరాల పరిశుభ్రతతోనే వ్యాధులు దూరం అవుతాయని, సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా అదనపు కలెక్టర్ గరీమా అగర్వాల్ అన్నారు. బుధవారం దుబ్బాక మండల పరిధిలోని తిమ్మాపూర్ పీహెచ్సీని ఆకస్మికంగా తనిఖీ చేశారు . అనంతరం ఆస్పత్రి రికార్డులతో పాటు పల్లె దవాఖాన రికార్డులను పరిశీ లించారు. అనంతరం ఫీవర్ , డెంగ్యూ జ్వరాల సర్వే వివరాలను ఆరా తీశారు. ఆస్పత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలను అందించా లన్నారు. పిల్లలకు వ్యాక్సినేషన్ సక్రమంగా జరుగుతుందా లేదా అని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమం లో డా.కె.ఆనంద్, డిప్యూటీ సివిల్ సర్జన్,పీఓ-ఎంహెచ్ఎన్, డాక్టర్ ఎస్.రేవతి డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్ఓ సిద్దిపేట, డాక్టర్ ఎం.శ్రీనివాస్, డిప్యూటీ డీఎంఅండ్ హెచ్ఓ గజ్వేల్, గ్రామ ప్రత్యేక అధికారి, తహసీల్దార్ వెంకట్ రెడ్డి , ఎంపీడీవో భాస్కర్ శర్మ, ఎంపీ ఓ నరేందర్ రెడ్డి, ఉన్నారు.

త్వరలోనే రీజనల్ రింగ్ రోడ్డు పనులకు శంకుస్థాపన

- మెదక్ ఎంపీ రఘునందన్ రావు



నవతెలంగాణ-గజ్వేల్

కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్న రీజనల్ రింగ్ రోడ్డు పనులకు అక్టోబర్ చివరి మాసంలో శంకుస్థాపన చేస్తున్నట్లు మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు అన్నారు. బుధవారం బీజేపీ పార్టీ నాయకులు జస్వంత్ రెడ్డి ఇంటిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ట్రిబుల్ ఆర్ రోడ్డును విస్తరించి వ్యాపారంగా మరింత అభివృద్ధికి తోడ్పాటు అందిస్తుందని పేర్కొన్నారు. రీజనల్ రింగ్ రోడ్డు పూర్తయితే వ్యాపారులకు వ్యవసాయ రంగానికి, పాలా ఉత్పత్తికి దారులకు ఎంతో ఉపయోగపడు తుందన్నారు. మెదక్ జిల్లాలో 180 ఎకరాల ఫారెస్ట్ గుండా వెళుతుందని ఇందుకు భూమిని ఇతర ప్రాంతంలో ఇచ్చేందుకు ప్రభుత్వం ముందుకొచ్చిందన్నారు. ఒక గజ్వేల్ ప్రాంతంలోనే 980 ఎకరాల భూమి సేకరిస్తున్నట్లు చెప్పారు. సంగారెడ్డి, నర్సాపూర్, తూప్రాన్, జగదేవ్‌పూర్, మర్కుక్ తదితర మండలాల్లో రోడ్డు వెళుతుందని చెప్పారు. ఇందులో భాగంగా తూప్రాన్ మండలంలో 17 గ్రామాలలో 14 కిలోమీటర్లు, నర్సాపూర్లో 8 గ్రామాలలో 28 కిలోమీటర్లు, భూమి పోతుందని ఆయన పేర్కొన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో రీజినల్ రింగ్ రోడ్డు ముందుకు వెళుతుందని చెప్పారు. ఈ విలేకరుల సమావేశంలో బీజేపీ నాయకులు జస్వంత్ రెడ్డి, సురేష్ గౌడ్, రామ్ రెడ్డి, గురువారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

బైక్ షోరూం ప్రారంభించిన అడిషనల్ డీసీపీ మల్లారెడ్డి

- ప్రజ్ఞాపూర్‌లో ఏడీఎంఎస్ ఈ షోరూం ప్రారంభం




నవతెలంగాణ-గజ్వేల్ రూరల్

బుధవారం గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని ప్రజ్ఞాపూర్‌లో ఏడీఎంఎస్ ఈ బైక్ షోరూంను సిద్దిపేట అడీషనల్ డీసీపీ ఎస్. మల్లారెడ్డి ప్రారంభించారు. ఎలక్ట్రికల్ వాహనాలతో పర్యావరణ పరిరక్షణ జరుగుతు ందని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం టు, ఫోర్ వీలర్‌తో పర్యావరణం కాలుష్యం అవుతుందని డీజిల్ వాహనాలను బ్యాన్ చేశారని గుర్తు చేశారు. ప్రస్తుతం బైకుల నుంచి కార్ల వరకు పెట్రోల్, ఎలక్ట్రికల్ వాహనాలను ప్రభుత్వాలు అనుమతించా యన్నారు. ఇలాంటి సమయంలో ఎలక్ట్రికల్ వాహనాలతో పర్యావరణం కలుషితం కాకుండా నివారించవచ్చున్నారు. రాబోవు రోజుల్లో ఎలక్ట్రికల్ వాహనాలతో పర్యావరణం ఆహ్లాదకరమైన వాతావరణాన్ని ఏర్పరుస్తుందన్నారు. ప్రజ్ఞాపూర్‌లో ఏడీఎంఎస్ ఈబైక్ షోరూం ప్రారంభించామన్నారు. వినియోగదారులకు అందుబా టులో ఉన్న ఈ బైకులు ఎంతో లాభసాటిగా ఉన్నాయన్నారు. ఈ బైక్‌లను తక్కువ ఖర్చుతో ఎక్కువ దూరం ప్రయాణించేలా కంపెనీ తయారుచేసి అందుబాటులో ఉంచిందన్నారు. ప్రతి ఒక్కరూ ఎలక్ట్రికల్ వాహనాలను వాడి కాలుష్యాన్ని నివారించి, పర్యావరణాన్ని పరిరక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ ఏసీపీ పురుషోత్తం రెడ్డి, మున్సిపల్ చైర్మెన్ ఎన్‌సీ రాజమౌళి, వైస్ చైర్మెన్ జకీయోద్దీన్, కౌన్సిలర్లు ఉప్పల మెట్టయ్య షహనాజ్ సమీర్, నాయకులు ఆక్షరెడ్డి, గాడి పల్లి భాస్కర్, సర్దార్ ఖాన్, చంద్ర బోస్, పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వంతోనే గ్రామాల అభివృద్ధి

- కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి



నవతెలంగాణ-తొగుట

గ్రామాలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమౌతుందని కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని లింగాపూర్ గ్రామంలో 60 స్ట్రీట్ లైట్లు, ఎస్సీ కమ్యూనిటీ హాల్‌కు బోరు మోటర్, మహిళా బిల్డింగ్‌కు బోరు మోటర్‌ను బుదవారం మాజీ ఎంపీపీ గాంధారి లతా నరేందర్ రెడ్డి సమక్షంలో దుబ్బాక నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్లెల్లో కనీస మౌలిక వసతులు కల్పించడంలో కాంగ్రెస్ పార్టీ కృత నిశ్చయంతో పని చేస్తుం దన్నారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను తన దృష్టికి తీసుకొని రావాలని సూచిం చారు. అనంతరం తుక్కాపూర్ గ్రామ కాశ గుడి సెల కాలనీలో పర్యటించి ఓవర్ హెడ్ ట్యాంక్ పనుల ను పరిశీలించారు. కాంట్రాక్టర్‌కు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అక్కం స్వామి, గ్రామ అధ్యక్షుడు కనకయ్య, నాయకులు కిషన్, జీడిపల్లి స్వామి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

అభయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు షూలు పంపిణీ



నవతెలంగాణ-మద్దూరు

మద్దూరు మండలంలోని గాగిల్లాపూర్ ప్రాథమిక కొన్నత పాఠశాల 214 మంది విద్యార్థులకు హైదరాబాద్ అభయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గాగిలాపూర్ గ్రామస్తుడు తౌటి భూమయ్య సౌజన్యంతో బుధవారం షూలను పంపిణీ చేశారు. అనంతరం మండల స్పెషల్ ఆఫీసర్ రాధిక, మాట్లాడుతూ అభయ ఫౌండేషన్ సేవలు మరువలేనివని అన్నారు. పాఠశాల అభివృద్ధికి ఎంతో సహకారం అందిస్తున్న గ్రామస్తులు తౌటి భూమయ్యను అభినందించారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ప్రేమ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మేక మల్లేశం, మాజీ సర్పంచ్ బొల్లు కృష్ణవేణి చంద్రమౌళి, అంగన్వాడీ టీచర్ అరుణా దేవి, తదితరులు పాల్గొన్నారు.

జవాన్‌ల తల్లిదండ్రులకు సన్మానం



నవతెలంగాణ-నంగునూరు

దేశ రక్షణ కోసం తమ పిల్లలను సైనికులుగా పంపిన తల్లిదండ్రులను గౌరవించడం ప్రతి పౌరుడు తమ బాధ్యతగా స్వీకరించాలని జిల్లా బీజేపీ ఆర్మీ సెల్ మాజీ కన్వీనర్, విశ్రాంత ఆర్మీ జవాన్ నీల చంద్రం అన్నారు. సైనికులుగా సరిహద్దుల్లో పని చేస్తున్న నంగునూరు మండలం మగ్దుంపూర్ గ్రామానికి చెందిన నలుగురు యువకుల తల్లిదండ్రులను బుధవారం బీజేపీ ఆర్మీ సెల్ ఆధ్వర్యంలో సన్మానించారు. జాప ఐలయ్య-బుచ్చమ్మ దంపతుల చిన్న కుమారుడు జాప స్వామి, బత్తుల యాదయ్య-ఊర్మిళ దంపతుల ఇద్దరు కుమారులు శ్రీకాంత్ , శ్రీనివాస్‌లు ఆర్మీలో చేరి వివిధ ప్రాంతాలలో పనిచేస్తున్నారు. ఇటీవల కేరళలో సంభవించిన వరదలలో చిక్కుకున్న ప్రజలను రక్షించడానికి రిస్క్ టీం లో శ్రీకాంత్, శ్రీనివాస్ జమ్మూ సెక్టర్‌లో పనిచేస్తున్నారు. ఉగ్గి ఎల్లయ్య-తారమ్మ దంపతుల కుమారుడు తిరుపతి ఆర్మీలో చేరి పంజాబ్ సరిహద్దు ప్రాంతం బట్టిండాలో పనిచేస్తున్నారు. వీరి తల్లిదండ్రులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నీలచంద్రం మాట్లాడుతూ వీరిని ఆదర్శంగా తీసుకొని యువత చెడు వ్యసనాలకి అలవాటు పడకుండా తాము ఎంచుకున్న రంగంలో రాణించి ఈ దేశ అభ్యున్నతికి తోడ్పడాలని ఆకాంక్షించారు. ఆజాద్ డిఫెన్స్ అకాడమీ డైరెక్టర్ మహ్మద్ షఫీ, భాజపా జిల్లా నాయకుడు వాసరి యాదమల్లు, నంగునూరు మండల బీజేపీ అధ్యక్షులు వెంకట్రాంరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

బంగారు దుకాణాన్ని ప్రారంభించిన మున్సిపల్ చైర్ పర్సన్

నవతెలంగాణ-సిద్దిపేట

పట్టణంలోని 23వ వార్డులో లక్ష్మణ చారి బంగారు దుకాణాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రాజనర్సు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కార్పొరేట్ వ్యాపార సంస్థలు వస్తున్న సమయంలో, కులవృత్తిని నమ్ముకున్న వారు తమ నైపుణ్యంతో వినియోగదారులను ఆకట్టుకుని వ్యాపారాన్ని అందిపుచ్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు నాయకం లక్ష్మణ్, ఎడ్ల అరవింద్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకపోవడం సరికాదు

-మాజీ వైస్ ఎంపీపీ పోలీస్ రాజులు

నవతెలంగాణ-మిరుదొడ్డి



స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకుండా ప్రభుత్వం కాలయాపన చేయడం సరైన కాదని మాజీ వైస్ ఎంపీపీ పోలీసు రాజులు అన్నారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకపోవడంతో కేంద్ర ప్రభుత్వం సైతం నిధులు కేటాయించదన్నారు. గ్రామాల్లో పారిశుధ్య పనులు చేపట్టకపోవడంతో సీజనల్ వ్యాధులు ప్రబలి ప్రజలు అనారోగ్యం గురై అవకాశం ఉంటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించి గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలన్నారు.

పార్టీకి చంద్రం చేసిన సేవలు మరువలేము



నవతెలంగాణ -గజ్వేల్

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బెజగామా చంద్రం మృతి చెందడంతో పార్టీకి తీరని నష్టమని పీసీసీ అధికార ప్రతినిధులు బండారు శ్రీకాంత్ రావు, నాయిని యాదగిరి అన్నారు. బుధవారం గజ్వేల్‌లో ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాధిత కుటుంబానికి తగిన ఆర్థిక సాయం అందించి ఆ కుటుంబాన్ని ఆదుకుంటామన్నారు. పార్టీకి ఎనలేని సేవలు అందించినందుకు చంద్రమును మరువలేమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కప్పర బాను ప్రసాదరావు, మాజీ ఎంపీటీసీ అంజనేయులు గౌడ్, ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర కార్యదర్శి ప్రశాంత్, తదితరులు ఉన్నారు.

వివాహ మహోత్సవానికి కత్తి కార్తీక గౌడ్‌కు ఆహ్వానం

పత్రిక అందజేసిన శివాజీ నగర్ తాజా మాజీ సర్పంచ్

నవతెలంగాణ-దుబ్బాక రూరల్



దుబ్బాక మండల పరిధిలోని శిలాజీ నగర్ గ్రామ తాజా మాజీ సర్పంచ్ మాడురి శ్రీనివాస్ (బీఆర్ఎస్ పార్టీ) కూతురు వివాహానికి తప్పకుండా రావాలని సర్పంచ్ శ్రీనివాస్ బీఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు కత్తి కార్తిక గౌడ్‌ను బుధవారం ఆహ్వానించారు. అంతకుముందు దుబ్బాకపట్టణంలోని వెంకటేశ్వర దేవాలయంలో వివాహ శుభలేఖ పత్రికలను శ్రీ వెంకటేశ్వర స్వామి పాదాలు వద్ద ఉంచి వారి సన్నిధిలో ప్రత్యేక పూజలు జరిపించి పత్రికలు అందించారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు కొత్త దేవి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు టై, బెల్టుల పంపిణీ



నవతెలంగాణ-గజ్వేల్ రూరల్

బుధవారం మండలంలోని సింగాటం ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న యశోదకృష్ణ వారి మాతృమూర్తి కీర్తిశేషులు కూసూరు లక్ష్మి మొదటి సంవత్సరికాన్ని పురస్కరించుకొని ఆమె జ్ఞాపకార్థం విద్యార్థులకు టై, బెల్టులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. సంతోష్ మాట్లాడుతూ తల్లిదండ్రుల రుణం తీర్చుకోవడం ఎవరికీ సాధ్యం కాదని, వారిని ఎల్లప్పుడూ గౌరవిస్తూ ప్రేమాభిమానాలు చూపించాలన్నారు. అదేవిధంగా విద్యార్థులు బాగా చదువుకొని మీ తల్లిదండ్రులకు, మీ గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కుకునూరి శేఖర్, యశోదకృష్ణ, విద్యార్థిని విద్యార్థులు, పాల్గొన్నారు.

మృతుని కుటుంబాన్ని పరామర్శించిన శ్రీనివాస్ రెడ్డి



-కాంగ్రెస్ కార్యకర్త తిరుపతి రెడ్డి మృత్తి భాదకారం

నవతెలంగాణ-తొగుట

కాన్గల్ గ్రామ కాంగ్రె స్ సీనియర్ నాయకుడు తిరుపతి రెడ్డి మృత్తి భాదకర మని దుబ్బాక కాంగ్రెస్ పార్టీ నియెజికవర్గ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆయన గత ఐదు రోజుల క్రితం మరణించాడు. విషయం తెలుసుకున్న శ్రీనివాస్ రెడ్డి బుధవారం వారి కుటుంబ సభ్యలను పరమర్శించారు. ఈ సందర్భగా అయన మాట్లాడుతూ తిరుపతి రెడ్డి కాంగ్రెస్ పార్టీ అనేక సేవలు అందించాడని ఆయన మృతి పార్టీకి తీరని లొటన్నారు. ఈ కార్యకరమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు గంధరి లత నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు అక్కం స్వామి, నాయాకులు భూపాల్ రెడ్డి, భాషీర్, అంజిరెడ్డి, కొండల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పేద యువతి వివాహానికి చేయూత



నవతెలంగాణ- దుబ్బాక

దుబ్బాక పట్టణ కేంద్రానికి చెందిన శివరాత్రి మంజుల -కంరేష్ నిరుపేద దంపతులు కుమార్తె మేఘన వివాహానికి ప్రముఖ సామాజిక సేవకులు, పద్మశాలి సమాజం రాష్ట్ర నాయకులు వల్లకాటి రాజ్ కుమార్ రూ.5 వేల ఆర్థిక చేయుతను, అలాగే దుబ్బాక పద్మశాలి సమాజం అధ్యక్షుడు గాజులు తిరుపతి తనవంతుగా 25 కిలోల బియ్యాన్ని బుధవారం ఆ యువతి కుటుంబ సభ్యులకు అందజేశారు. పద్మశాలి సమాజం పాండి పెద్ద చెరుకు కాశయ్య, సభ్యులు మంతూరి చంద్రశేఖర్, కొండ రవి, చేగూరి నరేష్ పలువురున్నారు.

మృతుని కుటుంబానికి బాల్యమిత్రుల అండ

నవతెలంగాణ-కొండపాక



మండల పరిధిలోని మర్పడగ గ్రామానికి చెందిన అంబటి యాదగిరి ఇటీవల కాలంలో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న అతడి చిన్ననాటి మిత్రులు (1999-2000 ఎస్ఎస్-సీ బ్యాచ్), మృతుని కుటుంబ సభ్యులకు రూ.90,516 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ప్రధానోపాధ్యాయులు శ్రీ వరద రెడ్డి, గిరి, తదితరులు పాల్గొన్నారు.

బంగ్లాదేశ్ మారణ హెూమానికి నిరసనగా బంద్

నవతెలంగాణ-కొండపాక

బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న మారణహెూమానికి నిరసనగా కొండపాక మండలంలో బుధవారం విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో బంద్ నిర్వహించారు. మండలంలోని దుద్దెడ, వెలికట్ట తదితర గ్రామాల్లో వ్యాపార సంస్థలను మూసి వేయించారు. కార్యక్రమంలో విశ్వహిందూ, పరిషత్ సభ్యులు, పాల్గొన్నారు.

నవతెలంగాణ-మిరుదొడ్డి

బంగ్లాదేశ్‌లోని హిందువులపై దాడులు చేసి హతమార్చడం హేయమైన చర్య అని బీజేపీ రాష్ట్ర నాయకుడు కానుగంటి శ్రీనివాస్ అన్నారు. వెంటనే ఆ దేశ ప్రభుత్వం స్పందించి హిందువులకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో సేవ్ హిందూస్ ఆధ్వర్యంలో పార్టీలకు అతీతంగా వాణిజ్య, వ్యాపార సంస్థలను నాయకులు బంద్ చేయించారు. వివిధ పార్టీలకు చెందిన నాయకులు పాల్గొని సేవ్ హిందూస్ అంటూ ప్రధాన వీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఇస్లాం మతోన్మాద శక్తులు, హిందూ మహిళలపై దాడులు చేసి చంపుతున్న బంగ్లాదేశ్ ప్రభుత్వం నక్క వినయాలు పాటిస్తుందని విమర్శించారు. అక్కడి ప్రభుత్వం రాజహింసను ప్రోత్సహిస్తుందని ఆరోపించారు. భారత ప్రభుత్వం స్పందించి వెంటనే బంగ్లాదేశ్‌లోని ఉన్న మైనార్టీ హిందువులను కాపాడాలంటూ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు దేవరాజు, ఐలయ్య, స్వామి, రవి, సదానందం, కుమార్, కర్ణాకర్ పలువురు పాల్గొన్నారు.